


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**రూ.249 కోట్లతో వైద్య సేవల బలోపేతం**

నేడు 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 12 ఐపీహెచ్‌ఎల్ ల్యాబ్‌లను ప్రారంభించనున్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్రబాబు 9

## ప్రజాహిత పాలన సాగించండి

- సాంకేతికతకు మానవత్వం జోడించి ప్రజల విశ్వాసం పొందండి
- ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... చట్టం అమలులో కఠినంగా వ్యవహరించాలి
- ఎల్ నినో ముప్పుపై సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయండి
- సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుండా సీఎం కాన్వాయ్
- కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశం

'కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి... సాంకేతికతకు మానవత్వం జోడించి ప్రజల విశ్వాసం పొందాలి' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజులు జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు శుక్రవారం ముగిసింది. ముగింపు సమావేశంలో కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. 'ఫ్రెండ్లీ పోలీసింగ్' విధానాన్ని అమలు చేస్తూనే, నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని తేల్చి చెప్పారు. ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే కరువు పరిస్థితులను తట్టుకునేందుకు ముందస్తు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల్లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను అభినందిస్తూ వాటిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసి ఆర్థిక ప్రగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుండా సీఎం కాన్వాయ్ ఉండాలని పోలీసులకు సూచించారు.

### వాట్సాప్ మెసేజ్‌లపై శ్రద్ధ

# ఫైళ్ల క్లియరెన్స్‌పై ఎందుకు లేదు

- అధికారుల తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం
- కలెక్టర్ల సదస్సుకు గైర్హాజరైన వారిపై చర్యలకు ఆదేశం



వాట్సాప్ మెసేజ్‌లపై చూపుతున్న శ్రద్ధ శాఖాపరమైన ఫైళ్ల పరిష్కారం (క్లియరెన్స్)పై ఎందుకు ఉండట్లేదంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఫోన్లు లేకుండా కొన్ని గంటలు కూడా ఉండలేకపోతున్నారా?' అని ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల సదస్సుకు గైర్హాజరు కావడానికి ఎంత ధైర్యం అని అధికారులను తీవ్రంగా మందలించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రెండో రోజైన శుక్రవారం జరిగిన కలెక్టర్ల 8వ సదస్సులో ఆయన పై వ్యాఖ్యలు చేశారు. మంత్రులు, సెక్రటరీలు, హెచ్‌వోడీలు, జిల్లా కలెక్టర్ల స్థాయిలో ఫైళ్లు క్లియర్ కావడానికి పడుతున్న సమయాన్ని సీఎం స్వయంగా వెల్లడించారు. నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదని తేల్చి చెప్పారు. హెచ్‌వోడీల వద్ద ఫైళ్లు పురోగతి ఆలస్యమవడంపై సీఎం నిలదీశారు. ఫైళ్లు పెండింగ్‌లో పెట్టే అధికారుల నుంచి తక్షణం వివరణ తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్‌ను ఆదేశించారు.

లోపలి పేజీల్లో






### 'ఇంటింటికీ తెలుగుదేశం'

# గ్రాండ్ సక్సెస్

- 47 రోజుల్లో 1.10 కోట్ల ఇళ్లను సందర్శించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- రాష్ట్రంలోని 81.11 శాతం ఇళ్లకు నేరుగా చేరుకున్న పార్టీ శ్రేణులు 8
- 'మై టీడీపీ యాప్'తో ప్రతి సందర్శనను టెక్నాలజీతో ట్రాక్ చేసిన నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్
- కార్యకర్తలకు అభినందనలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు





## కలెక్టర్ల సదస్సులో సీఎం ఇంకా ఏమన్నారంటే...

- పెన్షన్లు-సంక్షేమం కోసం చిన్న కుటుంబాలుగా విడిపోవద్దు
- కొత్త పెన్షన్లకు ముందే ఫ్యామిలీ యూనిట్ మ్యాపింగ్ పూర్తవ్వాలి
- అసంపూర్తిగా ఉన్న కాపు భవనాలను పూర్తి చేయండి
- యానాటి కొండ సామాజికవర్గానికి ఎస్టీలకు కలిగే ప్రయోజనాలు
- శతాబ్దం కాలం నాటి భూ సమస్యలనూ పరిష్కరిస్తున్నాం
- సుదీర్ఘంగా వివాదంలోని రూ.5వేల కోట్ల విలువైన 31వేల ఎకరాలకు విముక్తి
- ఏపీకి వచ్చే పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా నైపుణ్య శిక్షణ
- సమీక్షలతో సరిపెట్టొద్దు... క్షేత్ర స్థాయి ఫలితాలే ప్రామాణికం
- కూటమి నేతలందరికీ గౌరవం ఇవ్వాలి
- డిజిటల్ నేరాలపై ఉక్కుపాదం
- 6వ తరగతి నుంచే 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' శిక్షణ
- ప్రతి శాఖకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టాక్

లోపలి పేజీల్లో

## ఈ-ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు ఫస్ట్



- వరుసగా మూడోసారీ మొదటి స్థానం 7
- వేగవంతమైన ఫైళ్ల పరిష్కారం, సమర్థవంతమైన పనితీరుకు సీఎం చంద్రబాబు ప్రశంసలు

### పాఠశాలల్లో నూరు శాతం

# ఫలితాలు సాధించాలి

- అందుకు పక్కా కార్యాచరణ రూపొందించాలి
- కలెక్టర్ల సదస్సులో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించేలా కలెక్టర్లు పక్కా కార్యాచరణ రూపొందించాలని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా విద్యా శాఖ పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలపై ఆయన దిశానిర్దేశం చేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని మరింతగా పెంచడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పాఠశాల భవనాలు పూర్తి సురక్షితంగా, పటిష్టంగా ఉండాలని.. మౌలిక వసతుల నిర్మాణాల్లోను, నాణ్యతా ప్రమాణాల్లోను రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తుల సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్వయం రక్షణ చర్యలపై పాఠశాల స్థాయి నుంచే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలను వివిధ పరిశ్రమలతో అనుసంధానిస్తున్నామని, ఇండస్ట్రీ అవసరాలకు తగినట్లుగా యువతకు అధునాతన నైపుణ్యాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా అందుబాటులోకి తెచ్చిన 'నైపుణ్యం' వెబ్ పోర్టల్ ద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో పాటు స్కిల్ టూల్స్‌ను కూడా అందిస్తున్నామని వివరించారు. కేవలం సాధారణ అక్షరాస్యతే కాకుండా నేటి ఆధునిక యుగానికి అనుగుణంగా డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీలపై విద్యా శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించి పని చేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దేందుకు పాఠ్య ప్రణాళిక (కరిక్యులమ్) మార్పుపై స్పష్టమైన రోడ్ మ్యాప్ రూపొందించుకుని ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

చైతన్యరథం



# పెన్షన్లు-సంక్షేమం కోసం

# చిన్న కుటుంబాలుగా విడిపోవద్దు



- **పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా సంక్షేమం... ఇదే కూటమి ప్రభుత్వ విధానం**
- **కొత్త పెన్షన్లకు ముందే ఫ్యామిలీ యూనిట్ మ్యాపింగ్ పూర్తవ్వాలి**
- **అసంపూర్తిగా ఉన్న కాపు భవనాలను పూర్తి చేయండి**
- **యానాటి కొండ సామాజికవర్గానికి ఎస్టీలకు కలిగే ప్రయోజనాలు**
- **సూపర్-6 పథకాల అమలుపై కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం చిన్న కుటుంబాలుగా విడగొట్టకుండా... భవిష్యత్తులో అన్ని పథకాలను ఫ్యామిలీ యూనిట్‌గానే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లను ఆదేశించారు. కొత్త పెన్షన్ల జారీకి ముందే కుటుంబాల మ్యాపింగ్ చేపట్టాలని, ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులను యథాతథంగా కొనసాగిస్తూనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రేషన్, పెన్షన్ల కోసం కుటుంబాలు చిన్న కుటుంబాలుగా మారిపోవడం సరికాదన్నారు. పెద్ద కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడం, ఆ కుటుంబానికి ఎక్కువ ప్రయోజనాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇదే ప్రభుత్వ విధానమని... దానికి అనుగుణంగానే పాలసీలు, కార్యాచరణ ఉండాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 8వ కలెక్టర్ల సమావేశంలో రెండో రోజైన శుక్రవారం సూపర్-6 పథకాలపై కలెక్టర్లకు ఆయన దిశానిర్దేశం చేశారు.

**సంక్షేమం నుంచి కుటుంబ సాధికారత విధానంతో ముందుకు**

కుటుంబంలో ఎంత మంది ఉంటే... అంత మందికీ ఐదు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందించేలా చూడాలని సీఎం సూచించారు. సంక్షేమ పథకాల అమలులో కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని సమగ్ర ప్రయోజనాలు అందించే విధానం రూపొందించాలన్నారు. వివిధ పథకాల్లో ఉన్న లోటుపాట్లను సరిచేసి అత్యుత్తమ విధానాలను రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల కోసం ఇప్పటివరకు రూ.1.50 లక్షల కోట్ల మేర ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. ఇందులో ఒక్క పెన్షన్లకే రూ.75వేల కోట్లు వ్యయం చేసినట్టు వెల్లడించారు. ఆర్థిక అసమానతలను తగ్గించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా సంక్షేమ విధానాలు ఉండాలన్నారు. సంక్షేమం నుంచి కుటుంబాలను సాధికారత దిశగా తీసుకెళ్లే 'వెల్ఫేర్ టు ఎంపవరింగ్ ఫ్యామిలీస్' విధానంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. సెర్ప్, మెప్మా ద్వారా 'వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని చంద్రబాబు సూచించారు. ఐదు లక్షల మంది మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టామని తెలిపారు. వివిధ సామాజికవర్గాలను సాధికారత దిశగా తీసుకెళ్లాలి... అందర్నీ అభివృద్ధి చేయాలన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులకు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు మెరుగైన విద్య అందించాలని స్పష్టం చేశారు. పీ4 కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు.

**విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి చొరవ**

ప్రతినెలా మొదటి తేదీని 'పేదల సేవలో' కార్యక్రమం ద్వారా సంక్షేమానికి కేటాయించామని సీఎం తెలిపారు. అదే విధంగా ప్రతినెలా 9న 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం ద్వారా భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టాలని సూచించారు. మూడో శనివారం 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంతో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నాలుగో శనివారం పౌరుల ఆరోగ్య నిర్వహణ కోసం డిజిటల్ హెల్త్ రికార్డుల 'సంజీవని' కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించారు. వీటితో పాటు మంచి ఆలోచనలు, విలువలతో కూడిన సమాజ నిర్మాణం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మహిళలు, శిశువుల్లో రక్తహీనత వంటి సమస్యలను పరిష్కరించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని... ఇదే విజన్-2047లో కీలక లక్ష్యమని చెప్పారు. వక్ఫ్ ఆస్తుల ద్వారా ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న కాపు కార్పొరేషన్ భవనాలను పూర్తి చేయాలని సూచించారు.

**బుడగజంగాల తరహాలో...**

శ్రీకాకుళం జిల్లాలో యానాటి కొండ సామాజికవర్గాన్ని ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్‌ను కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. చాలా కాలంగా యానాటి కొండ సామాజికవర్గం వాళ్లు తమను ఎస్టీల్లో చేర్చాలని కోరుతున్నారని ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం... ఎస్టీల్లో చేర్చే అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని.. ఈలోగా ఎస్టీలకు వర్తింపచేసే ప్రయోజనాలను యానాటి కొండ సామాజికవర్గానికి అందించాలని ఆదేశించారు. బుడగ జంగాల తరహాలో యానాటి కొండ సామాజికవర్గానికి లబ్ధి చేకూర్చాలన్నారు. సమావేశంలో మంత్రులు, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.







చైతన్యరథం

## దస్త్రాల పరిష్కారంలో జాప్యం వద్దు..

# వేగం పెంచాలి

- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు వెంటనే పరిష్కరించాలి
- ఇక ఆన్‌లైన్‌లోనే అన్ని దస్త్రాల నిర్వహణ... నెలరోజుల్లో భౌతిక ఫైళ్లకు ముగింపు
- స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది జాబ్ చార్ట్ సిద్ధం చేయండి
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- గైర్హాజరైన అధికారులపై సీఎం ఆగ్రహం... వివరణ తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశం
- రెండ్రోజుల్లోపు ఫైళ్లు క్లియర్ చేసినవారికి అభినందనలు... గంటల్లో పూర్తిచేసిన వారికి సీఎం ప్రత్యేక ప్రశంసలు




అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వంలో పాలన వేగంగా సాగాలంటే దస్త్రాల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులను ప్రశంసించిన సీఎం.. గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల సమయం తీసుకుంటున్న మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుకు కొందరు అధికారులు హాజరుకాకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరుపై వివరణ తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్‌ను ఆదేశించారు. ఐఏఎస్ అధికారుల 360 డిగ్రీల నివేదికను కూడా అందరి అభిప్రాయాలు తీసుకుని తయారు చేస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ వచ్చినప్పుడే పనితీరును సవరించుకోగలమని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఇక ఆన్‌లైన్ ద్వారానే ఫైళ్లను నిర్వహించాలని, ఇందుకు నెల రోజుల గడువు ఇస్తున్నామని తెలిపారు. మాన్యువల్ ఫైళ్లు నడిపితే ఇకపై తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. మాన్యువల్ ఫైళ్ల నిర్వహణపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ.. ఈ అంశంపై మంత్రులు కూడా దృష్టి పెట్టాలని సూచించారు.

### గ్రామాలకు వెళ్లండి... సమస్యలను పరిష్కరించండి

కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పాలనలో టెక్నాలజీ, పాజిటివ్ పర్సెప్షన్ అంశాలపై సీఎం చంద్రబాబు కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. "పీజీఆర్ఎస్ దరఖాస్తులను ప్రజలకు సంతృప్తి కలిగేలా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు, మండల స్థాయిలో అధికారులు నాలుగుసార్లు గ్రామాలకు వెళ్తే చాలా సమస్యలు పరిష్కారమవుతాయి. ఇకపై ఈ పర్యటనల వివరాలను కూడా ఇవ్వాలి. మున్సిపాలిటీల్లోనూ ఇదే ప్రక్రియ జరగాలి. ప్రతి సోమవారం ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి అంశాలను సమీక్షిస్తున్నా" అని ముఖ్యమంత్రి చెప్పారు.

### అన్ని శాఖల్లో టెక్నాలజీ వినియోగం

"ప్రభుత్వ శాఖలన్నీ టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తో పనిచేయాలి. అన్ని రంగాల్లోనూ డీప్‌టెక్ అమలు చేయాలి. దాని ద్వారా అదనపు అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుంది. టెక్నాలజీతో రెవెన్యూ పెంచుకోవచ్చు. సంపద సృష్టించేలా ప్రణాళికలు సిద్ధం చేయవచ్చు. డేటా లేక్‌లో కచ్చితమైన సమాచారాన్ని ఉంచేలా చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం ప్రత్యేకంగా విధి విధానాలు రూపొందించాలి. డేటా లేక్‌లో ఉన్న సమాచారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుంటే సత్వర నిర్ణయాలు తీసుకోవచ్చు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ విభాగాల్లో ఏఐ స్టాక్ టెక్నాలజీని వినియోగించాలి. జీఎస్టీలో ఏఐ స్టాక్ వినియోగం ద్వారా ఫలితాలు వస్తున్నాయి. పెద్ద ఎత్తున పెండింగులో ఉన్న కోర్టు కేసుల్లో కూడా లీగల్ ఏఐ స్టాక్‌ను వినియోగించాలి." అని సీఎం చంద్రబాబు సూచించారు.

### సమస్యల్లేని సమాజం కోసం పనిచేయాలి

"సమస్యలు లేని సమాజం కోసం అందరూ పనిచేయాలి. ప్రతి జిల్లాకు వచ్చినప్పుడు వివిధ పౌర సేవలపై వ్యక్తమవుతున్న ప్రజాభిప్రాయాన్ని సభల్లోనే చదివి వినిపిస్తున్నాను. ప్రభుత్వం అందించే సేవలతో పాటు సంక్షేమ పథకాలపై కూడా ప్రజల్లో సానుకూలత వ్యక్తం కావాలి. లోటుపాట్లను సవరించుకోవడం ద్వారా మరింత సమర్థంగా సేవలు, సంక్షేమ పథకాలను అందించే అవకాశం ఉంటుంది. ప్రజల కోసం స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకురావడం, పాలసీలను రూపొందించడం తో పాటు వాటిని సులభంగా ప్రజలకు అందించేలా చేసినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. ప్రజల్లో పరిపాలన పట్ల సానుకూల ధోరణి వ్యక్తమయ్యేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. సరిగా పనిచేయని వారిని పక్కనపెట్టి, పనిచేసే వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### స్వర్ణ వార్డు, గ్రామ కార్యాలయాల్లో సిబ్బంది రైషనలైజేషన్

"స్వర్ణ వార్డు, గ్రామ కార్యాలయాలకు ఒక్కో ఈవీ సైకిల్ ఇవ్వాలి. స్వర్ణ వార్డు, గ్రామ కార్యాలయాల్లో ఒక్కో ఉద్యోగికి ఒక్కో బాధ్యత మాత్రమే అప్పగించాలనే విధానం కష్టసాధ్యమైంది. కొంత మందిపై ఎక్కువ పని భారం ఉంటే.. మరికొందరికి చాలా తక్కువ పని ఉంటోంది. దీన్ని సరిచేసి రేషనలైజ్ చేయాలి. పనిభారం పెంచకుండా వివిధ బాధ్యతలను అప్పగించేలా చూడాలి. ప్రతి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బంది విధుల స్పష్టత కోసం జాబ్ చార్ట్ సిద్ధం చేయాలి" అని సీఎం ఆదేశించారు.






# శతాబ్దం కాలం నాటి భూ సమస్యలనూ పరిష్కరిస్తున్నాం

- **సుదీర్ఘంగా వివాదంలోని రూ.5వేల కోట్ల విలువైన 31వేల ఎకరాలకు విముక్తి**
- **ఏపీకి వచ్చే పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా నైపుణ్య శిక్షణ**
- **పీఎం సూర్యఘర్ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయండి**
- **8వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**





అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో భూముల వివాదాలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో చాలా భూములు వివాదాల్లోకి వెళ్లాయని... వాటిని పరిష్కరించడంతో పాటు శతాబ్ద కాలం నుంచి వివాదంలో ఉన్న భూ సమస్యలను సైతం పరిష్కరిస్తున్నామని చెప్పారు. దీంట్లో భాగంగా ఇప్పటి వరకు 232 సుదీర్ఘ కాలం పెండింగులో ఉన్న భూ వివాదాలను క్లియర్ చేశామని.. వీటి విలువ సుమారు రూ.5వేల కోట్లు ఉంటాయని.. మొత్తంగా సుదీర్ఘంగా వివాదంలో ఉన్న 31వేల ఎకరాలకు విముక్తి కల్పించామని సీఎం చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో 8వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రెండో రోజైన శుక్రవారం రెవెన్యూ, విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పురపాలక, విద్యుత్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "వివిధ జిల్లాల్లో దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోండి. అంబాజీపేటలో గ్రౌండ్ రెంట్ భూముల అంశం 120 ఏళ్ల కాలం నాటి సమస్య. అలాంటిదాన్ని పరిష్కరించగలిగాం. ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలి. ఈ వ్యవహారాల్లో ఎక్కడా అవినీతి లేకుండా భూ సమస్యల్ని పరిష్కరించాలి. మంత్రులు, అధికారులు కూడా ఈ సమస్యల్ని పరిష్కరించిన విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. రీ సర్వే ప్రక్రియ పూర్తైన భూములకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రత కల్పించాలి. నవంబరు 1వ తేదీ నుంచి రియల్ టైమ్‌లో ఇంటిగ్రేషన్ చేయండి. రెవెన్యూ సమస్యల పరిష్కారం... ప్రభుత్వం తీసుకుంటున్న పాలసీల గురించి ప్రజలకు వివరించాలి." అని చెప్పారు.

## నిరంతరాయంగా నైపుణ్యాభివృద్ధి

"రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో యువత ఉంటారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం నిరంతర ప్రక్రియ. పీఎం సేతు కార్యక్రమాన్ని విశాఖతో పాటు ఇతర ప్రాంతాలకూ విస్తరించి యువతకు మరిన్ని నైపుణ్యాలు కల్పించాలి. పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ నిధులతోనూ ఈ నైపుణ్యాలను కల్పించే అంశాన్ని పరిశీలించండి. ఏపీకి వచ్చే పరిశ్రమల్లో నైపుణ్యం ఉన్న మన యువతే ఉద్యోగాలు పొందేలా కార్యాచరణ చేపట్టాలి. నియోజకవర్గాల వారీగా జాబ్ ఫెయిర్లు నిర్వహించాలి. ఇప్పటిదాకా 4.98 లక్షల మంది యువత నైపుణ్యం పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. నైపుణ్య కల్పనపై ప్రజల్లో కూడా విస్తృత అవగాహన కల్పించాలి. స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన జరగాలంటే వారికి నైపుణ్యాల్ని పెంచాల్సిన అవసరం ఉంది. నైపుణ్యాభివృద్ధి విషయంలో యువతకు ఎలాంటి నైపుణ్యాలు అవసరమో గుర్తించాలి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలతో పాటు పరిశ్రమల్ని కూడా అనుసంధానించి అవసరమైన నైపుణ్యాలు పొందేలా చూడాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లోనూ విద్యార్థులు నైపుణ్యం సాధించేలా చూడాలి. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ద్వారా 2027 నాటికి నూరు శాతం అక్షరాస్యత సాధించాలి. స్కూల్ బిల్డింగ్ సేఫ్టీపై ఆడిటింగ్ నిర్వహించి వాటిని సురక్షితంగా మార్చేలా చర్యలు చేపట్టాలి. లిటరేట్ లెర్న్డ్ స్టేట్‌గా ఏపీ మారాలి. స్వచ్ఛవాయు సర్వేక్షణ్‌లో గుంటూరుకు జాతీయ స్థాయిలో రెండో స్థానం. నేషనల్ క్లీన్ ఎయిర్ సిటీస్‌గా గుంటూరు, విజయవాడలోని వార్డులకు అవార్డులు వచ్చాయి. రూ.1.05 కోట్ల నగదు ప్రోత్సాహంతో పాటు... జాతీయ స్థాయిలో ఐదు అవార్డులు ఈ ఏడాది ఏపీలోని నగరాలు దక్కించుకున్నాయి. గుంటూరు, ఏలూరు, విజయనగరం, విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, చిత్తూరు నగరాల్లో అత్యుత్తమ పని తీరు ఉంది. ప్రతినెలా ఒక రోజు సంజీవని కార్యక్రమం ద్వారా వైద్యారోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయికి వెళ్తున్నాను. ప్రజల ఆరోగ్యం అన్నది అత్యంత ముఖ్యమైన అంశం. టెక్నాలజీ ఇంటిగ్రేట్ చేసి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.

## విద్యుత్ డిమాండ్ తీర్చేలా ప్రత్యామ్నాయ పద్ధతులు


"కలెక్టర్లు సోలార్ రూఫ్‌టాప్ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎంత ఎక్కువ ఇన్‌స్టలేషన్లు జరిగితే.. విద్యుత్ ఉత్పత్తిపై అంత ఒత్తిడి తగ్గుతుంది. కేంద్రం ఈ పథకం ద్వారా ఇస్తున్న సబ్సిడీ ప్రజలకు అందేలా చూడాలి. 'పీఎం కుసుమ్' పథకం కింద కూడా వ్యవసాయ కనెక్షన్లకు సౌర విద్యుత్ ఏర్పాటు చేయండి. పాఠశాల భవనాలపై సౌర విద్యుత్ ప్యానెళ్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలి. 28 జిల్లాల్లో 2,932 భవనాలపై 47 మెగావాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్యానళ్లు ఏర్పాటు చేయండి. ఇంటింటికీ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కలెక్టర్లు సహకరించాలి. విద్యుత్ డిమాండ్‌ను తీర్చేలా పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సహా వివిధ ప్రత్యామ్నాయాలకు వెళ్తున్నాం. ప్రతి ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి జరిగితే సరఫరా, పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. 2025-26 ఏడాదిలో సగటు విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.4.97కి తగ్గించాం. ప్రతి యూనిట్‌కు 23 పైసల మేర పొదుపు చేయగలుగుతున్నాం. గడచిన రెండేళ్లుగా విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి టారిఫ్ పెంచలేదు." అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.







# ప్రజాహిత పాలన సాగించండి



- సాంకేతికతకు మానవత్వం జోడించి ప్రజల విశ్వాసం పొందండి
- అధికారుల్లో నాయకత్వ గుణాలే వ్యవస్థల్లో మార్పునకు మూలం
- ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... చట్టం అమలులో కఠినంగా వ్యవహరించాలి
- ఎల్ నినో ముప్పుపై సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయండి
- సమీక్షలతో ఆగక క్షేత్రస్థాయి ఫలితాలు చూపించండి
- సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుండా సీఎం కాన్వాయ్
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు ముగింపులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధిలో వేగం, పారదర్శకత, జవాబుదారీతనమే ప్రామాణికంగా పాలన సాగాలని, కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సు ముగింపు సమావేశంలో శుక్రవారం ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, ఆర్థిక పురోగతి, కరువు నివారణ చర్యలపై అధికారులకు సమగ్ర దిశానిర్దేశం చేశారు.

### పాలనలో మానవీయ స్పర్శ-సాంకేతికత వినియోగం

ప్రభుత్వ అధికారులు కేవలం అధికారిక ప్రక్రియల్లో చిక్కుకుపోకుండా ఫలితాలపై దృష్టి పెట్టాలని, నిర్ణయాలు త్వరితగతిన అమలు కావాలని సీఎం ఆదేశించారు. ఏ సమస్యను నిర్లక్ష్యం చేసినా, పక్కన పెట్టినా అది భవిష్యత్తులో మరింత సంక్లిష్టంగా మారుతుందని హెచ్చరించారు. సాంకేతికత ఎంత పెరిగినా దానికి మానవీయ కోణం తోడైనప్పుడే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం, గౌరవం పెరుగుతాయని పేర్కొన్నారు. గత 27 నెలల్లో ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కొని వ్యవస్థలను ప్రక్షాళన చేసిందని, సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనే ధ్యేయంగా ముందుకు సాగుతోందని చెప్పారు.

### ప్రాంతీయ అభివృద్ధి, ఆర్థిక పురోగతి

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతమైందని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నీటి కష్టాలు తీరి సరికొత్త ప్రగతికి బాటలు పడ్డాయని తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే అమరావతి దేశంలోనే అత్యంత సౌకర్యవంతమైన, నివాసయోగ్యమైన మోడల్ నగరంగా మారుతుందన్నారు.

**ఆర్థిక గణాంకాలు:** రాష్ట్రంలో ప్రస్తుతం స్థిరమైన ఆర్థిక ప్రగతి కనిపిస్తోంది. ప్రస్తుత ధరల ఆధారంగా 13.44 శాతం వృద్ధి రేటు నమోదు కాగా జీఎస్టీ వసూళ్లలో 18 శాతం పెరుగుదల నమోదు కావడం పటిష్టమైన ఆర్థిక కొలుకోలుకు నిదర్శనమని చెప్పారు.

**జిల్లాల వారీగా వినూత్న 'బెస్ట్ ప్రాక్టీసెస్':** వివిధ జిల్లాల్లో కలెక్టర్లు అమలు చేస్తున్న నూతన విధానాలను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. వీటిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అల్లూరి సీతారామరాజు జిల్లా:** గిరిజన ప్రాంతాల్లో సేవలు, పర్యవేక్షణకు డ్రోన్ ప్రాజెక్టు.

**అనంతపురం జిల్లా:** గ్రామీణ క్రీడాకారులను ఒలింపిక్స్, కామన్వెల్త్ స్థాయికి తీర్చిదిద్దేందుకు స్పోర్ట్స్ స్కూళ్లు.

**బాపట్ల జిల్లా:** విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పుల కోసం 'స్వర్ణ భవిత' కాన్సెప్ట్.

**చిత్తూరు జిల్లా:** ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ ప్రాజెక్టులు.

**కర్నూలు జిల్లా:** ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు పీఎండీఎస్ ఆధారిత వ్యవసాయ నిర్వహణ.

**ప్రకాశం జిల్లా:** ఘన వ్యర్థాల నిర్వహణకు 'వేస్ట్ టు వెల్త్' ప్రాజెక్టు.

**శ్రీసత్యసాయి జిల్లా:** సేంద్రియ పద్ధతిలో నేల సారవంతం పెంచేందుకు 'బయోచార్' చొరవ.

### పరిశ్రమలు, పెట్టుబడులు వేగవంతం

ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో పెట్టుబడి ఒప్పందాలు (ఎంవోయూ) కుదుర్చుకుంటుందని, వాటిని క్షేత్రస్థాయిలో భూమిపైకి తెచ్చే పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని సీఎం స్పష్టం చేశారు. అధికారుల అలసత్వం లేదా నిర్లక్ష్యం కారణంగా పరిశ్రమల స్థాపన ఆలస్యం కాకూడదని, అనుమతులు పొందిన కంపెనీలకు వెంటనే భూ కేటాయింపులు పూర్తి చేయాలని ఆదేశించారు.

### ఎల్ నినో ప్రభావం-కరువు నివారణ చర్యలు

లోటు వర్షపాతం కారణంగా రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని, దీనిని ఎదుర్కొనేందుకు తక్షణం సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. కరువు పరిస్థితుల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, పశువులకు నీరు, మేత కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**ప్రాధాన్యతా ప్రాజెక్టులు:** నిర్దేశిత సమయ క్యాలెండర్ ప్రకారం 36 ప్రాధాన్యతా నీటిపారుదల ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.



**శాంతి భద్రతలు-'ఫ్రెండ్లీ పోలీసింగ్':** శాంతి భద్రతల నిర్వహణలో ఎలాంటి రాజకీయ జోక్యానికి లేదా ఒత్తిళ్లకు లొంగేది లేదని సీఎం స్పష్టం చేశారు. గంజాయి, మత్తు పదార్థాల విక్రయదారులు, మహిళలు, చిన్నారులపై అరాచకాలకు పాల్పడే నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.

**కాన్వాయ్ నిబంధనల సవరణ:** "ముఖ్యమంత్రి వస్తున్నారనే కారణంతో 15 నిమిషాల ముందే ట్రాఫిక్ నిలిపివేసి సాధారణ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు" అని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రజా సౌకర్యం కోసం తన కాన్వాయ్ పరిమాణాన్ని కూడా స్వయంగా తగ్గించుకున్నట్టు తెలిపారు.

### ఉద్యోగులు, పాలనా సంస్కరణలు

గత ప్రభుత్వం వదిలేసిన 1.53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాల తొలగింపునకు, భూ వివాదాల పరిష్కారానికి ఎంత ప్రాధాన్యమిచ్చామో.. ఉద్యోగుల సంక్షేమానికి కూడా అంతే ప్రాధాన్యమిస్తున్నామన్నారు. డీఏ, సరెండర్ లీవ్ బకాయిలను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. డీఎస్సీ నియామకాలను దాదాపు 350 పిటిషన్ల అడ్డంకులను దాటుకుని అత్యంత పారదర్శకంగా పూర్తి చేశామని, పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీని వేగవంతం చేశామని సీఎం వివరించారు.



# శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

- **'త్రిశూల్' వ్యూహంతో నేరాలకు చెక్**
- **గంజాయి, మహిళలపై అరాచకాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**
- **సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టింగులు, వేధింపులపై ఉక్కుపాదం**
- **సైబర్ నేరాల కట్టడికి సీఐడీలో ప్రత్యేక నిపుణుల బృందం**
- **కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా కలెక్టర్లు, ఎస్పీలు కఠిన వైఖరితో పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా శాంతి భద్రతల అంశంపై ఆయన ఎస్పీలు, కలెక్టర్లతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'జీరో డ్రగ్స్, మహిళలపై వేధింపులకు జీరో టాలరెన్స్, జీరో రోడ్ యాక్సిడెంట్స్ సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రకటించారు. ఈ మూడింటినీ నియంత్రించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో 'త్రిశూల్' పేరిట ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ముఖ్యమంత్రి సమీక్షలోని ముఖ్యాంశాలు**

సామాజిక మాధ్యమాల్లో వ్యవస్థీకృతంగా జరుగుతున్న అసభ్య పోస్టులు, వేధింపులు, అభ్యంతరకర కంటెంట్‌పై కఠినంగా వ్యవహరించాలి. సోషల్ మీడియా దుర్వినియోగంపై మంత్రుల కమిటీ మరింత లోతుగా అధ్యయనం చేస్తుంది. టెక్నాలజీపై అవగాహన ఉన్న 30మంది కానిస్టేబుళ్లను ప్రతి జిల్లాకు కేటాయించాం. సైబర్ టెక్నాలజీ నిపుణులతో సీఐడీలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలి. గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలపై క్యాలెండర్ ప్రకారం అవగాహన ప్రచారం నిర్వహించాలి. విశాఖపట్నం, తిరుపతి, అమరావతిల్లో డీ అడిక్షన్ ఎక్సలెన్స్ సెంటర్లు' ఏర్పాటు చేసుకోవాలి.

దేశంలో రోడ్డు ప్రమాదాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసిన సీఎం ప్రతి ప్రమాదాన్నీ ఆడిట్ చేసి కారణాలు వెలికితీయాలన్నారు. అంబులెన్సులు చేరుకునే సమయం, ప్రమాదాల విశ్లేషణపై వివిధ శాఖల సమన్వయంతో ప్రతి జిల్లాలో సమీక్ష చేపట్టాలని స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్రంలో నేరాలు 14 శాతం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల నేరాలు 29.2 శాతం మేర తగ్గుముఖం పట్టాయని తెలిపారు. నేరం జరిగిన ప్రాంతానికి 30 నిమిషాల్లోపే పోలీసులు చేరుకోవాలని, సమయం తగ్గితే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు.

కేసుల దర్యాప్తు, శిక్షల శాతం: ప్రస్తుతం కన్విక్షన్ రేట్ 47 శాతంగా ఉందని, ఆధారాలు పక్కాగా సేకరిస్తే ఇది మరింత పెరుగుతుందన్నారు. కోర్టు కేసుల వేగవంతమైన పరిష్కారానికి 'వన్ కోర్ట్–వన్ కానిస్టేబుల్' విధానాన్ని తీసుకురావాలని, ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌లు, డాగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.







# సమీక్షలతో సరిపెట్టొద్దు

- **క్షేత్ర స్థాయి ఫలితాలే ప్రామాణికం**
- **కూటమి నేతలందరికీ గౌరవం ఇవ్వాలి**
- **డిజిటల్ నేరాలపై ఉక్కుపాదం**
- **6వ తరగతి నుంచే 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' శిక్షణ**
- **ప్రతి శాఖకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టాక్**
- **కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్యరథం): కేవలం అధికారిక సమీక్షలతో సరిపెట్టుకోకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు స్పష్టమైన ఫలితాలు అందించడమే ధ్యేయంగా యంత్రాంగం పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. అమరావతిలో రెండు రోజుల పాటు నిర్వహించిన కలెక్టర్ల, ఎస్పీల సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుల పనితీరు, ప్రజాప్రతినిధుల సమన్వయం, టెక్నాలజీ వినియోగం, భూసమస్యలు, సంక్షేమం, భవిష్యత్ లక్ష్యాలపై అధికారులకు సమగ్ర కార్యాచరణ అందించారు.

వీఐపీలు, వీవీఐపీల పర్యటనల సందర్భంగా రహదారులపై మితిమీరిన హడావుడి చేయవద్దని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంత సింపుల్‌గా ఉంటే ప్రజలు అంతగా గౌరవిస్తారన్నారు. క్షేత్రస్థాయిలో ఒక కానిస్టేబుల్ చిన్న తప్పు చేసినా దాని ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని, ప్రవర్తనలో మార్పు రాకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో 'పొలిటికల్ గవర్నెన్స్' మోడల్‌లోనే పాలన సాగుతోందని సీఎం వివరించారు. కూటమి భాగస్వామ్య పక్షాల నేతలందరూ సమానమేనని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎవరు వచ్చినా అధికారుల నుంచి సరైన స్పందన, గౌరవం లభించాలన్నారు. భోగాపురం విమానాశ్రయం, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రజలను అభివృద్ధి భాగస్వాములను చేస్తే ప్రతి కార్యక్రమం విజయవంతమవుతుందన్నారు. రాజకీయం ముసుగులో నేరాలు చేసే వారిని, గంజాయి, మత్తు పదార్థాల విక్రేతలను, మహిళలు–చిన్నారులపై అరాచకాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. "తప్పు చేసిన వారికి అదే చివరి రోజు కావాలి" అని తేల్చి చెప్పారు. డిజిటల్ అరెస్టుల పేరిట నిమిషాల వ్యవధిలోనే ప్రజలు డబ్బులు కోల్పోతున్నారని, ఆర్థిక నేరాలు, సోషల్ మీడియా వేధింపుల నిరోధానికి సైబర్ టెక్నాలజీ నిపుణులతో సీఐడీలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 47 శాతంగా ఉన్న శిక్షల నిష్పత్తిని పక్కా ఆధారాల సేకరణ ద్వారా 70–80 శాతానికి పెంచాలని, అప్పుడే నేరం చేయాలంటే భయపడే పరిస్థితి వస్తుందన్నారు. దేశంలోనే బెస్ట్ పోలీసు ఫోర్స్‌గా మన గ్రేహౌండ్స్ పేరు తెచ్చుకుందని గుర్తు చేశారు.

క్యూఆర్ కోడ్, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తామని, 2027 నాటికి రాష్ట్రంలో అన్ని భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని ప్రకటించారు. 5.32 లక్షల ఇళ్లను 2027 నాటికి పూర్తిచేసి పేదలకు అందజేస్తామని, 2029 నాటికి ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత మంచినీరు సరఫరా చేస్తామని స్పష్టం చేశారు.

**గ్రీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్:** రాష్ట్రంలో 9 లక్షల ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్స్ ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ ప్యానెళ్లు అమర్చుతామన్నారు. జలవనరుల శాఖకు చెందిన ఖాళీ స్థలాల్లో 1,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాయలసీమను త్వరలోనే హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్టు ప్రకటించారు. పరిశ్రమలకు అనుమతులతో పాటు భూకేటాయింపులను శీఘ్రగతిన పూర్తి చేయాలన్నారు.

**డిజిటల్ గవర్నెన్స్, ఏఐ విప్లవం:** ప్రతి ప్రభుత్వ శాఖనూ అనుసంధానించేలా 'డేటా లేక్' ప్రాజెక్టును తీసుకొస్తున్నామ న్నారు. ప్రతి విభాగానికీ 'ఏఐ స్టాక్' సేవలను అందుబాటులోకి తెస్తామని, త్వరలోనే 'లీగల్ ఏఐ స్టాక్' కూడా వస్తుందన్నారు.

**వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్‌ప్రెన్యూర్:** పాఠశాల స్థాయిలో 6వ తరగతి నుంచే విద్యార్థులకు 'వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కాన్సెప్ట్ కింద పరిశ్రమలు, వ్యాపార శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.



# ఈ-ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు ఫస్ట్

- **వరుసగా మూడోసారీ మొదటి స్థానం**
- **వేగవంతమైన ఫైళ్ల పరిష్కారం, సమర్థవంతమైన పనితీరుకు సీఎం చంద్రబాబు ప్రశంసలు**

అమరావతి (చైతన్యరథం): ఈ-ఫైల్స్ క్లియరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ-ఫైళ్ల పరిష్కారంలో వరుసగా మూడోసారీ మొదటి స్థానంలో నిలిచి తన పనితీరును చాటుకున్నారు. అత్యంత వేగంగానే కాకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా ఫైళ్లను పరిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. ఫైళ్ల పరిష్కారంలో వేగంతో పాటు స్పష్టత, పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యమిస్తూ మంత్రి అచ్చెన్నాయుడు ముందుకు సాగుతున్నారని సీఎం ప్రశంసించారు. ప్రభుత్వ పరిపాలనలో జాప్యాన్ని తగ్గిస్తూ నిర్ణయాలను వేగంగా తీసుకోవడంలో ఈ-ఫైలింగ్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ-ఫైల్స్ క్లియరెన్స్‌లో వరుసగా మూడోసారి మొదటి స్థానాన్ని సాధించడం మంత్రి అచ్చెన్నాయుడు పనితీరుకు నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. గంటల వ్యవధిలోనే ఫైళ్లను పరిశీలించి పరిష్కరించడం ద్వారా మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకత చాటుతున్నారని అభినందించారు. పారదర్శకత, వేగం, సమర్థతకు పెద్దపీట వేస్తూ అచ్చెన్నాయుడు కొనసాగిస్తున్న పనితీరు ఇతర శాఖలకు కూడా ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.



# మంత్రి లోకేష్‌ను కలిసిన ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు

**గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ కల్పనపట్ల కృతజ్ఞతలు**

అమరావతి (చైతన్యరథం): వినాయక చవితి పర్వదినాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు సింగిల్ విండో ద్వారా అనుమతులకు చొరవ చూపిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఆంధ్రపదేశ్ గణేష్ ఉత్సవ సమితి కృతజ్ఞతలు తెలిపింది. ఈ మేరకు సచివాలయంలో మంత్రి లోకేష్‌ను కలిసిన ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు.. వినాయక మండపాలకు ఉచిత్ విద్యుత్, సింగిల్ విండో అనుమతుల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ ఉత్సవాలు విజయవంతం కావడానికి వివిధ ప్రభుత్వ విభాగాలు ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితితో సమన్వయం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసేలా వినాయక మండపాల్లో రెండుపూటలా పూజానంతరం వరుణ జపం చేయడానికి ముద్రించిన సంకల్పం, బీజాక్షర మంత్రం కరపత్రాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో గణేష్ మండపాల వద్ద ఏర్పాటుచేసేందుకు కావల్సిన కాషాయ ధ్వజాలు, పర్యావరణహిత బ్యానర్లు, వినాయక వ్రతకల్పం పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరమాచినేని రంగప్రసాద్, బీవీ రమణకుమార్, ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్, కార్యదర్శి వలివర్తి దుర్గాప్రసాద్, ప్రభుత్వ సంబంధాల కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.









# రూ.249 కోట్లతో వైద్య సేవల బలోపేతం

**నేడు 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 12 ఐపీహెచ్‌ఎల్ ల్యాబ్‌లను ప్రారంభించనున్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న వైద్య మౌలిక వసతుల బలోపేతంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలు శనివారం ప్రారంభం కానున్నాయి. మొత్తం 22 ప్రాజెక్టులకు రూ.249 కోట్ల వ్యయమైంది. వీటిని విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళా వేదికలో జరిగే కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారు.

**అందుబాటులోకి 500 క్రిటికల్ కేర్ బెడ్లు**

సీసీబీల ద్వారా 500 క్రిటికల్ కేర్ బెడ్లు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్‌తో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి కీలక వైద్య విభాగాల సేవలు అందుతాయి. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అత్యవసర వైద్యంలో మెరుగైన సేవలు అందడమే కాకుండా అత్యాధునిక వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన కష్టం తప్పుతుంది. అదే విధంగా కేంద్రం మంజూరు చేసిన 26 ఐపీహెచ్‌ఎల్‌లో ఇప్పటికే 14 పని చేస్తుండగా మిగిలిన 12 లేబొరేటరీలను శనివారం ప్రారంభిస్తారు. వీటి ద్వారా మైక్రోబయాలజీ, హెమటాలజీ వంటి కీలక వైద్య పరీక్షలు జిల్లా స్థాయిలోనే అందుబాటులోకి వచ్చి వివిధ వ్యాధులను ముందుగానే గుర్తించే వీలు కలుగుతుంది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ఉదయం 10.45 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడ బయల్దేరతారు. 11 గంటలకు విజయవాడలోని పాత ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి చేరుకుంటారు. 11 నుంచి 11.25 గంటల మధ్య జరిగే క్రిటికల్ కేర్ బ్లాక్, ఐపీహెచ్‌ఎల్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అక్కడ నుంచి 11:30 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళా వేదిక వద్దకు చేరుకుంటారు. 11.30 నుంచి మధ్యాహ్నం 1.25 గంటల వరకు జేపీ నడ్డాతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాకులు, ఐపీహెచ్ లేబొరేటరీలను వర్చువల్‌గా ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.40 గంటలకు ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

# ఇంటింటికీ తెలుగుదేశం గ్రాండ్ సక్సెస్

- కార్యకర్తల భాగస్వామ్యంతో ముగిసిన భారీ కార్యక్రమం
- 47 రోజుల్లో 1.10 కోట్ల ఇళ్లు సందర్శించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- కార్యకర్తల శ్రమకు దక్కిన చరిత్రాత్మక విజయం
- రాష్ట్రంలోని 81.11 శాతం ఇళ్లకు నేరుగా చేరుకున్న టీడీపీ శ్రేణులు
- మై టీడీపీ యాప్‌తో ప్రతి సందర్శనను టెక్నాలజీతో ట్రాక్ చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్
- కార్యకర్తలకు అభినందనలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలిచిన 'ఇంటింటికీ టీడీపీ'



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకు చేర్చాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం -2026 బృహత్తర కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం-2026' రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి సంక్షేమం కార్యక్రమం 47 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు 1,10,24,319 ఇళ్లను నేరుగా సందర్శించారు. రాష్ట్రంలో ఉన్నమొత్తం 1,35,91,105 ఇళ్లలో 81.11 శాతం ఇళ్లను పార్టీ శ్రేణులు చేరుకున్నాయి. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు,పరిపాలనా సంస్కరణలను ప్రతిఇంటికి నేరుగా తీసుకెళ్లడంతోపాటు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసు కోవడమే ఈకార్యక్రమం ప్రధాన ఉద్దేశం.ఇది కేవలం ఒక పార్టీ కార్యక్రమం కాదు..ప్రతిఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టం, క్రమశిక్షణ, అంకితభావానికి నిలువెత్తునిదర్శనం.ఈకార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ లెవల్ కార్యకర్తలు సహా పార్టీలో క్రియాశీలంగా పని చేస్తున్న అన్నిస్థాయిల శ్రేణులుపాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ఒక్కరోజులోనే 19,405 బూత్‌లు

'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమంలో కార్యకర్తల భాగస్వామ్యం ఏస్థాయిలో ఉందో గణాంకాలే చెబుతున్నాయి. కార్యక్రమం ప్రారంభమైన 40 రోజుల్లోనే కోటి ఇళ్ల సందర్శన మైలురాయిని అధిగమించింది. ఒక్కరోజులో 19,405 బూత్‌లలో కార్యక్రమం నిర్వహణ, ఒక్కరోజులో 28,397మంది కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పాల్గొనడం, ఒకే రోజు ఇంత భారీస్థాయిలో కార్యకర్తలు పనిచేయడం రికార్డు. కార్యకర్తల అంకిత భావానికి నిదర్శనంగా ఆగస్టు 8న ఒక్కరోజే 3,51,229 ఇళ్లను సందర్శించారు.

### ప్రతి ఇంటి సందర్శనకు ఫోటో ఆధారం

'ఇంటింటికీ టీడీపీ'కార్యక్రమం కేవలం కార్యకర్తల సంఖ్య, సందర్శనల అంచనాలకే పరిమితం కాలేదు. ప్రతి సందర్శనను టెక్నాలజీ ఆధారంగా నమోదు చేశారు. సందర్శించిన ఇళ్లలో 82శాతం ఇళ్ల సందర్శనలకు ఫోటో ఆధారం ఉంది. అంటే ప్రతి 10ఇళ్లలో దాదాపు 8ఇళ్ల సందర్శనలను ఫోటో ద్వారా ధ్రువీకరించారు. ప్రతి ఇంటి సందర్శన వివరా లను మై టీడీపీ యాప్‌లో అప్లోడ్ చేసి, కార్యక్రమం ఎంత మేరకు జరిగింది అనే విషయాన్ని క్షేత్రస్థాయి నుంచి డిజిటల్‌గా నమోదు చేశారు.

### టెక్నాలజీతో ట్రాక్ చేసిన యువనేత లోకేష్

'ఇంటింటికీ టీడీపీ-2026' కార్యక్రమంలో కార్యకర్తలు చేసిన ప్రతికృషిని పార్టీజాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేష్ టెక్నాలజీ ద్వారా ఎప్పటికప్పుడు ట్రాక్ చేశారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కార్యక్రమం పురోగతినిపరిశీలిస్తూ.. అవసరమైన సూచనలు, దిశానిర్దేశం చేశారు. దీంతో కార్యకర్తల కష్టం కేవలం క్షేత్రస్థాయిలోనే కాకుండా డిజిటల్‌గా కూడా నమోదైన కార్యక్రమంగా 'ఇంటింటికీ టీడీపీ-2026' నిలిచింది.

### ఇది కార్యకర్తల విజయం

47 రోజుల పాటు సాగిన ఈ మహా కార్యక్రమం సాధించిన ఫలితాల వెనుక వేలాది మంది టీడీపీ కార్యకర్తల శ్రమ ఉంది. 47రోజులపాటు ఎండ, వాన సైతం లెక్కచేయకుండా కేటాయించిన ప్రతి ఇంటినీ సందర్శించి కూటమి ప్రభుత్వ రెండేళ్ళ పాలనా విజయాలు, అందిస్తున్న సంక్షేమం కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసింది కార్యకర్తలే. వీరి సమష్టి కృషే 'ఇంటింటికీ టీడీపీ-2026' విజయానికి కారణం. 'ఇంటింటికీ టీడీపీ-2026' గ్రాండ్ సక్సెస్ కార్యకర్తల విజయానికి నిదర్శనం.

### పల్లా ప్రశంసలు

ఇంటింటికీ టీడీపీ-2026' గ్రాండ్ సక్సెస్ వెనుక అసలు అధినేతలు కార్యకర్తలే అని స్పష్టమవుతోంది. రికార్డుస్థాయిలో సాగిన ఈ ఇంటింటికి కార్యక్రమంలో క్షేత్రస్థాయి కార్యకర్తలు చూపిన అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర కృషి వల్లనే ఇంతటి చరిత్రాత్మక ఫలితం సాధ్యమైంది. ఈ విజయాన్ని ప్రశంసిస్తూ కార్యకర్తలందరికీ పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కార్యకర్తలే పార్టీ బలం అని, వారి శ్రమే ఈ రికార్డుస్థాయి సాధనకు కారణమని పల్లా అభినందనలు వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో స్థానిక సంస్థల్లో కూడా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# బీసీలకు 34 శాతం కోటా అమలు చేస్తాం




- రిజర్వేషన్ల పెంపును అడ్డుకునేందుకు కోర్టుల్లో గొడ్డలిపార్టీ కేసులు
- కూటమిలో విభేదాలకు వైసీపీ కుట్రలు
- శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం (చైతన్యరథం): స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆ వర్గాలకు అనేక రాజకీయ పదవులు వస్తాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెప్పారు. విశాఖలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో పల్లా మట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 34శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలుచేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రిజర్వేషన్లు తగ్గించి బీసీలు రాజకీయ అవకాశాలు కోల్పోయేలా చేశారు. ఇపుడు మళ్ళీ రిజర్వేషన్ల పెంపు ను వ్యతిరేకిస్తూ కోర్టుల్లో కేసులు వేస్తున్నారని విమర్శించారు. అధికారంలో ఉండగా బీసీల నిధులు మళ్లించిన వైసీపీకి గత ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక బీసీలకు రక్షణ కోసం సబ్ కమిటీ వేశామని పల్లా గుర్తు చేశారు.

### కూటమిలో చిచ్చుకు కుట్రలు

కూటమిలో ఐక్యతను దెబ్బదీసే ప్రయత్నంజరుగుతోందని పల్లా ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ముఠాలు ఫేక్ అకౌంట్‌ల ద్వారా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. విదేశాలనుండి టీడీపీ, జనసేనల పేరిట ఫేక్ అకౌంట్‌లు సృష్టించి గొడ్డలి పార్టీ ముఠా ఫేక్ ప్రచారం చేస్తోంది. సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారంపై అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలి. వైసీపీ ఉచ్చులో పడకుంగా కూటమి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి. కూటమి ఐక్యతే మనందరి బలమని పల్లా స్పష్టం చేశారు.

### డీఎస్సీపై దుష్ప్రచారం

దొంగే దొంగ అన్నట్టుగా మెగా డీఎస్సీపై జగన్ సహా గొడ్డలి పార్టీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్-1 నియామకాల్లో జరిగిన అక్రమాలపై సిట్ ఇప్పటికే హైకోర్టుకు నివేదిక సమర్పించింది. దీనిపై రేపోమాపో కోర్టు తీర్పు వస్తుందనితెలిసి డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారు.జగన్ అధికారంలో ఉండగా స్కిల్‌కేసులో అక్రమ కేసుబనాయించి అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ఆయన అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లుపూర్తయిన సందర్భంగా పార్టీ పిలుపు ఇచ్చిన 'నిజం గెలిచింది' కార్యక్రమానికి ప్రజలు అనూహ్యంగా స్పందించారు. ఏ నాయకుడు అయినా ప్రజలతీర్పుని గౌరవించాలి. కానీ జగన్ మాత్రం ప్రజా తీర్పుని గౌరవించడం లేదు. అసెంబ్లీకి రాకుండా జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని పల్లా శ్రీనివాసరావు తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖతూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు చోడే వెంకటపట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, పైల ముత్యాల నాయుడు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సిహెచ్ రామ్మోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు,

# నేతన్నలకు పెన్షన్ దరఖాస్తులో వెసులుబాటు

- కీలక నిబంధనకు మినహాయింపు
- బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ అవసరం లేదు
- మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రం, వేతన వివరాలు చాలు
- మంత్రి సవిత వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని నేతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి సవిత అన్నారు. నేతన్నలకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం శుభవార్త చెప్పిందన్నారు. నేతన్న భరోసా పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో కీలక నిబంధన నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. బ్యాంకు స్టేట్‌మెంట్‌కు బదులుగా మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాలు అందిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. దీని వల్ల అర్హత ఉన్న నేతన్నలు దరఖాస్తు ప్రక్రియలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయని మంత్రి తెలిపారు.

50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ పెన్షన్లు అందిస్తామని మంత్రి సవిత వెల్లడించారు. అర్హత ఉన్న నేతన్నలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. నేతన్నల సంక్షేమం, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. నేతన్నలకు ఆర్థికంగా మేలు జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత చెప్పారు.

చైతన్యరథం

# మద్యం దుకాణాలకు మరో ఏడాది రెన్యువల్

- రాష్ట్రంలో 3,736 దుకాణాలే కొనసాగింపు
- దుకాణాల రెన్యువల్‌కు వార్షిక లైసెన్స్ ఫీజులో 38శాతం అదనంగా చెల్లించాలి
- రెన్యువల్ కాని దుకాణాల కేటాయింపునకు లాటరీ విధానం
- మద్యం విక్రయాలపై ఇక డిజిటల్ నిఘా.. ప్రతి దుకాణంలో నాలుగు సీసీ కెమెరాలు
- 2026-27 సంవత్సరానికి కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటన

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో 2026-27 సంవత్సరానికి కొత్త ఎక్సైజ్ షాప్స్ పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న 3,736 మద్యం దుకాణాల సంఖ్యను యథాతథంగా కొనసాగిస్తూ 2026 అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు ఏడాది పాటు కొత్త పాలసీ అమలు చేయనుంది. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి తదుపరి కూడా పొడిగించే అవకాశం ఉంది. మొత్తం 3,736 దుకాణాల్లో 3,396 ఓపెన్ కేటగిరీలో ఉండగా, 340 దుకాణాలను గీత కులాలకు కేటాయించారు.

మొత్తం 3,736 మద్యం షాపుల లైసెన్సులు అన్నింటిని ఏడాది పాటు రెన్యువల్ చేసింది. రెన్యువల్ చేసుకోని మద్యం షాపులను లాటరీ ద్వారా కేటాయించనుంది. ఒక్కో దరఖాస్తుకు రూ.3లక్షల నాన్‌రిఫండబుల్ ఫీజును ఖరారు చేసింది.

ఎక్సైజ్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 2019-24 మధ్య అమలు చేసిన ఎక్సైజ్ విధానాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న 2024-26 షాప్స్ పాలసీ అనుభవం, వివిధ వర్గాల నుంచి వచ్చిన అభిప్రాయాలు, మార్కెట్ పరిస్థితులు, ప్రభుత్వ ఆదాయ అంశాలనుపరిశీలించిన అనంతరం 2026-27 పాలసీని ప్రభుత్వం ఖరారు చేసింది.

ప్రస్తుత లైసెన్సుదారులకు తమ దుకాణాల లైసెన్సులను మరో ఏడాది పాటు రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించారు. ఇందుకోసం వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్నులో (లైసెన్స్ ఫీజు) 38 శాతానికి సమానమైన రెన్యువల్ రిటైల్ ఎక్సైజ్ పన్నును అదనంగా చెల్లించాలి. దీనితో పాటు వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్ను (ఆర్ఈటీ), వర్తించే పర్మిట్ రూమ్ ఆర్ఈటీని కూడా చెల్లించాల్సి ఉంటుంది. 2026-27లో వార్షిక ఆర్ఈటీ మొత్తాన్ని 2025-26లో ఉన్న రేట్ల ప్రకారమే కొనసాగించారు.

దీని ప్రకారం ప్రస్తుతం ఆర్ఈటీ 50 వేల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణాలకు రూ.60.5లక్షలు, రిజర్వ్ కేటగిరీకి రూ.30 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరికి రూ.71 లక్షలు, రిజర్వ్ కేటగిరీకి రూ.35లక్షలు, 5లక్షల జనాభా పైబడిన ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీకి రూ.93.5లక్షలు, రిజర్వ్ కేటగిరీకి రూ.46.8 లక్షలుగా ఉంది.

దుకాణాలు రెన్యువల్ చేయించుకోవాలనుకునే లైసెన్సీలు రెన్యువల్ ఆర్ఈటీని మొదటి విడత వార్షిక ఆర్ఈటీతో కలిపి ఒకేసారి చెల్లించాలి. 50వేల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణాలకు రెన్యువల్ ఆర్ఈటీ రూ.23 లక్షలు, 50వేల నుంచి 5 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.27.2లక్షలు, 5 లక్షలకు పైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.35.5 లక్షలుగా నిర్ణయించారు. గీత కులాలకు కేటాయించిన దుకాణాలకు ఇదే కేటగిరీల్లో వరుసగా రూ.11.5 లక్షలు, రూ.13.6 లక్షలు, రూ.17.8 లక్షలుగా నిర్ణయించారు.

వర్తించే దుకాణాలకు పర్మిట్ రూమ్ లైసెన్స్ తప్పనిసరి. ఇందుకు ప్రత్యేకంగా నిర్ణయించిన పర్మిట్ రూమ్ ఆర్ఈటీని చెల్లించాలి. ఇది 50 వేలలోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఏడాదికి రూ.5లక్షలు, 50 వేలకు మించి జనాభా ఉన్న ప్రాంతాల్లో ఏడాదికి రూ. 7.5లక్షలుగా ఉంది. వార్షిక ఆర్ఈటీని ప్రభుత్వం నిర్దేశించిన వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉంది. వాయిదాల్లో చెల్లించే లైసెన్సుదారులు మూడు నెలల ఆర్ఈటీ వాయిదాకు సమానమైన మొత్తానికి బ్యాంకు గ్యారంటీ సమర్పించాల్సి ఉంటుంది.

ప్రస్తుత లైసెన్సుదారులు రెన్యువల్ కోసం రూ.35 వేల ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఎవరైనా లైసెన్స్ రెన్యువల్ చేసుకోకపోతే ఆ దుకాణాన్ని కొత్తగా లాటరీ ద్వారా కేటాయిస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు ఒక్కో దరఖాస్తుకు రూ.3,00,000 నాన్-రిఫండబుల్ రుసుము చెల్లించాలి. కనీసం నాలుగు అర్హత కలిగిన దరఖాస్తులు వచ్చినతర్వాతే డ్రా నిర్వహిస్తారు. కొత్తగా డ్రా ద్వారా కేటాయించిన దుకాణాలకు రెన్యువల్ రిటైల్ ఎక్సైజ్ పన్ను వర్తించదు.

అమ్ముడుపోని లేదా కేటాయించబడని దుకాణాలను అవసరాన్ని బట్టి తిరిగి నోటిఫై చేయడం, ప్రాంతాల వారీగా హేతుబద్ధీకరించడం లేదా స్థానాలను మార్చడం వంటి చర్యలు చేపట్టేందుకు కూడా పాలసీలో అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎక్సైజ్ కమిషనర్ నిర్ణయిస్తారు.

మద్యం సరఫరా వ్యవస్థపై డిజిటల్ నిఘాను ప్రభుత్వం మరింత బలోపేతం చేసింది. ఉత్పత్తి కేంద్రం నుంచి రిటైల్ దుకాణం వరకు మద్యం కదలికను పర్యవేక్షించే ట్రాక్ అండ్ ట్రేస్ విధానం అమలు చేయనున్నారు. దుకాణాల్లో స్టాక్, అమ్మకాల వివరాలను డిజిటల్‌గా నమోదు చేయాలి. దీనివల్ల మద్యం నిల్వలు, అమ్మకాలపై శాఖకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుంది.

ప్రతి మద్యం దుకాణంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేశారు. అమ్మకపు కౌంటర్, స్టాక్ ప్రాంతం, వినియోగదారుల ప్రాంతం, పర్మిట్ రూమ్‌ను కెమెరాలు కవర్ చేయాలి. వీటిని ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షిస్తారు. సీసీ కెమెరాలను కావాలనే పనిచేయకుండా చేయడం లేదా వాటిలో జోక్యం చేసుకోవడంపై జరిమానాలు విధించడంతోపాటు పునరావృతమైతే లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉంది.

మద్యం విక్రయాల్లో గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ) నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు విక్రయించరాదు. ఎన్‌డీపీఎల్, నకిలీ మద్యం విక్రయించడం, వివిధ బ్రాండ్ల మద్యం కలపడం, మద్యంలో నీరు లేదా ఇతర పదార్థాలు కలపడం, అనధికారికంగా నిల్వలు ఉంచడం వంటి చర్యలకు పాల్పడరాదు. ఈ నిబంధనల అమలును ఈ-ఇన్వెంటరీ ద్వారా పర్యవేక్షిస్తారు.

అనధికారికంగా మద్యం విక్రయించిన మొదటి నేరానికి రూ.25లక్షల జరిమానా విధిస్తారు. రెండోసారి నిబంధనలను ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉంటుంది. ఇతర ఉల్లంఘనలకు కూడా పాలసీలో నిర్దేశించిన విధంగా జరిమానాలు, చర్యలు తీసుకుంటారు.

వినియోగదారులకు కూడా ఫిర్యాదులు, అభిప్రాయాలు తెలియజేసే అవకాశం కల్పించారు. దుకాణాల్లో ఎంఆర్‌పీ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలి. వినియోగదారులు 14405 టోల్‌ఫ్రీ నంబర్, ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్, క్యూఆర్ కోడ్ ఆధారిత ఫీడ్‌బ్యాక్ ద్వారా తమ అభిప్రాయాలు, ఫిర్యాదులను తెలియజేయవచ్చు. డిజిటల్ చెల్లింపులకు కూడా అవకాశం కల్పించారు.

మద్యం నాణ్యతను ఎక్సైజ్ శాఖకు చెందిన ప్రయోగశాలల ద్వారా పరీక్షించనున్నారు. అక్రమ మద్యం తయారీ,అనధికార విక్రయాలు, ఇతర ఉల్లంఘనలపై తనిఖీలు, చర్యలను కొనసాగిస్తారు. వినియోగదారులకు, లైసెన్సుదారులకు నిబంధనలపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

తిరుపతి నగరంలో మద్యం దుకాణాల ఏర్పాటుపై ప్రత్యేక నిబంధనలు విధించారు. తిరుపతి రైల్వేస్టేషన్-అలిపిరి, లీలామహల్-అలిపిరి-ఎస్వీఆర్ఆర్/ఎస్వీఐఎంఎస్ మార్గాల్లో ఉత్తర్వుల్లో పేర్కొన్న ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు అనుమతి ఉండదు. హైవేలకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కూడా పాటించాలి.

మద్యం సీసాల రీసైక్లింగ్‌కు ప్రత్యేక వ్యవస్థను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం తర్వాత రూపొందిస్తుంది. లైసెన్సుదారులు ఎక్సైజ్ శాఖ ఎప్పటికప్పుడు జారీచేసే ఆదేశాలు, లైసెన్స్ నిబంధనలు, సంబంధిత చట్టాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ యాక్ట్-1968, ఏపీ ఎక్సైజ్ రూల్స్-2024తో పాటు సంబంధిత ఇతర చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా కొత్త పాలసీ అమలు కానుంది. కొత్త పాలసీకి అనుగుణంగా అవసరమైన నిబంధనల్లో మార్పులు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని రకాల పన్నులు, ఫీజులు చెల్లించడం, నిబంధనలను పాటించడం ఆధారంగానే లైసెన్సుల రెన్యువల్, కొనసాగింపు ఉంటుంది.

2026-27 ఎక్సైజ్ షాప్స్ పాలసీ ఈ అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. ఆర్థిక శాఖ సమ్మతితో ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లకు పూర్తి సహకారం

- ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పూర్తి సహకారం
- మంత్రి కందుల దుర్గేష్ స్పష్టీకరణ
- విశాఖపట్నంలో ఎంఎస్‌ఎంఈల బిజినెస్ ఎక్స్ పో -2026 ప్రారంభించిన మంత్రి



విశాఖపట్నం (చైతన్యరథం): ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లకు కూటమి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. విశాఖపట్నంలోని గాదిరాజు ప్యాలెస్‌లో ఏపీ ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ నిర్వహిస్తోన్న "ఎంఎస్‌ఎంఈ బిజినెస్ ఎక్స్‌పో-2026" శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ప్రతినిధులతో కలిసి ఈ నెల 13వరకు జరిగే ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వివిధ పరిశ్రమల ప్రొడక్ట్ స్టాళ్లను మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలు స్టార్టప్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని పెంచడం, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా "ఆంధ్రప్రదేశ్ ఎంఎస్‌ఎంఈ, ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 (2024-29)" విధానాన్ని అమలు చేస్తోంది. ఈ పాలసీ ద్వారా 2030 నాటికి "ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త" అనే వినూత్నమైన దృక్పథాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం ద్వారా ఐదేళ్లలో రూ. 50,000ల కోట్ల పెట్టుబడులను రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. 1.75 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 మైక్రో పార్కులను ఏర్పాటు చేస్తోంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సరైన గైడెన్స్, కన్సల్టెన్సీ సేవలు అందిస్తూ, వారి వ్యాపారాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్‌ఎంఈలకు ప్రత్యేక వింగ్స్ ద్వారా పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న వైజాగ్ నగరంలో ఇలాంటి బిజినెస్ ఎక్స్‌పోలు ఏర్పాటు చేయడం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంచి మార్గదర్శకత్వం లభిస్తుంది. అంతేగాక ఒక ప్రైవేట్ సంస్థగా ఉన్న ఏపీ చాంబర్ షాప్ కామర్స్ ప్రభుత్వ ఆర్థికపర, విధానపరమైన ఆలోచనను తద్వారా సహకారం అందించేందుకు ఒక కామన్ ప్లాట్ఫారం ఈ బిజినెస్ ఎక్స్ పో ద్వారా తీసుకువచ్చింది. ఈ ఎక్స్ పోలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను విస్తరిస్తూ, తమ ఉత్పత్తులకు తమ కంపెనీని ప్రమోట్ చేసుకొని కొత్త కొత్త ఆలోచనలతో మరింత ముందుకు వెళ్లి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ... పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. 'సిటీ ఆఫ్ డెస్టినీ' విశాఖపట్నం పర్యాటకంగా, పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. త్వరలోనే వైజాగ్ నగరంలో 16ఫైవ్ స్టార్ హోటళ్లు అందుబాటులోకి రాబోతున్నాయి. పర్యాటక అభివృద్ధికి ఈఎక్స్‌పోలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల వ్యాపారవేత్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అమరావతి (చైతన్యరథం): వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలకు విద్యుత్ సౌకర్యం విషయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గణేశ్ మండపాలకు ఈ ఏడాది కూడా 9 రోజులపాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఉచిత తాత్కాలిక విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి గొట్టిపాటి ఓ ప్రకటన విడుదల చేశారు. అధీకృత గణేశ్ మండపాలకే ఉచిత విద్యుత్ వర్తిస్తుందని వెల్లడించారు.



గ్రామీణ ప్రాంతాల్లో 3కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పట్టణ ప్రాంతాల్లో 5కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నట్లు వివరించారు. అవసరమైన దరఖాస్తులు విద్యుత్ అధికారులకు సమర్పించాలని సూచించారు. విద్యుత్ భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి ఆదేశించారు. కనెక్షన్లు, వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

# డీఎస్సీపై అబద్ధాల వల్లెవేతే గొడ్డలిపార్టీ ఎజెండా

- జగన్‌రెడ్డి తాజా ప్రెస్ మీట్‌లో నాలుగు నెలలుగా చెబుతున్న అబద్ధాలనే మళ్లీ చెప్పారు
- మంత్రులు, అధికారులు వివరణ ఇచ్చినా మళ్లీమళ్లీ అవే తప్పుడు ఆరోపణలు
- బాధితులెవరూ లేక.. సాక్షి విలేకరులతో కృత్రిమంగా సృష్టిస్తున్నారు
- వైసీపీ హయాంలో గ్రామ సచివాలయాల్లో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల రికార్డులు, సర్టిఫికెట్లు ఎక్కడున్నాయి?
- ఏపీపీఎస్సీపై సిట్ నివేదికను డీఎస్సీకి ఆపాదిస్తూ జగన్ ప్రేలాపనలు
- శాప్ ఛైర్మన్ రవి నాయుడు మండిపాటు



అమరావతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాజాగా నిర్వహించిన రెండు గంటల ప్రెస్ మీట్ పూర్తిగా కల్పిత సినిమా కథలా, డొల్లతనంతో కూడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత నాలుగు నెలలుగా చెప్పిన అబద్ధాలనే మళ్లీ పదే పదే మాట్లాడుతూ ప్రజలను భ్రమల్లో ఉంచే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రవినాయుడు మాట్లాడుతూ.. డీఎస్సీ ప్రక్రియపై అధికారులు, స్పెషల్ సెక్రటరీలు, విద్యాశాఖ మంత్రి, క్రీడాశాఖ మంత్రి ఇప్పటికే పూర్తి వివరాలతో పారదర్శకంగా సమాధానమిచ్చారన్నారు. ప్రభుత్వం తరఫున మంత్రులు, బాధ్యతాయుతమైన అధికారులు మాట్లాడితే అది ప్రభుత్వం స్పందించినట్లు కాదా అని ప్రశ్నించారు. తొలి ప్రెస్ మీట్‌లో జగన్ పక్కన కూర్చున్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఎందుకు రాలేదో, వారు ఎందుకు అనర్హులయ్యారో పాయింట్ టు పాయింట్ ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని గుర్తుచేశారు. నిజాలు తెలిసినా కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని వాడిలా జగన్ నటిస్తున్నారని విమర్శించారు. డీఎస్సీపై నిత్యం మాట్లాడే నవీన్ అనే వ్యక్తి ఎందుకు స్పందించడం లేదని, నిజంగా అన్యాయం జరిగితే సంబంధిత వ్యక్తులు మాట్లాడాలి కానీ జగన్ ఎందుకు మాట్లాడుతున్నారని నిలదీశారు. బాధితులను స్వయంగా సృష్టించి, మీడియా ప్రతినిధుల ద్వారా వారిని భయభ్రాంతులకు గురిచేసి, కావాల్సిన మాటలను మాత్రమే ఎడిట్ చేసుకుని ప్రసారం చేస్తున్నారని మండిపడ్డారు. అప్పలరాజు మాట్లాడిన అంశాల్లోనూ వాస్తవాలను వక్రీకరించి కట్ చేసి చూపిస్తున్నారని ఆరోపించారు. 10 నుంచి 15 ఏళ్లపాటు మైదానంలో చెమటోడ్చి రాష్ట్రానికి, దేశానికి పతకాలు తెచ్చిన క్రీడాకారులకు భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు కూడా పరీక్ష లేకుండానే ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తున్నాయి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాబినెట్ ఆమోదం తెలిపి, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాలసీ ప్రకారమే స్పోర్ట్స్ కోటా అమలు చేస్తున్నామని రవినాయుడు స్పష్టం చేశారు.

## అప్పుడు మాట్లాడకుండా ఇప్పుడు విషం చిమ్ముతారా?

రాష్ట్ర, దేశ గౌరవాన్ని కాపాడే క్రీడాకారులకు అండగా నిలిచేందుకు తీసుకొచ్చిన స్పోర్ట్స్ పాలసీపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని రవినాయుడు మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మాట్లాడకుండా, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు నోరు మెదపకుండా... ఏడాది తర్వాత రాజకీయ లబ్ధి కోసం 16 వేల మంది టీచర్ల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన క్రీడాకారుల భవిష్యత్తుకు భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాల ప్రకారమే కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ఈ పాలసీని తీసుకొచ్చింది. నాడు మీ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభలో ఈ బిల్లును ఎందుకు అడ్డుకోలేదు? కౌన్సిల్‌లో బిల్లులు ఆపాలని చెప్పే జగన్, ఈ పాలసీని ఎందుకు వ్యతిరేకించలేదు? నాడు నిశ్శబ్దంగా స్వాగతించి, పాలసీని ప్రశంసించి.. నేడు డ్రామాలు ఆడటం సిగ్గుచేటు. 2025 డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైనప్పుడే జీవో నెంబర్ 4 ప్రకారం 3% స్పోర్ట్స్ కోటా (పరీక్ష లేకుండా) అమలు చేస్తున్నట్లు పత్రికల్లో ప్రధాన శీర్షికలతో సహా రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలిసింది. ఆనాడు కనీసం నోరు తెరవని జగన్, ఏడాది దాటిన తర్వాత కుట్రపూరితంగా అనుమానాలు సృష్టించి 16 వేల మంది ఉపాధ్యాయ అభ్యర్థుల గొంతు కొయ్యాలని చూస్తున్నారు. గ్రామస్థాయి నుంచి ప్రతి స్కూల్లో ఆడే సాంప్రదాయ గ్రామీణ క్రీడ 'ఖో ఖో' గురించి కూడా జగన్‌కు కనీస అవగాహన లేకపోవడం హాస్యాస్పదం. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను పట్టుకుని చదువుతూ క్రీడలను, క్రీడాకారులను అవమానిస్తున్నారు. యోగేశ్వరరావు, మోహిని దేవిలకు సంబంధించి అసోసియేషన్ వారు ఆన్‌లైన్‌లో ధ్రువీకరించిన అధికారిక సర్టిఫికెట్లు ఉన్నాయి. సుప్రీంకోర్టు, కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం.. సర్టిఫికెట్లను నేషనల్ ఫెడరేషన్లు, స్టేట్ అసోసియేషన్లు, ఒలింపిక్ అసోసియేషన్లు లేదా యూనివర్సిటీలు జారీ చేస్తాయి. ఆ సర్టిఫికెట్ నిజమైనదా కాదా అనేది ఆ సంబంధిత ఫెడరేషన్లే నిర్ధారిస్తాయి తప్ప, జగన్ దగ్గర సర్టిఫికేట్ తీసుకోవాలా? వైఎస్సార్సీపీ హయాంలో 2019-24 మధ్య 2% స్పోర్ట్స్ కోటా కింద గ్రామ సచివాలయాల్లో ఉద్యోగాలు ఎవరి అనుమతితో ఇచ్చారో జగన్ సమాధానం చెప్పాలి. సమ్మర్ క్యాంపులు, సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న కాగితాలను కూడా సర్టిఫికెట్లుగా పరిగణించి ఇష్టానుసారంగా ఉద్యోగాలు పంచిపెట్టారు. చివరకు ఆ సర్టిఫికెట్లను కూడా భద్రపరచకుండా పారేశారు. వారి హయాంలోని జీవో నెంబర్ 74లో కూడా అసోసియేషన్లు, ఫెడరేషన్లే ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టంగా ఉంది. తన తప్పులను కప్పిపుచ్చుకుంటూ, వాస్తవాలను వక్రీకరించి ప్రెస్‌మీట్‌లో రెండు గంటల పాటు అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారని జగన్ భ్రమపడుతున్నారని, ఇలాంటి దిగజారుడు రాజకీయాలను రాష్ట్ర ప్రజలు, క్రీడాకారులు గమనిస్తున్నారని రవినాయుడు హెచ్చరించారు.

## సీబీఐపై అంత నమ్మకముంటే జగన్ వెంటనే సరెండర్ కావాలి

డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న రాజకీయ డ్రామాలను, ఆయన ద్వంద్వ వైఖరిని రవినాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రతి చిన్న విషయానికి సీబీఐ విచారణ డిమాండ్ చేసే జగన్‌కు సీబీఐ అంటే అంత నమ్మకముంటే, తనపై నమోదైన అవినీతి కేసుల్లో సీబీఐ చార్జిషీట్లను అంగీకరించి తక్షణమే న్యాయస్థానంలో సరెండర్ కావాలని సవాల్ విసిరారు. క్విడ్ ప్రో కో ఎలా జరిగింది, మనీ ల్యాండరింగ్ ఎలా సాగింది, జగతి పబ్లికేషన్స్‌కు నిధులు ఎలా మళ్లాయనేది స్పష్టంగా వివరిస్తూ కోర్టుకు సీబీఐ నివేదిక సమర్పించింది. సీబీఐ విచారణ కరెక్ట్ అని జగన్ ఒప్పుకుంటున్నప్పుడు, ఆయన అవినీతిపరుడని తేల్చినందున వెంటనే కోర్టుకు వెళ్లి సరెండర్ అవ్వాలి. తన కేసుల విషయానికి వస్తే ఒక న్యాయం, ఇతరుల విషయానికి వస్తే మరో న్యాయమా? ఎంతో కష్టపడి మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించుకున్న 16 వేల మంది నిరుద్యోగుల గొంతు కోసేందుకే జగన్ ఈరోజు సీబీఐ విచారణ అంటున్నారా? టెట్ అర్హత లేకుండానే ఉద్యోగాలు ఇచ్చారని పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో టెట్ వివరాలు పారదర్శకంగా అందుబాటులో ఉన్నాయని చెబుతున్నా ఉద్దేశపూర్వకంగా మాట్లాడటం లేదు. పేకాట ఆడేవాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు తప్ప, ఏ ఒక్కరి పేరునైనా బయటపెట్టే ధైర్యం ఉందా? కూన రవికుమార్ నియామకంపై సంబంధిత స్పోర్ట్స్ ఫెడరేషన్ క్రీడాకారుల ప్రయోజనాల దృష్ట్యా పూర్తి ఆథరైజేషన్ ఇచ్చింది. అధికార యంత్రాంగం నిబంధనల ప్రకారం అన్ని వివరాలు స్పష్టంగా వెల్లడిస్తున్నా, నాలుగు నెలలుగా చెప్పిన అబద్ధాలనే మళ్లీ మళ్లీ ప్రచారం చేస్తున్నారు. గంటల కొద్దీ ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప అందులో ఒక్క కొత్త అంశం గానీ, ఆధారాలు గానీ లేవు. ఈ వ్యవహారంలో నిజంగా అవకతవకలు జరిగాయని భావిస్తే కోర్టును ఎందుకు ఆశ్రయించడం లేదు? జగన్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై న్యాయస్థానం ఇప్పటికే మొట్టికాయలు వేసింది. ఇందులో ప్రజల ప్రయోజనం ఏముంది, అసలైన బాధితులు ఎవరు అని కోర్టు నిలదీస్తే సమాధానం చెప్పలేకపోయారు. కోర్టులు మొట్టికాయలు వేసినా సిగ్గుపడకుండా రోజూ మైకుల ముందుకు వచ్చి గోబెల్స్ ప్రచారం చేయడం సిగ్గుచేటు. నిరుద్యోగులకు మేలు జరుగుతుంటే ఓర్వలేక రాజకీయ లబ్ధి కోసమే జగన్ విషం కక్కుతున్నారని, ఆధారాలు లేని ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని రవినాయుడు హెచ్చరించారు.

## ఏపీపీఎస్సీ స్కామ్‌ను డీఎస్సీకి ఆపాదించే కుట్ర..

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో జరిగిన భారీ కుంభకోణంపై సిట్ నివేదిక కోర్టుకు అందడంతో, ఆ పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకే జగన్మోహన్ రెడ్డి డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేస్తూ విషం కక్కుతున్నారని రవి నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీపీఎస్సీపై సిట్ రిపోర్టులో ఉన్న అంశాలనే డీఎస్సీకి రుద్ది ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మాన్యువల్ మూల్యాంకనానికి బదులు డిజిటల్ మూల్యాంకనం చేయడంతో బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో సిట్ విచారణ చేపట్టింది. సిట్ కోర్టుకు మూడు నివేదికలు ఇచ్చిన ప్రతిసారీ భయంతో జగన్ ప్రెస్ మీట్లు పెట్టారు. లక్షలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన సిట్ ఫైనల్ రిపోర్టును అభ్యర్థులు ఎవరైనా అడిగితే ఇవ్వాలని నాలుగు రోజుల క్రితం హైకోర్టు ఆదేశించింది. ఈ రిపోర్టు బయటకు వస్తే తన బండారం పడుతుందని తెలిసి, జగన్ సోషల్ మీడియా ద్వారా డీఎస్సీపై బురదజల్లే కుట్రకు తెరతీశారు. ఏపీపీఎస్సీలో సిట్ తేల్చిన నిజాలను రాత్రంతా చదువుకుని వచ్చి, మర్నాడు ఉదయం ప్రెస్ మీట్లో ఆ తప్పులన్నింటినీ డీఎస్సీకి ఆపాదించడం జగన్ దివాళాకోరుతనానికి నిదర్శనం. ఏపీపీఎస్సీలో మూల్యాంకనం చేసేవాళ్లు 40-45 నిమిషాలు ఫోన్లలో మాట్లాడారని సిట్ నివేదికలో స్పష్టంగా ఉంటే.. ఆ అంశాన్ని ఎత్తుకొచ్చి, డీఎస్సీలో 'పైనుంచి ఫోన్ రాగానే కింద క్లిక్ చేసేశారు' అంటూ కథలు అల్లడం సిగ్గుచేటు. ఏపీపీఎస్సీ సిట్ రిపోర్టు వివరాలను త్వరలోనే మీడియా సమక్షంలో పబ్లిక్ డొమైన్‌లో పెడతాం. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా నియామకాల్లో మా అధికారులు ఏ తప్పూ చేయలేదు కాబట్టే.. అభ్యర్థుల వివరాలు, వారి సర్టిఫికెట్లు, ఎక్కడ చదివారు, ఏ ఊరు, టెట్ అర్హత వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాం. నియామకాలను పారదర్శకంగా చేశామని చెప్పుకునే జగన్.. తన హయాంలో గ్రామ సచివాలయాల్లో భర్తీ చేసిన స్పోర్ట్స్ కోటా లిస్టును ఎందుకు ఆన్‌లైన్‌లో పెట్టలేకపోయారు? ఏడాదిన్నరగా అధికారులను సమాచారం అడిగితే.. అసలు ఆ అభ్యర్థుల సర్టిఫికెట్లే తమ దగ్గర లేవని, అందుకే ఆన్‌లైన్‌లో పెట్టలేకపోతున్నామని లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. తాము చేసిన దొంగ పనులన్నీ ప్రస్తుత పారదర్శక ప్రభుత్వానికి అంటగట్టాలని చూడటం హాస్యాస్పదం. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు మినహా మిగిలిన క్రీడాకారులు ఎవరైనా టెట్ తప్పనిసరిగా అర్హత సాధించి ఉండాలని నిబంధనల్లో స్పష్టంగా ఉంది. జీవో విడుదల చేసి, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడే మెరిట్ ఉన్న క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తామని స్పష్టంగా పేర్కొంటే.. ఆనాడు ఇంట్లో పడుకుని, ఇప్పుడు తీరిగ్గా ఎగ్జామ్ లేకుండానే ఉద్యోగాలు ఇచ్చారంటూ అబద్ధాలు ప్రచారం చేయడం దుర్మార్గం. మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పదిసార్లు మీడియా ముందుకు వచ్చి వివరాలు వివరించారు. అధికారులు ఆధారాలతో సహా వాస్తవాలు వెల్లడించినా, ఎవరూ మాట్లాడలేదంటూ జగన్ పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. వారమంతా బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని, బుధవారం వచ్చి గురువారం ఒక ప్రెస్ మీట్ పెట్టి బురదజల్లి వెళ్లిపోతామంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## ఓర్వలేకే డీఎస్సీపై విషం

అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎంతకైనా దిగజారుతారని రవినాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించుకున్న 16 వేల మంది కేవలం అభ్యర్థులు మాత్రమే కాదని, 16 వేల కుటుంబాలని.. జగన్ చేస్తున్న దుర్మార్గపు ఆరోపణలతో ఈరోజు ఆ ఉపాధ్యాయులంతా తీవ్ర అవమానంతో కన్నీటి పర్యంతమవుతూ ఆర్తనాదాలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌కు ఎప్పుడూ క్రీడలన్నా, క్రీడాకారులన్నా గౌరవం లేదు. ఆయనకు తెలిసిన ఏకైక గేమ్ 'పబ్జీ' మాత్రమేనని ఎద్దేవా చేశారు. మంత్రి నారా లోకేష్ ఎంతో సమర్థవంతంగా, పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించడంతో ఆయన భవిష్యత్తు నాయకుడిగా ఎదుగుతున్నారని, ప్రజల్లో విపరీతమైన మంచి పేరు వస్తోందని జగన్ ఓర్వలేకపోతున్నారు. ప్రజల్లో సినిమా, క్రీడలంటే భావోద్వేగాలు ఉంటాయని, వీటిని పట్టుకుంటే సులభంగా వివాదం సృష్టించవచ్చనే దురుద్దేశంతోనే లేని సమస్యను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. క్రీడా సర్టిఫికెట్లు ఇచ్చేది శాప్, లేదా ప్రభుత్వం కాదని,

- (మిగతా వివరాలు 11లో)

# గ్లోబల్ టూరిజం హబ్‌గా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఐఏటీఓ సదస్సులో మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటన
- టూర్ ఆపరేటర్లు, ప్రముఖ హోటల్ గ్రూప్‌లతో సుదీర్ఘ భేటీ.. కీలక అంశాలపై చర్చ
- కలిసి పనిచేద్దామని టూర్ ఆపరేటర్లకు పిలుపు
- రాష్ట్రంలో 7 స్టార్ హోటళ్ల ఏర్పాటుకు 'లీలా గ్రూప్' సంసిద్ధత
- ఏపీకి నేరుగా విమానం నడిపేందుకు వియత్నాం ట్రావెల్ అసోసియేషన్ సానుకూలత




విశాఖపట్నం (చైతన్యరథం): భారతదేశంలో ఉన్న అద్భుతాలన్నీ ఏపీలోనే ఉన్నాయని.. ఈ నేపథ్యంలో ఏపీ ఇచ్చే మధురమైన అనుభూతులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులకు పంచుదామని వివిధ సంస్థల ప్రతినిధులకు రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలోని 'నోవోటెల్' వేదికగా జరుగుతున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ 41వ వార్షిక సదస్సు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రముఖ టూర్ ఆపరేటర్లు, హోటల్ ప్రతినిధులతో శుక్రవారం మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర పర్యాటక శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ సుమన్ బిల్లాకు మంత్రి దుర్గేష్ స్వాగతం పలికారు. అంతకుముందు పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్. రావత్, టూరిజం ఎండీ పట్టాన్ శెట్టి రవి సుభాష్ రాష్ట్రంలో నూతన పర్యాటక విధానం 2024-19 ద్వారా అందిస్తున్న పెట్టుబడి అనుకూల అవకాశాలు, ప్రాధాన్యతలను ఆపరేటర్లకు సమగ్రంగా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. 'స్ట్రాంగర్ టుగెదర్' అనే నినాదంతో తామంతా ముందుకు సాగుతున్నామన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని శైవ క్షేత్రాలు, దివ్య క్షేత్రాలు, పంచారామాలు, గోదావరి పరివాహక ప్రాంతాలు, సమీప ప్రాశస్త్యం ఉన్న ఆలయాలను అనుసంధానిస్తూ అద్భుతమైన ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీలను సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. టూర్ ఆపరేటర్లు, విమానయాన సంస్థలు, హోటల్ యాజమాన్యాలు పర్యాటక శాఖతో చేతులు కలిపి సరికొత్త, ఆకర్షణీయమైన టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే పర్యాటకులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించేలా మరిన్ని పర్యాటక ప్యాకేజీలను రూపొందించి గోదావరి పుష్కరాలను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

### 7 స్టార్ హోటళ్లు ఏర్పాటుకు 'లీలా గ్రూప్' ఆసక్తి

సదస్సులో భాగంగా 'లీలా గ్రూప్' ప్రతినిధులు మంత్రి దుర్గేష్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రపంచస్థాయి 7 స్టార్ హోటళ్లను నెలకొల్పేందుకు లీలా గ్రూప్ యాజమాన్యం తమ సంసిద్ధతను వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పర్యాటక రంగాభివృద్ధికి టూర్ ఆపరేటర్లు, ఆతిథ్య రంగా ప్రతినిధుల సహకారం అత్యంత కీలకమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

### వియత్నాం నుంచి నేరుగా విమాన సర్వీసులు

వియత్నాం ట్రావెల్ అసోసియేషన్ ఆపరేటర్లతో మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇన్-బౌండ్ టూరిజాన్ని ప్రోత్సహించడంలో భాగంగా వియత్నాం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు సన్ పోకాకో ఎయిర్‌లైన్స్ సర్వీసులు నడిపేందుకు వారు సాను కూలత వ్యక్తం చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చర్చించి ఈ అంశంపై త్వరలోనే ముందడుగు వేస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టంచేశారు. అలాగే భోగాపురం అంతర్జా తీయ విమానాశ్రయాన్ని 'ఓపెన్ స్కై ఎయిర్‌పోర్ట్'గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామని, రాష్ట్ర పర్యాటకాన్ని 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో వేగంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

### ఆధ్యాత్మిక, గిరిజన పర్యాటకానికి ప్రత్యేక ప్యాకేజీలు

హాలిడే వరల్డ్ ప్రతినిధులతో జరిగిన భేటీలో వారు 'ట్రైబల్ సర్కిల్' ప్యాకేజీలను మంత్రికి వివరించారు. గిరిజన సంస్కృతి, జీవన విధానం ప్రతిబింబించేలా ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లను రూపొందించాలని మంత్రి సూచించారు.


### పర్యాటక, ఆతిథ్య రంగ దిగ్గజాలతో సుదీర్ఘ చర్చలు

ఈ సందర్భంగా జి.ఆర్.టి హోటల్స్, ది పార్క్, ఐటీసీ , తాజ్ గ్రూప్, రాడిసన్ బ్లూ, నోవోటెల్, లేక్ ప్యాలెస్, లెమన్ ట్రీ, బెస్ట్ వెస్టర్న్ ప్లస్, ఫార్చ్యూన్, జింజర్, రాయల్ పోర్ట్, గాదిరాజు ప్యాలెస్, డాల్ఫిన్, గ్రీన్ పార్క్, తదితర హోటల్ గ్రూప్‌ల ప్రతినిధులతో పాటు ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రతినిధులతో మంత్రి దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు , పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు, అనుసంధానం కోసం ప్రభుత్వం తరపున పూర్తిస్థాయి సహకారం, రాయితీలు అందిస్తామని హామీ ఇచ్చారు.

పర్యాటక రంగవృద్ధి వేగవంతం, ఏఐ సాంకేతికత ఆధారిత టూర్ ఆపరేటింగ్, విధాన నిర్ణయాలు, సందర్శకుల నిర్వహణ ద్వారా సుస్థిర పర్యాటకం సాధించడం తదితర అంశాలపై విస్తృతస్థాయి చర్చలు జరిగాయి.

# బోరుభద్ర-ఉదయపురం రహదారి నిర్వహణకు రూ.2 కోట్లు

- మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ
- పీఎంజీఎస్‌వై రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు



టెక్కలి (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలంలోని బోరుభద్ర నుంచి ఉదయపురం వరకు ఉన్న ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై) రహదారి నిర్వహణ పనులకు ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా ఈ రహదారి నిర్వహణ పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. బోరుభద్ర-ఉదయపురం మధ్య 5.70 కిలోమీటర్ల మేర ఉన్న ఈ ప్రధాన రహదారి నిర్వహణకు పీఎంజీఎస్‌వై ఇన్సెంటివ్ గ్రాంట్ కింద నిధులు కేటాయించారు. మంజూరైన రూ.2 కోట్లతో అవసరమైన రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో పాటు, రహదారిని మూడేళ్లపాటు నిర్వహించే పనులను కూడా చేపట్టనున్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుంది.

### టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి

పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో రహదారి నిర్వహణ పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి, పనులను వేగవంతంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. రహదారి నిర్వహణకు రూ.2 కోట్ల నిధులు మంజూరు కావడంపై బోరుభద్ర, ఉదయపురం ప్రాంతాల ప్రజలు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రహదారి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా చొరవ చూపి నిధులు మంజూరు చేయించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వారు పేర్కొన్నారు.

# డీఎస్సీపై అబద్ధాల వల్లెవేతే గొడ్డలిపార్టీ ఎజెండా

(10వ పేజీ తరువాయి)

అవి సొసైటీల ఆధ్వర్యంలో స్వతంత్రంగా ఎన్నికలు జరుపుకునే స్పోర్ట్స్ అసోసియేషన్లు, ఫెడరేషన్లు మాత్రమేనని స్పష్టం చేశారు. అసోసి యేషన్ల మధ్య ఉండే గ్రూపు తగాదాలు, కోర్టు కేసుల గురించి అందరికీ తెలిసిందేనని.. ఒక వర్గం దగ్గరకు వెళ్లి కావాలని మైకులు పెట్టి, తప్పుడు ఆరో పణలు చేయిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ రిక్రూట్‌మెంట్ సమయంలో క్రీడాకారులందరికీ అధికారులు పూర్తి వెసులుబాటు కల్పించారు. మొదటి స్థానంలో ఉన్న క్రీడాకారుడి సర్టిఫికెట్ తప్పు అయినా, విద్యార్హతలు సరిగా లేకపోయినా లేదా ఆ గేమే నిర్వహించ కపోయినా.. రెండో స్థానంలో ఉన్న అభ్యర్థి నేరుగా ఫిర్యాదుచేసే అవకాశం అధికారిక ఉత్తర్వుల్లోనే ఇచ్చారు. ఆ రోజు ఏ ఒక్కరూ ఫిర్యాదు చేయలేదని, ఇప్పుడు తెరపైకి వచ్చిన అసోసియేషన్లు కూడా నాడు ఎందుకు లేఖలు రాయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు అనుకూల తేదీలు వేయించు కుని, మీడియా ద్వారా బలవంతంగా లేఖలు రాయిస్తూ డ్రామాలు ఆడుతున్నారని రవినాయుడు నిలదీశారు.

### ఏపీపీఎస్సీ పాపాలను కప్పిపుచ్చుకునేందుకే..

గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో సాగిన చీకటి దందాలు, సిట్ నివేదిక ద్వారా బయటకు వస్తున్న పచ్చి నిజాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డీఎస్సీపై కుట్రపూరితంగా కృత్రిమ ఉద్యమాలు సృష్టిస్తున్నారని రవినాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తప్పు జరిగితే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారణ జరిపిస్తుంటే.. ప్రభుత్వం తప్పు ఒప్పుకుందంటూ విష ప్రచారం చేయడం జగన్ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఏపీపీఎస్సీ కుంభకోణంపై సిట్ కోర్టుకు నివేదిక సమర్పించే తేదీలకు, జగన్ ప్రెస్ మీట్లకు స్పష్టమైన లింక్ ఉంది. సిట్ తొలి రిపోర్టు ఇచ్చిన ముందు రోజు డీఎస్సీ కుంభకోణమంటూ మీడియా ముందుకు వచ్చారు. మూడో నివేదిక కోర్టుకు అందుతుందని తెలుసుకుని ఆ వారమంతా నిరసన దీక్షలు, కృత్రిమ ఉద్యమాలు చేయించారు. తాజాగా నాలుగు రోజుల క్రితం సిట్ ఫైనల్ రిపోర్టు కోర్టుకు సమర్పించగానే.. తమ సొంత మీడియా చెబితే నమ్మరని, ఇతర ఛానళ్ల ద్వారా పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై నాలుగు రోజుల పాటు విష ప్రచారం చేయించారు. ఏపీపీఎస్సీ స్కామ్ బయటకు రాకుండా పక్కదారి పట్టించేందుకే ఈ డ్రామాలన్నీ ఆడుతున్నారు. తన ఐదేళ్ల పాలనలో ఉద్యోగాలివ్వని జగన్, ఇప్పుడు వేలాది



ఉద్యోగాలు వస్తుంటే నిరుద్యోగుల గొంతులు కోయాలని చూస్తున్నారు. డీఎస్సీలో ఏ ఒక్క బాధితుడూ రోడ్డు పైకి రాలేదు.అభ్యర్థులకు హారిజాంటల్ రిజర్వేషన్ అంటే ఏంటో, వర్టికల్ రిజ ర్వేషన్ అంటే ఏంటో పూర్తి అవగాహన ఉంది.జగన్ ఆడుతున్న 'జగన్నాటకాలు' నిరుద్యోగులు స్పష్టంగా గమనిస్తున్నా రు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి నారా లోకేష్ ప్రతి ఏటా క్రమం తప్పకుండా డీఎస్సీ నోటి ఫికేషన్ విడుదల చేసి తీరుతారు. అభ్యర్థులెవరూ ఈ విష ప్రచారాలను పట్టించుకోకుండా పరీక్షలకు సిద్ధం కావాలి. జగన్ హయాంలో ఏపీపీఎస్సీ లో జరిగిన కుంభకోణంపై సిట్ విస్తుపోయే నిజాలు బయటపెట్టింది. పరీక్ష పత్రాలను నిపుణులతో కాకుండా ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, వంట మను షులు, ఆటో డ్రైవర్లతో మూల్యాంకనం చేయించారు. ఏ పెన్నులు వాడారు, ఏ మార్కర్లు ఉపయోగించారనే ఆధారాల తో సహా సిట్ సేకరించింది. సీసీ కెమెరాలు లేని హాయ్‌లాండ్ రిసార్ట్‌లో ఏకంగా 84 రోజుల పాటు ఓఎంఆర్ షీట్లను ఉంచారు. అసలైన ఓఎంఆర్ షీట్లను అక్కడేపారేసి, ప్రైవేట్ ఓఎంఆర్ స్ట్రిప్పులను లోపలికి తీసుకొచ్చి ఫలితాల ను తారుమారు చేశారు. ఇంతటి ఘోరమైన కుంభకోణం కోర్టు ముందు బట్టబయలు కావడంతో, దాని నుంచి తప్పించుకోవడానికే నిస్సిగ్గుగా డీఎస్సీపై బురదజల్లుతున్నారని, ఇలాంటి దొంగ నాటకాలను ప్రజలు, నిరుద్యోగులు తగిన విధంగా తిప్పికొడతారని రవి నాయుడు హెచ్చరించారు.

# గ్రూప్ -1 స్కామ్‌పై జగన్ నోరు విప్పాలి

- ఏపీపీఎస్సీ నియామకాల్లో మహాకుంభకోణం, నిగ్గుతేల్చిన సిట్ నివేదిక
- స్కామ్ సూత్రధారి జగన్, తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లోనే పోస్టుల అమ్మకాలు
- పారదర్శక డీఎస్సీపై పదేపదే పసలేని ఆరోపణలు
- కోర్టు మొట్టికాయలు వేస్తున్నా ఆగని దుష్ప్రచారం
- గ్రూప్ -1 అక్రమాలు బట్టబయలైనా మౌనం
- ఏపీపీఎస్సీ అవినీతికి జగన్ సమాధానం చెప్పాల్సిందే
- తప్పుచేసిన వారికి సంకెళ్లు తప్పవు
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్



అమరావతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గంటల తరబడి ప్రెస్ మీట్లు పెట్టి అవే అబద్ధాలు, అవే పాత ప్రశ్నలు మళ్లీ మళ్లీ మాట్లాడటం ఒక అలవాటుగా మార్చుకున్నారని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ ప్రక్రియ పై ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు లైవ్ ప్రెస్ మీట్ల ద్వారా అన్ని వివరాలతో ఇప్పటికే స్పష్టమైన సమాధానాలు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. డీఎస్సీ నియామకాలపై దాఖలైన 335పిటిషన్లను న్యాయ స్థానం ఇప్పటికే కొట్టివేసింది.వైఎస్సార్సీపీ నాయకులు దురుద్దేశంతో వేసిన 6 ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను కూడా కోర్టు తిరస్కరించింది. జగన్ లేవనెత్తిన ప్రతి ఆరోపణకు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ పాయింట్ బై పాయింట్ తిరుగులేని సమాధానాలు ఇచ్చారు. ప్రభుత్వ సమాధానాలు నచ్చకపోతే కోర్టులో 336వ పిటిషన్ వేసుకోవచ్చని, సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ తీర్పులు సరిపోకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లవచ్చని, కానీ అర్థం లేని ఆరోపణలతో బురదజల్ల వద్దని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1నియామకాల్లో భారీగా అక్రమాలు జరిగాయని సిట్ నివేదికలు, కోర్టు ఆదేశాలు స్పష్టం చేస్తున్నా జగన్ మోహన్ రెడ్డి నోరు మెదపకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. 169 గ్రూప్-1 ఉద్యోగాల నియామకాల్లో జరిగిన అవకతవకలు, రెండు మూడుసార్లు చేపట్టిన అనుమానాస్పద డిజిటల్ వాల్యుయేషన్లపై కోర్టుమొట్టికాయలు వేసినా ఎందుకు మాట్లాడరు? హైకోర్టు నియమించిన సిట్ పూర్తిస్థాయి విచారణ జరిపి అక్రమాలు నిజమేనని నివేదిక ఇచ్చిన ప్పటికీ జగన్ ఎందుకు తప్పించుకుంటున్నారు? డీఎస్సీపై ఆధారాల్లేని ప్రశ్నలు వేసే జగన్, తన హయాంలో నిరుద్యోగుల భవితవ్యాన్ని నాశనం చేసిన ఏపీపీఎస్సీ కుంభకోణంపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యతలేదా? ఈఅక్రమాల్లో సొంతవాటా, ప్రమేయం లేకపోతే ఈ 'క్రిమినల్ మౌనం' దేనికి సంకేతం?తనకు అనుకూలమైన కొద్దిమంది మీడియా ప్రతినిధులను మాత్రమే కూర్చోబెట్టుకుని ఏకపక్షంగా మాట్లాడటం కాదని, దమ్ముంటే ఏపీపీఎస్సీ అక్రమా లపై మీడియా ముందు బహిరంగంగా మాట్లాడాలని విజయ్ కుమార్ సవాల్ విసిరారు.రాష్ట్ర ప్రజలు, నిరు ద్యోగ యువత జగన్ డ్రామాలను నిశితంగా గమని స్తున్నారని, అవినీతికి సమాధానం చెప్పి తీరాల్సిం దేనని ఆయన స్పష్టం చేశారు.

## జగన్ మౌనం పూర్తి అంగీకారమే

గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలు చారిత్రాత్మ క కుంభకోణమని సిట్, సీఐడీ, ఫోరెన్సిక్ రిపోర్టులు స్పష్టంగా తేల్చాయి. ఇంత పెద్ద ఎత్తున ఆధారాలు బట్టబయలైనా, ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్‌రెడ్డి నేటికీ నోరు మెదపక పోవడం సిగ్గు చేటు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన మాజీ ముఖ్యమంత్రి ఈకుంభకోణంపై ఎందుకు సమాధానం చెప్పడం లేదు? నాడు ఛైర్మన్‌గా ఉన్న ఉదయ్ భాస్కర్ కు కనీసం అటెండర్‌ను కూడా ఇవ్వకుండా, ఆయన పేషీకి తాళాలు వేసి అమానవీయంగా వేధించారు. నిబంధనలకు విరుద్ధంగా తమకు అనుకూలమైన అధికారులను, పీఎస్ఆర్ ఆంజనేయులుని, అనంత రం గౌతమ్ సవాంగ్‌ని కమిషన్‌లో కూర్చోబెట్టి గ్రూప్ -1 ప్రక్రియ మొత్తాన్ని తమ గుప్పిట్లోకి తీసుకున్నారు. జగన్‌రెడ్డి స్వీయ పర్యవేక్షణలోనే ఈ వ్యవహారమంతా నడిచిందని విజయ్ కుమార్ ఆరోపించారు.

డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీలుగా నియమితులై.. భవిష్యత్తులో ఐఏఎస్ అధికారులుగా రాష్ట్ర పరిపాలనా విభాగాలను నడిపించాల్సిన 169 మంది గ్రూప్-1 అధికారుల పోస్టుల్లో అర్హులను కాదని, తమ ఫ్యాక్షన్ రాజకీయాలకు కొమ్ముకాసే సొంత మనుషులను చొప్పించేందుకు జగన్‌రెడ్డి భారీ కుట్రపన్నారు. అత్యు న్నత పోస్టుల్లో మెరిట్ విద్యార్థులను తొక్కిపెట్టి, తమ సొంతమనుషులను దొడ్డిదారిన కూర్చోబెట్టే ప్రయత్నం చేశారు. కష్టపడి రాత్రింబవళ్లు చదివిన పేద, మధ్య తరగతి నిరుద్యోగ యువత భవిష్యత్తును చిదిమేశారు. నిరుద్యోగులైన 3-4లక్షల మంది అభ్యర్థుల భవిష్య త్తును బలితీసుకున్నారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదే శాలు, సిట్ నివేదికలను పరిశీలిస్తే కుంభ కోణం ఎంత పక్కాగా జరిగిందో అర్థమవుతోంది. నాటి హయాంలో నియమితులైన గ్రూప్-1 అధికారులను వెంటనే కీలక బాధ్యతల నుంచి తప్పించి, అప్రాధాన్య (నాన్-ఫోకల్) పోస్టులకు బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశించడమే జగన్ సర్కార్ అవినీతికి నిలువెత్తు నిద ర్శనం.ప్రస్తుత కూటమి ప్రభుత్వం పారదర్శకంగా చేప డుతున్న డీఎస్సీపై కోర్టు 335 పిటిషన్లను, 6 ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను కొట్టివేసినా వైకాపా నాయ కులు గంటల తరబడి ప్రెస్ మీట్లు పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే ధైర్యంగా నిలబడుతున్నాం. మరి జగన్ రెడ్డి గానీ, బొత్స సత్యనారాయణ, పేర్ని నాని వంటి వైకాపా నేతలు గానీ ఇప్పటివరకు ఏపీపీఎస్సీ స్కామ్ తో వారికేమీ సంబంధం లేదు అని ఒక్క మాటైనా ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఏపీపీఎస్సీ వ్యవహా రంలో జగన్‌రెడ్డితోపాటు ఆయన నియమించిన అధి కారుల పాత్ర ఏమిటో ప్రజలకు స్పష్టంచేయాలి. సంబంధం ఉందా లేదా? బాధ్యత ఎవరిది? అనే సూటి ప్రశ్నకు బదులి వ్వకుండా జగన్‌రెడ్డి పూర్తిగా మౌనం దాల్చారంటే,స్కామ్ జరిగిందని ఆయన పూర్తి గా ఒప్పుకున్నట్లే. ప్రజాస్వామ్యంలో పారదర్శకత లేని, సమాధానం చెప్పే దమ్ములేని నాయకులు రాజకీయా ల్లో కొనసాగే అర్హతను కోల్పోతారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకున్న జగన్ మోహన్‌రెడ్డి, ఏపీపీఎస్సీ అక్రమాలపై ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే..

డీఎస్సీ గురించి మాట్లాడటానికి పుంఖానుపుంకా లుగా మాటలు వచ్చే జగన్‌మోహన్‌రెడ్డికి, ఏపీపీఎస్సీ గ్రూప్-1 మహా కుంభకోణంపై హైకోర్టు మొట్టికాయ లు వేస్తున్నా నోట్లో నుంచి ఒక్క మాట కూడా బయ టకు రాకపోవడం సిగ్గుచేటు. హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇవ్వడమే కాకుండా, డివిజన్ బెంచ్ సైతం అక్ర మంగా నియమితులైన వారిని తుది తీర్పు వచ్చేదాకా పక్కన పెట్టాలని ఆదేశించింది. అప్పుడు సీఎంగా ఉన్న జగన్‌రెడ్డిదే ఈ పాపానికి పూర్తి నైతిక బాధ్యత. బంతి ఇప్పుడు నేరుగా తాడేపల్లి ప్యాలెస్‌కే చేరింది.. దీనికి సమాధానం చెప్పి తీరాల్సిందే. ఏపీపీఎస్సీ నియమ నిబంధనలకు పాతరవేసి, ఎలాంటి ఓపెన్ టెండర్లు పిలవకుండా 'కామ్‌సైన్','ట్రూ గ్రేడర్' వంటి ప్రైవేట్ సంస్థలకు డిజిటల్ వాల్యుయేషన్ కాంట్రాక్టు లను ఎలా కట్టబెట్టారు? నాటి ఏపీపీఎస్సీ సెక్రటరీ పీఎస్సార్ ఆంజనేయులు తన కాలేజీ స్నేహితుల కంపెనీలకే నిబంధనలకు విరుద్ధంగా దోచిపెడుతుంటే జగన్ ప్రభుత్వం ఎందుకు కళ్ళు మూసుకుంది? కోర్టుల్లో కేసులు పడినా ఆసంస్థలపై చర్యలు ఎందుకు తీసుకోలేదు? ఈ చీకటి ఒప్పందంలో తాడేపల్లి ప్యాలెస్‌కు ముట్టిన వాటా ఎంత? 2014-19 టీడీపీ హయాంలో యూనివర్సిటీల్లోని విద్యావేత్తలైన సీని యర్ ప్రొఫెసర్లను సభ్యులుగా నియమించి ఏపీపీఎస్సీ గౌరవాన్ని కాపాడాం. కానీ జగన్‌రెడ్డి మాత్రం ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లను, సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీ సర్లను తీసుకొచ్చి కమిషన్‌లో కూర్చోబెట్టారు. ఉన్నత విద్యా ప్రమాణాలు, విషయ పరిజ్ఞానం ఉండాల్సిన రాజ్యాంగబద్ధ కమిషన్‌ను తమ గుప్పిట్లో పెట్టుకునేం దుకు అర్హతలేని వ్యక్తులను ఎందుకు నియమించారు? లక్షలాది మంది నిరుద్యోగ యువత రక్తం తాగుతూ, వారి జీవితాలను ఫ్యాక్షన్ రాజకీయాల్లో బలిపీఠం ఎక్కించిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే. తెరవెనుక దాక్కుంటే ఈ పాపాలు సమసిపోవు, నిజాలు నిప్పులా బయటకు వస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు, ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి బదులిచ్చి తీరాలని విజయ్ కుమార్ నిలదీశారు.

## రాజ్యాంగబద్ధ దోపిడీకి జగన్‌దే బాధ్యత

ఏపీపీఎస్సీ కార్యాలయంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రంగా ఉండాల్సిన గ్రూప్-1 ఆన్సర్ షీట్లను బయ టకు తెచ్చి,హాయ్‌లాండ్ రిసార్ట్‌లో ఏకంగా 84రోజుల పాటు ఉంచి యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడటం చరిత్రలోనే అతిపెద్ద పరిపాలనా నేరం. పదో తరగతి పరీక్షపత్రాలను కూడా అత్యంత భద్రంగా ఉంచుతారే, అలాంటిది రాష్ట్ర భవిష్యత్తును నడిపించే అత్యున్నత అధికారులను నియమించే గ్రూప్-1 పేపర్లను ప్రైవేట్ రిసార్టుకు తరలించి మార్కులు వేయడం, వైట్నర్లు పూయడం ఏమిటి? ఈ రాజ్యాంగబద్ధ దోపిడీకి నాటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిదే పూర్తి బాధ్యత. ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ ఆన్సర్ షీట్లను హాయ్‌లాండ్ రిసా ర్టుకు తరలించి 84రోజులపాటు క్యాంప్ నడిపారు. ఏపీపీఎస్సీ ప్యానెల్‌లో 452 మంది అనుభవజ్ఞులైన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు అందుబాటులో ఉంటే.. వాళ్ళందరినీ పక్కనపెట్టి రిసార్టులలో రహస్యంగా పేపర్లు దిద్దించారు. వంటవాళ్ళు, డేటా ఎంట్రీ ఆపరే టర్లు, ఎలక్ట్రీషియన్లు, గృహిణులు, డ్రైవర్ల చేత పేపర్లు మూల్యాంకనం చేయించి సంతకాలు పెట్టించడం చరిత్రలోనే ఎక్కడా జరగని ఘోరం. అక్కడ బసచేసిన వారి ఫుడ్ బిల్లులు, సెక్యూరిటీ బిల్లులు ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించి పరీక్షల పవిత్రతను పూర్తిగా మంటగలిపారు. జగన్‌రెడ్డి నుంచి గ్రీన్ సిగ్నల్ రాకుం డా ఇంతటి ఘోరం సాధ్యమా? నాటి ఏపీపీఎస్సీ సభ్యులు ఇంత దారుణం జరుగుతుంటే ఏం గాడిదలు కాస్తున్నారు? వైకాపా రాజకీయ అనుయాయులను తెచ్చి బోర్డులో కూర్చోబెడితే, వాళ్లు కనీస నైతిక విలు వలు లేకుండా కళ్లు మూసుకుని కుట్రకు సహకరిం చారు. సిట్ ఫోరెన్సిక్ రిపోర్టులోని నిజాలువింటే ఒళ్లు గగుర్పొడుస్తోంది. 736 మంది మెయిన్స్ అభ్యర్థుల రికార్డుల్లో ఏకంగా 97.55% ఆన్సర్ షీట్లలో వైట్నర్లు, లిక్విడ్లు పూసి మార్పులు చేశారు. 48,442 నకిలీ ఓఎంఆర్ షీట్లను ముద్రించి అసలైనమెరిట్ విద్యార్థుల జీవితాలను నాశనం చేశారు. ఇది పొరపాటున జరి గింది కాదు, పక్కా ప్రణాళికతో చేసిన ట్యాంపరింగ్. పోలీస్ ఉన్నతాధికారులుగా, డీజీపీ స్థాయి గౌరవప్రద మైన స్థానాల్లో పనిచేసిన వ్యక్తులు ఇలాంటి దిగజారు డు కుట్రల్లో భాగస్వామ్యంకావడం సిగ్గుచేటు. కోర్టుల ముందు అబద్ధాలు చెబుతూ అసలైన దోషులను కాపాడే ప్రయత్నం చేశారు. హాయ్‌లాండ్‌లో అసలు పేపర్లే దిద్దలేదని హైకోర్టుకు నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పారు. డీజీపీగా పనిచేసిన వ్యక్తి కోర్టును తప్పుదోవ పట్టించడం దారుణం. కూటమి ప్రభుత్వం రాగానే పాపాలు పండుతాయని, జైలుకు వెళ్లాల్సి వస్తుందన్న భయంతో ఇంకా మూడేళ్ల పదవీకాలం మిగిలి ఉండ గానే ఛైర్మన్ పదవికి రాజీనామా చేసి పారిపోయారు. ఇలాంటి వ్యక్తిని నియమించినందుకు జగన్‌రెడ్డి బాధ్యత వహించరా? ఈ మహా కుంభకోణానికి జగన్ మోహన్ రెడ్డి పూర్తి నైతిక బాధ్యత వహించాలి. తప్పు చేసిన ప్రతి ఒక్కరూ చేసిన పాపాలకు సంకెళ్లు వేయించుకుని జైలుకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## దృష్టి మళ్లించేందుకే దొంగ ఏడుపులు

పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎంతో కష్టపడి చదివిరాసిన గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలకు పాల్పడి, లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను నాశనం చేసిన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డిది. 2018లో తెలుగు దేశం ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ప్రిలిమ్స్ నిర్వహి స్తే, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి దాన్ని తనకు దొరికిన అదృష్టంగా భావించి ఇష్టారాజ్యంగా అక్రమ వాల్యుయేషన్లు చేయించారు. కూటమి ప్రభు త్వం పారదర్శకంగా చేపడుతున్న మెగా డీఎస్సీపై వైసీపీ వాళ్లు వేసిన 335 పిటిషన్లను హైకోర్టు కొట్టి వేసింది. నెల్లూరు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంతో సహా 6 పిల్స్‌ను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని బెంచ్ కొట్టివేసింది. హైకోర్టు వందల సార్లు డీఎస్సీలో ఎలాంటి అవక తవకలు లేవని స్పష్టం చేసినా, మాజీ సీఎంగా కోర్టు లన్నా, న్యాయవ్యవస్థలన్నా కనీస గౌరవం లేకుండా మళ్లీ మళ్లీ ప్రెస్ మీట్లు పెట్టి అబద్ధాలు మాట్లాడటం ఏమిటి? 14 ఏళ్లుగా బెయిల్ మీద ఉన్న వ్యక్తికి కోర్టుల గౌరవం ఏం తెలుస్తుంది? సిట్ ఫోరె న్సిక్ పూర్తిస్థాయి నివేదికతో వైకాపా ప్రభుత్వఅవినీతి, ఏపీపీఎస్సీ పాపాలు కోట్ల రూపాయల ఆధా రాలతో బట్టబయలయ్యాయి. ఈగ్రూప్-1 మహా కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఉలిక్కిపడి ప్రెస్ మీట్లు పెడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మెగా డీఎస్సీపై తప్పుడు కూతలు కూస్తున్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వ లేదు, ఒక్క టీచర్ ఉద్యోగమైనా భర్తీ చేయలేదు. ఒక్క పోస్టు కూడా ఇవ్వని అసమర్థ పాలకులు.. కూటమి ప్రభుత్వం రాగానే 16,300ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేస్తే చూసి ఓర్వలేక పోతున్నారు. ఎక్కడో ఒకరిద్దరు చేసే తప్పులను పట్టు కుని, మెరిట్‌తో ఎంపికైన వేలాది మంది కష్టాన్ని అవ మానిస్తూ స్కామ్ అని ప్రచారం చేయడానికి జగన్ రెడ్డికి అసలునైతికత ఉందా?అధికారంలో ఉన్నప్పుడు విలాసాలుచేసి, నిరుద్యోగ యువత పొట్టకొట్టిన జగన్ రెడ్డి, ఆయన ముఠాచేసిన పాపాలు సిట్ విచారణతో పూర్తిగా బయటకు వచ్చాయి. డీఎస్సీపై బురదజల్లి తప్పించుకోవాలని చూస్తే రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగులు క్షమించరు. తక్షణమే ఏపీపీఎస్సీ మెగా స్కామ్‌పై జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ముక్కు నేలకు రాసి సమాధానం చెప్పాలని విజయ్ కుమార్ సవాల్ విసిరారు.

## మౌనం ఎందుకు?

రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెగా కుంభకోణంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ మాట్లాడేవరకు ఈ అంశాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ మహా కుంభకోణంలో స్వయంగా భాగస్వామి అయి నందువల్లే జగన్ స్పందించడం లేదా? అవకతవకల్లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయుల కుమారుడి పెళ్లి వేడుకలకు హాజరై కౌగిలించుకున్న జగన్‌కు వారిపై వచ్చిన అవినీతిపై మాట్లాడే నైతిక బాధ్యత లేదా? తాను నియమించిన అధికారులే నాలుగు లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తును నాశనం చేసినప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా? వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదు. కానీ అధికారుల తో కుమ్మక్కై గ్రూప్-1 పోస్టుల కోసం 'రేట్ కార్డు' పెట్టి అమ్మేసుకున్నారు. ఇందులో తన వాటా ఎంత అనేది జగన్ సమాధానం చెప్పాలి. నిరుద్యోగులను మోసగించిన ఏ రాజకీయ పెద్దనైనా కోర్టు బోనులో నిలబెట్టడం ఖాయం. డీఎస్సీ అంశంపై ప్రభుత్వంపై నిరంతరం బురదజల్లే జగన్, కోర్టు స్వయంగా తప్పు పట్టిన ఏపీపీఎస్సీ మెగాస్కామ్‌పై ఎందుకు మాట్లాడ రు? ఇది రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. జగన్‌మోహన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఏపీపీఎస్సీపై 'సిట్' నివేదిక పై సమాధానం చెప్పాలి. లేదంటే ఈ మొత్తం స్కామ్ 'జగన్ కోసం, జగన్ చేత, జగన్ పర్యవేక్షణలోనే' జరి గిందని భావించాల్సి వస్తుంది. ఇకపై ఈ కుంభకోణా నికి జగనే ప్రధాన సూత్రధారిగా భావించి పోరాటం ఉధృతం చేస్తామని విజయ్‌కుమార్ హెచ్చరించారు.

# ప్రజారోగ్యమే ప్రగతికి పునాది

## ఆరోగ్య రంగంలో రెండేళ్ల అభివృద్ధి ప్రస్థానం



| అంశం | చంద్రబాబునాయుడి హయాంలో | జగన్మోహన్‌రెడ్డి హయాంలో |
|---|---|---|
| ఆరోగ్యశ్రీ | ఎ. రెండేళ్లలో రూ.7,500 కోట్లు ఖర్చు<br>బి. సగటున ఏడాదికి రూ.2,315 కోట్లు<br>సీ. 3,257 రకాల రోగాలకు చికిత్స<br>డీ. లబ్ధిదారుల సంఖ్య సగటు 14 లక్షలు | ఎ. ఐదేళ్లలో రూ.9,000 కోట్లు<br>బి. ఏడాదికి రూ.1,800 కోట్లు<br>సీ. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,500 కోట్లు బకాయిలు<br>డీ. లబ్ధిదారుల సంఖ్య సగటు 8 లక్షలు |
| సీఎంఆర్ఎఫ్ | రెండేళ్లలో రూ.1,700 కోట్లు | ఎ.ఐదేళ్లలో రూ.897 కోట్లు<br>బి. రూ.200 కోట్లు పెండింగ్ బిల్లులు |
| ప్రభుత్వ మెడికల్ కాలేజీలు | పీపీపీ విధానంలో 17 కాలేజీలు నిర్మాణం | ఏ. రూ.1,451 కోట్లతో 14 శాతం మాత్రమే పూర్తి.<br>బి. కేంద్రం నిధులు పక్కదారి |
| 108, 104 సేవలు | 95 శాతం కేసుల్లో సకాలంలో అత్యవసర సేవలు | ఏ. 34 శాతం కేసులకే అత్యవసర సేవలు<br>బి. అరబిందో కంపెనీకి రూ.775 కోట్లు దోచిపెట్టారు. |
| వైద్య ఆరోగ్య శాఖ బడ్జెట్ కేటాయింపులు | ఏడాదికి సరాసరిగా రూ.18,047.1 కోట్లు | ఏడాదికి సరాసరిన రూ.14,373 కోట్లు |
| తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం | పునరుద్ధరణ, కొత్తగా మరో 300 వాహనాల పొడిగింపు | నిర్వీర్యం |
| వైద్య సామాగ్రి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు | రూ.550 కోట్లు చెల్లింపులు | రూ.900 కోట్లు పెండింగ్ బకాయిలు |
| యూనివర్సిటీ పేరు మార్పు | ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు పునరుద్ధరణ | ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పు |
| ప్రమాద బీమా కవరేజీ | ప్రతి కుటుంబానికి గరిష్ఠంగా రూ.25 లక్షలు | ప్రతి కుటుంబానికి గరిష్ఠంగా రూ.10 లక్షలు |
| హెల్త్ కేరింగ్ | సంజీవని, యూనివర్సల్ హెల్త్ కేర్, డిజిటల్ హెల్త్ కార్డులు, హెల్త్ కవరేజ్ రూ.25 లక్షలు | అలాంటి వ్యవస్థే లేదు. |
| ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు | డాక్టర్లు హాజరు 83.75 శాతం (28.03 శాతం పెరుగుదల) | డాక్టర్లు హాజరు 55.62 శాతం |
| వ్యాధి నిర్ధారణ పరీక్షలు | ఏ. శస్త్ర చికిత్సలో 37.88 శాతం<br>బి. నిర్ధారణ పరీక్షల్లో 56.14 శాతం పురోగతి | అంతంత మాత్రమే |
| నియామకాలు | 12 వేల నియామకాలు, 25 వేలకు పైగా బదిలీలు | నియామకాలు అంతంత మాత్రమే, బదిలీలు రాజకీయ జోక్యం |
| మందులు సరఫరా | గిరిజన ప్రాంతాల్లో డ్రోన్స్ ద్వారా మందులు సరఫరా | టీడీపీ ప్రభుత్వంలో ఉన్న డ్రోన్స్ ద్వారా మందుల పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం |
| ఫీడర్ అంబులెన్స్ | ఫీడర్ అంబులెన్స్ ద్వారా గిరిజనులకు వైద్యం | ఫీడర్ అంబులెన్స్ వ్యవస్థ రద్దు |
| బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ | 98 శాతం బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీ | కేంద్ర ప్రాయోజిత పథకాలు పక్కదారి |

కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

**నీలం నాయుడు, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య కొలమానంగా కొలిచే వైద్య, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కొత్త ఊపిరి పోసింది. ఎన్టీఆర్ ఆరోగ్య సేవా నుంచి సంజీవని వరకు అనేక విప్లవాత్మకమైన పథకాలకు జీవం పోసి పేదలకు వైద్యం చేరువ చేస్తోంది. జగన్మోహన్‌రెడ్డి ఏకధోరణి నిర్ణయాలతో మంచం పట్టిన ఆరోగ్యశ్రీ రంగానికి చంద్రబాబు నాయుడు తిరిగి ప్రాణం పోశారు. ఈ పథకానికి ఈ రెండేళ్లలో సుమారు రూ.7వేల కోట్లకు పైగా ఖర్చు చేసి పేదల పక్షపాతిగా నిలిచారు. గత ప్రభుత్వంలో తుప్పుపట్టిన 104, 108 వాహనాలను తిరిగి రోడ్లపైకి తీసుకొచ్చి సంచార వైద్యం పేదలకు చేరువ చేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకొచ్చి రూ.25వేల వరకు ఉచిత వైద్యం అందించడంతోపాటు సీఎంఆర్ఎఫ్ కింద ఈ రెండేళ్లలో రూ.1,700కోట్ల వరకు ఖర్చుచేసి పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచింది. సుమారు 2.80 కోట్లమందికి అసంక్రమిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు (ఎన్‌సీడీ) చేసి వారికి వైద్యుల ద్వారా సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు మరో మెట్టు పైకి ఎక్కి సంజీవని ప్రాజెక్టు ద్వారా ఏఐ ఆధారిత టెలిమెడిసిన్ సేవలను అందించడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

### ఎన్టీఆర్ ఆరోగ్య సేవా:

పేదల ఆరోగ్యానికి భరోసాగా ఉన్న ఎన్టీఆర్ ఆరోగ్య సేవా పథకాన్ని కూటమి ప్రభుత్వం గాడిన పెట్టింది. నెట్‌వర్క్ ఆసుపత్రులకు జగన్‌రెడ్డి విడిచిపెట్టిన రూ.2,700 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించి.. అదనంగా మరో రూ.5,000 కోట్లు ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి ఖర్చు చేసింది. పేదలకు ఈ పథకంపై విశ్వసనీయత పెంచి లబ్ధిదారుల సంఖ్యను 8 లక్షల నుంచి 14 లక్షలకు తీసుకొచ్చింది. గతంతో చూస్తే 60 శాతం అధికంగా పేదలు ఈ పథకం వినియోగించుకుంటున్నారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య ఆరోగ్య రంగానికి రూ.19,306 కోట్లు కేటాయింపులు చేయగా.. ఎన్టీఆర్ వైద్య సేవా పథకానికి రూ.4,000 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించింది.

### సంజీవని ప్రాజెక్టు:

పేదలకు ఏఐ ఆధారిత వైద్య సేవలు అందించడానికి కుప్పం, చిత్తూరు, అల్లూరి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే ప్రారంభించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి రోగికి సరైన వైద్యం, సూచనలు ఇవ్వనున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్నవారికి టెలిమెడిసిన్ సేవలతోపాటు క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందిస్తున్నారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొచ్చి బీపీఎల్ కుటుంబాలకు ఏడాదికి రూ.25 లక్షలు, ఏపీఎల్ కుటుంబాలకు రూ.2.5 లక్షల క్యాష్‌లెస్ వైద్యం అందిస్తోంది. 904 మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఇంటివద్దే 40 నుంచి 74 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. గర్భిణులకు ఇబ్బందులు రాకుండా టెలీకన్సల్టేషన్ సేవలను ప్రభుత్వం అందిస్తోంది. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 300 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి ప్రణాళిక చేస్తోంది.

### డోలి మోతలకు విముక్తి:

గిరిజనులకు డోలీ అవస్థలు తప్పించేందుకు కంటైనర్ ఆసుపత్రులను ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన గర్భిణులకు సంరక్షణ వసతి గృహాలు, పోషకాహారం కోసం ఫుడ్ బాస్కెట్ వంటి పథకాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. 104, 108 వాహనాలను ఒకే సర్వీస్ ప్రొవైడర్ కిందకు తెస్తూ రూ.60 కోట్లతో 190 కొత్త అంబులెన్సులను ప్రవేశపెట్టారు. 108 సిబ్బందికి రూ.4,000 అదనపు జీతం పెంచి వారికి అండగా నిలిచింది. కొత్తగా 58 మహా ప్రస్థానం వాహనాలు కూడా తీసుకొచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సుమారు 1,800 జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేసి 50 శాతం రాయితీ అందించడం జరిగింది. జాతీయ ఆరోగ్య మిషన్ కోసం రాష్ట్ర వాటా కింద రూ.1,468 కోట్లు చెల్లించడం జరిగింది.

### మెడికల్ కాలేజీలపై జగన్నాటకం:

మెడికల్ కాలేజీలపై నానా యాగీ చేసిన జగన్.. ఐదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో కేవలం 14 శాతం (రూ.1,450 కోట్లు) మాత్రమే ఖర్చు చేశారు. మెడికల్ కాలేజీల పేరుతో రూ.6,000 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులు, నాబార్డు రుణాలు పక్కదారి పట్టించారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా జీవో నెం.107, 108లను తీసుకొచ్చి 50 శాతం మెడికల్ సీట్లను ప్రైవేట్‌పరం చేశారు. నేడు 17 మెడికల్ కాలేజీలు నిర్మించడానికి కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని తీసుకొస్తే కాంట్రాక్టర్లను బెదిరించి మరోసారి ఈ రంగానికి తీరని అన్యాయం చేస్తున్నారు.



### జగన్ పాలనలో వికటించిన వైద్య రంగం:

జగన్ హయాంలో మన రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభంతోపాటు ఆరోగ్య సంక్షోభం కూడా తలెత్తింది. వైద్య పరికరాల సరఫరాకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో ఏకంగా ఏఐఎంఈడీ రెడ్ నోటీస్ ఇచ్చింది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మన రాష్ట్రంలో లక్ష కరోనా కేసులు నమోదైనట్టు కేంద్ర సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ రిపోర్టు వెల్లడించింది. 104, 108 సేవలను అరబిందో కంపెనీకి దోచిపెట్టి రూ.775 కోట్లు కొల్లగొట్టారు. జగన్ ప్రభుత్వంలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు. జగన్ రాజకీయ పరాకాష్టకు ప్రతీకగా ఎన్టీఆర్ వైద్య యూనివర్సిటీ పేరును మార్చారు. జే బ్రాండ్ మద్యంతో కిడ్నీ, లివర్ లాంటి జబ్బులతో 30 వేల మంది మరణించగా... లక్షలమంది ఆరోగ్యాలు గుల్ల చేశారు. చివరికి ఆసుపత్రుల్లో సరైన వసతులు, సిబ్బంది లేక సెక్యూరిటీ సిబ్బందితో కొన్నిచోట్ల వైద్యం చేసిన పరిస్థితి దాపురించింది.

## శ్రీకాకుళంలో ఘనంగా టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం

**• శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం 80 ఫీట్ రోడ్డులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు గొండు శంకర్ ఆధ్వర్యంలో 'నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం' విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ స్వయంగా హాజరై, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు రాబోయే రోజుల్లో చేపట్టవలసిన కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. శ్రీకాకుళం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, అలాగే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో, అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా లబ్ధిదారులకు అందజేసే 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్' బాధ్యతలను నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా నెరవేర్చాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి గడపకూ చేరవేసేలా 'డోర్ టు డోర్ కాంపెయిన్'ను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఉద్బోధించారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జీలు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం, నగర, మండల అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల సభ్యులు, ఖూా, దీూా ప్రతినిధులతో పాటు అశేష సంఖ్యలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు, అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందేలా కృషి

**●టీడీపీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వెల్లడి**



నరసన్నపేట (చైతన్యరథం): నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు అందేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడం, అర్హులైన వారిని గుర్తించడం, వారికి అవసరమైన సమాచారం అందించి దరఖాస్తు ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించడం వంటి అంశాలపై మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లతో పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో క్యాడర్ సమావేశం నిర్వహించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి పెన్షన్ పథకంపై పూర్తి సమాచారాన్ని అందించాలని నాయకులకు సూచించారు. అర్హత ఉన్నప్పటికీ సమాచారం లేక దరఖాస్తు చేసుకోలేని వారు ఎవరూ మిగిలిపోకుండా పార్టీ శ్రేణులు బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందేలా కృషి



విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి పాలనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వ్యాఖ్యానించారు. శు క్రవారం 21వ వార్డు పాండురంగాపురం నందు రూ.27.95 లక్షల విలువతో స్వచ్ఛత పార్కులో వాకింగ్ ట్రాక్, పికల్ బాల్ కోర్టు, కాంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, సామాజిక పెన్షన్ల పంపిణీ, ప్రతి ఒక్కరికి తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్నదాత సుఖీభవ తదితర పథకాలు పెద్దఎత్తున అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, జీవీఎంసీ జోనల్ కమిషనర్ శివప్రసాద్, డి.ఈ అప్పలనాయుడు, పీతల అమరేంద్ర పాల్గొన్నారు.

## అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలవాలి : ఎంపీ శ్రీ భరత్



శృంగవరపుకోట (చైతన్యరథం): మండల పరిధిలోని ఆలుగుబిల్లి గ్రామంలో తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. స్థానిక టీడీపీ ఎంపీటీసీ రాయవరపు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సుమారు 3 కిలోమీటర్ల మేర భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ సీనియర్ నాయకులు కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

**ఎన్టీఆర్ ఆశయాలను నేటి తరానికి అందించాలి: ఎంపీ శ్రీ భరత్**

విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ కేవలం ఒక పార్టీ స్థాపించిన నాయకుడే కాదని, యావత్ తెలుగు సమాజానికే దిక్సూచి అని కొనియాడారు. "మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత, పేదలు తమ భూములను కాపాడుకునేలా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుంది. నేటి యువత చరిత్రను, మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. గ్రామంలో ఈ విగ్రహం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలుగా టీడీపీ ప్రజాసేవలో కొనసాగుతూ నేడు అధికారంలో ఉండటానికి ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే కారణమని, లోకేష్ నాయకత్వంలో మరో 30-40 ఏళ్ల పాటు పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**అభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల గెలుపు కీలకం**

స్థానిక సంస్థల ప్రాధాన్యతను ఎంపీ వివరిస్తూ... "ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనా, స్థానిక సంస్థల్లో సహకారం లేకపోతే అభివృద్ధి పనులకు ఆమోదం లభించక ఫైళ్లు నిలిచిపోతున్నాయి. గత రెండేళ్లుగా ఇలాంటి సమస్యల వల్ల బ్రిడ్జిలు, రోడ్ల పనులకు ఆటంకం కలిగింది. ప్రభుత్వం, స్థానిక పాలకమండళ్లు ఒకే కూటమిగా ఉంటేనే అభివృద్ధి పనులను అనుకున్న సమయానికి వేగంగా పూర్తి చేయగలుగుతాం. కేంద్ర ప్రభుత్వం మన?రేగా పథకం స్థానంలో తీసుకొచ్చిన కొత్త మార్గదర్శకాల ప్రకారం నిధులు సమకూరుతాయి. స్థానికంగా అవసరమైన బ్రిడ్జి, కృష్ణాపురం బీటీ రోడ్డు సమస్యలను అధ్యయనం చేసి, తప్పకుండా ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయిస్తాం" అని హామీ ఇచ్చారు. కూటమి విజయం కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికల ద్వారా తగిన గుర్తింపు, గౌరవం దక్కుతాయని చెప్పారు.

**సంక్షేమం, అభివృద్ధి కూటమితోనే సాధ్యం: ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**

తెలుగువారి ఉనికిని దేశ రాజధాని ఢిల్లీలో చాటిచెప్పి, కూడు-గూడు-నీడ వంటి పథకాలతో ప్రజా సంక్షేమానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. తాటిపూడి నుంచి సాగునీటి పాయ ద్వారా ఈ ప్రాంత రైతాంగం సస్యశ్యామలంగా ఉండటానికి గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పనులే కారణమని గుర్తుచేశారు. పాడి, వ్యవసాయ రైతుల రాకపోకలకు అత్యంత కీలకమైన బ్రిడ్జిలను సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తన వంతుగా తొలి ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించి ఎంపీ భరత్ బాబుకు కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పిలుపునిచ్చారు.

## ఆషూర్‌ఖానాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలోని ముస్లిం సోదరుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఆషూర్‌ఖానాల నిర్వహణ, అభివృద్ధి కోసం మంజూరైన ఆర్థిక సహాయాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... పవిత్ర మొహర్రం సందర్భంగా ఆషూర్‌ఖానాల నిర్వహణకు ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముస్లిం సోదరులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. మొహర్రం సంతాప దినాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఆషూర్‌ఖానాల అభివృద్ధి, నిర్వహణకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు హాజీ ముకరం హుస్సేన్, చాంద్ బాషా, రఫీక్ రాజా, సయ్యద్ అప్సరీ, మహబూబ్ ఖాన్, అస్లాం, బషీరుద్దీన్ బాబు, జనసేన బషీర్, బాబా ఖాన్, ఫయాజ్, అహ్మదున్నిసా తదితర ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్... అర్జీలను స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తాం



విజయవాడ (చైతన్యరథం): నగరంలోని మల్లికార్జునపేటలో పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న ఆదేశానుసారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చందన సురేష్ (మామ), ఉమ్మడి చంటి, పైడిమాల సుభాషిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్యం, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు, పార్టీ నాయకులకు మధ్య మరింత సమన్వయం ఏర్పడి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర మురళి, ఈగల సాంబశివరావు, కొప్పుల గంగాధర్ రెడ్డి, పేరం సత్యనారాయణ, నందం భవని ప్రసాద్, నరసింహారావు, గోలి శ్రీను, బోసుబాబు, పిల్ల సుదర్శన్, తుపాకుల రమణమ్మ, పితాని పద్మ, కునుకు కొండయ్య, కలవకొల్లు శ్రీనివాసరావు, కామోజీ కామాక్షి, వల్లభనేని ప్రసన్న లక్ష్మి, మట్టే శ్రీ లక్ష్మి, దుర్గ, మల్లేశ్వరి, కొట్టేటి సరిత, ప్రియా, భార్గవి, సూరబత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# స్థానిక సంస్థల ఎన్నికల వేళ పనితీరు, విధేయతలే ప్రామాణికం

**● వైసీపీ ఎత్తుగడలను చిత్తుచేయాలి : శ్రేణులకు ఎమ్మెల్యే బడేటి చంటి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పిలుపు**




ఏలూరు (చైతన్యరథం): పనితీరు, విధేయతలే స్థానిక సంస్థల ఎన్నికల వేళ అభ్యర్థుల ఎంపికకు ప్రామాణికాలని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల అబ్జర్వర్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. పొరపచ్చాలు, భేదాభిప్రాయాలను పక్కన పెట్టి కూటమి ఐక్యతా ధర్మాన్ని పాటిస్తూ అందరి అభ్యర్థుల విజయానికి అంకిత భావంతో కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఏలూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ క్లస్టర్, డివిజన్ ఇన్‌ఛార్జులు, ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల అబ్జర్వర్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎలక్షన్ అబ్జర్వర్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ఒకపక్క కూటమి పార్టీలతో సమన్వయాన్ని పాటిస్తూనే మరోపక్క వైసీపీ ఎత్తుగడలను చిత్తుచేయాలని పిలుపునిచ్చారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు దొంగల మాదిరిగా రాష్ట్రాన్ని దోచుకున్న వైసీపీ నాయకులు,,, కేసులు మాఫీ చేసుకునేందుకు, నిస్సిగ్గుగా బయట పెద్ద మనుషులుగా చలామణి అయ్యేందుకు మాత్రమే తిప్పలు పడుతున్నారంటూ దుయ్యబట్టారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో 11 సీట్లతో వారిని ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తరిమి కొట్టిన విధంగానే స్థానిక ఎన్నికల్లోనూ కూటమి వందశాతం గెలవాలని శ్రేణులకు ఆమె దిశానిర్దేశం చేశారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... టీడీపీలో కష్టపడే తత్వం ఉన్న వారితో పాటూ అందరి డేటా తెలుగుదేశం పార్టీ అధిష్టానం వద్ద ఉందని పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి మైత్రి ధర్మాన్ని కాపాడుతూనే గెలుపు ముంగిట ప్రతి అభ్యర్థిని నిలపాల్సిన బాధ్యతను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. విజయం దిశగా పయనించేందుకు అవసరమైన సమన్వయంతో పాటూ భేషజాలకు పోకుండా సహనంగా వ్యవహరించాలంటూ ఆయన గట్టిగానే సూచించారు. రానున్న 2029 సార్వత్రిక ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలే పునాది వంటివని అభిప్రాయపడిన ఎమ్మెల్యే చంటి,,, రిజర్వేషన్లు తేలిన తర్వాత అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఆ సమయంలో సమన్వయంతోనే వ్యవహరించాలంటూ సూచించారు. అదేవిధంగా ప్రజల్ని దోచుకున్న వైసీపీకి ఎక్కడా గెలిచే అవకాశమే లేకుండా చేయాలంటూ ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ ... అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనతరం తెలుగుదేశంపార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఎమ్మెల్యేని కలిసి తమ వ్యక్తిగత, కుటుంబ, గ్రామీణ, పట్టణ మరియు వివిధ ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలకు సంబంధించిన 120 వినతి పత్రాలను ఎమ్మెల్యేకి అందజేశారు. ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే ఓపికగా విని, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు గ్రీవెన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## పార్టీ శ్రేణులు ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి : బొడ్డు వెంకటరమణ చౌదరి




రాజానగరం (చైతన్యరథం): రాజానగరం నియోజకవర్గం పరిధిలోని బూరుగుపూడి గేట్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం రూడా ఛైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి క్యాడర్ మీటింగ్, గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి స్థానికంగా ఉన్న సమస్యలు, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కోరుకొండ మండలానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక ఎన్నికలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని బొడ్డు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోరుకొండ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి... శ్రేణులకు చీఫ్ విప్ జీవీ సూచన



వినుకొండ (చైతన్యరథం): రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ వారి కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశంలో ఆయన పాల్గొని, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు రాబోయే ఎన్నికల దిశానిర్దేశం చేశారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వం నూతన పెన్షన్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని, గ్రామాల్లో, పట్టణ వార్డుల్లో అర్హులైన ప్రతి ఒక్కరి చేత పెన్షన్ దరఖాస్తులు చేయించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు, వినుకొండ పట్టణంలోని ప్రతి వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నాయకులు కార్యకర్తలు దిగ్విజయంగా పూర్తి చేసి విజయవంతం చేసినందుకు చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని టిడిపి శ్రేణులు వార్డు మరియు గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘనవిజయ సాధనకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం మానుకోవాలి

**●ఏపీపీఎస్సీకి - డీఎస్సీకి తేడా తెలియని వారు కూడా నియామకాలపై మాట్లాడటం దారుణం : ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడలోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాక్షి పత్రికలో ప్రచురిస్తున్న వార్తల్లో వాస్తవాలు లేవని, డీఎస్సీ, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వారు కూడా నియామకాలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.స్పోర్ట్స్ కోటా నిబంధనలపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు అధికారులు ఇప్పటికే స్పష్టమైన వివరణ ఇచ్చారని ఎంపీ తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో నిబంధనల ప్రకారం నేరుగా కేటాయింపులు జరుగుతాయని, అభ్యర్థుల ఎంపికలో మెరిట్, సర్టిఫికేట్ వెరిఫికేషన్ వంటి ప్రక్రియలు ఉంటాయని చెప్పారు. స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వారు ఆధారాలు చూపాలని సవాల్ చేశారు.డీఎస్సీని పూర్తి పారదర్శకంగా నిర్వహించి సుమారు 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, వారు ఇప్పటికే విధుల్లో ఉన్నారని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. తొమ్మిది నెలల తర్వాత ఇప్పుడు డీఎస్సీపై వైసీపీ నేతలు చేస్తున్న రాద్ధాంతం వారి రాజకీయ ఉద్దేశాలను స్పష్టం చేస్తోందన్నారు.రామకృష్ణ విషయంలో వైసీపీ అనుకూల మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురించారని, ఆయన ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న విషయం ఇందుకు సజీవ సాక్ష్యమని ఎంపీ తెలిపారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు.

**లోకేష్ సవాల్‌ను స్వీకరించి అసెంబ్లీకి రావాలి**

ఏపీపీఎస్సీలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై విచారణ కొనసాగుతోందని, గ్రూప్-1 అంశంపై కోర్టు ఆదేశాల మేరకు విచారణ జరుగుతోందని ఎంపీ చిన్ని తెలిపారు. త్వరలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే వైసీపీ నేతలు డీఎస్సీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బహిరంగ చర్చకు సిద్ధమని ఇప్పటికే సవాల్ చేశారని, దమ్ముంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆ సవాల్‌ను స్వీకరించి అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ఎంపీ చిన్ని అన్నారు. ప్రజలకు ఉద్యోగాలు, కుటుంబాల్లో ఆనందం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మబోరని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఎంపీ చిన్ని పేర్కొన్నారు.

## పెన్షన్ల నమోదులో లబ్ధిదారుల సమస్యలపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పెషల్ ఫోకస్

**●ఉదయం టీడీపీ నేతలతో... సాయంత్రం అధికారులతో వరుస సమీక్షలు**



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పెన్షన్ల నమోదు కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో శు క్రవారం ఉదయం టీడీపీ నాయకత్వం నుండి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అంశాలపై సమీక్షించిన ఎమ్మెల్యే రాము.. అదే రోజు సాయంత్రం ప్రజావేదిక కార్యాలయంలో మండల పరిషత్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పెన్షన్ల నమోదు, దరఖాస్తుల పరిశీలన సమయంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే రాము అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. క్షేత్రస్థాయిలో ఉత్పన్నమవుతున్న సమస్యలను ఒక్కొక్కటిగా అధికారులతో చర్చించి, సాధారణ సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలసీ పరమైన సమస్యలపై ఇప్పటికే ఉన్నతాధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. ఆయా సమస్యలకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో తలెత్తుతున్న సమస్యలను ఎమ్మెల్యే రాము ప్రస్తావించారు. అలాగే రేషన్ కార్డుల్లో మరణించిన వారి పేర్లు ఇంకా తొలగించకపోవడం వల్ల పెన్షన్ దరఖాస్తుల సమయంలో ఇబ్బందులు వస్తున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

పెన్షన్ దరఖాస్తుదారుల నుంచి కుల, ఆదాయ ధ్రువపత్రాలు కోరుతున్న అంశాన్ని కూడా ఎమ్మెల్యే రాము ప్రస్తావించారు. సొంతంగా భూమి లేని వారి ఆధార్ నంబర్లకు ఇతరుల భూమి వివరాలు అనుసంధానం కావడం వల్ల అర్హులైన వారు పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. ఇలాంటి సాంకేతిక, డేటా సంబంధిత సమస్యలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు నష్టం జరగకుండా చూడాలని సూచించారు.

వయోవృద్ధులు, ఒంటరి మహిళల సమస్యలపై కూడా ఎమ్మెల్యే రాము ప్రత్యేకంగా చర్చించారు. పిల్లలు ఉన్నప్పటికీ సుమారు 20 సంవత్సరాల క్రితమే భర్త వదిలివెళ్లిన మహిళలకు ప్రస్తుత నిబంధనల ప్రకారం విడాకుల పత్రాలు లేకపోవడంతో పెన్షన్ పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాంటి సందర్భాల్లో తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించే పంచనామాను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## ప్రతి సమస్యకూ పరిష్కారం... అంచలంచెలుగా ప్రజలకు సేవలు

**• ప్రజలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటున్నాం**

**• ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాము అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక తూర్పు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే నసీర్ స్వయంగా అర్జీలు స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు సంబంధించి పొజిషన్ ఎక్కడ ఉందో ఇప్పటి వరకు చూపించలేదని అర్జీలో పేర్కొన్నారు. సొంతిల్లు లేక ఇబ్బంది పడుతున్నామని, నివాస స్థలాలు కేటాయించాలని కోరారు. రేషన్ కార్డుల్లో పేర్ల మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతీ అర్జీని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్, అర్హులైన ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, అర్జీలపై తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు ప్రజలందరికీ చేరేలా నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

## డోర్ టు డోర్ కార్యక్రమం పూర్తి చేసిన టీడీపీ శ్రేణులకు ప్రత్యేక గుర్తింపు

**• ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత : ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని 100% పూర్తి చేసిన టీడీపీ శ్రేణులతో కలిసి వెలిగొండ ప్రాజెక్టు సందర్శించనున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించి, ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు చిరువ్యాపారులకు జీవనాధారంగా మూడు తోపుడు బండ్లను అందజేశారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల నమోదు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, డివిజన్లలో ఇంటింటికి వెళ్లి అర్హులైన పేదలను గుర్తించి పెన్షన్ దరఖాస్తులు చేసుకునేలా సహాయం అందించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఇటీవల చేపట్టిన "ఇంటింటికి కూటమి ప్రభుత్వం – సంక్షేమ విజయాలు" కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తి చేసిన బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్‌చార్జీలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, పార్టీ అధ్యక్షులు మరియు కార్యకర్తలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజాహితమే ప్రధాన లక్ష్యం... సమస్య మీది, పరిష్కారం మాది

**•కొండపల్లి అభివృద్ధికి రూ.96 కోట్లు : ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**



కొండపల్లి (చైతన్యరథం): ప్రజాహితమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారు కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను క్షుణ్ణంగా విన్నారు. హౌసింగ్, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి రూ.1కోటి నిధులను కేటాయించారని, ఈ నిధులతో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొండపల్లి అభివృద్ధికి రూ.96 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు రాగానే టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, అన్ని ఒక పక్కా ప్రణాళికతో కొండపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేస్తామన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ ప్రారంభించిన దేశంలోనే మొదటి రాష్ట్రం ఏపీ

**•ముంబై ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో పట్టాభిరామ్... ఐ-ఫ్యాట్ ఎగ్జిబిషన్‌లో ఆంధ్రప్రదేశ్ పారిశుద్ధ్య కార్యక్రమాల ప్రదర్శన**



విజయవాడ / ముంబై (చైతన్యరథం): స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ ప్రారంభించిన దేశంలోనే మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. ముంబైలోని గోరేగావ్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ ఫర్ వేస్ట్ వాటర్ టెక్నాలజీ(ఐ-ఫ్యాట్- ఐఎఫ్ఏటీ) సంస్థ భారీస్థాయిలో ఏర్పాటు చేసిన వాణిజ్య ప్రదర్శనలో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ స్టాల్ ని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శుక్రవారం సందర్శించారు. సురక్షితమైన నీరు సరఫరా, సముద్రపు నీటిని మంచినీరుగా మార్చడం, మురుగునీటి నిర్వహణ, వర్షపు నీటి నిల్వలు, ఘనవ్యర్థాలు, రీసైక్లింగ్‌కి సంబంధించి మన దేశంలో ఏర్పాటు చేసిన భారీ ప్రదర్శన ఇది. 30 దేశాల నుంచి 600కు పైగా కంపెనీలు ఇక్కడ స్టాల్స్‌ని ఏర్పాటు చేశాయి. నగరాల్లో పేరుకుపోయే ప్లాస్టిక్, ఈ-వ్యర్థాల రీసైక్లింగ్, వ్యర్థాల నుండి విద్యుత్/ఇంధనం ఉత్పత్తి, పారిశ్రామిక పొగను, గాలి కాలుష్యాన్ని తగ్గించే ఎయిర్ స్క్రబ్బర్లు, వాయు నాణ్యతను పర్యవేక్షించే పరికరాలు, ఆరు వేలకు పైగా పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. పర్యావరణ ఇంజనీర్లు, మునిసిపల్ అధికారులు, పరిశ్రమల అధినేతలు, పారిశ్రామికవేత్తలు ఇక్కడ చర్చల్లో పాల్గొని సరికొత్త గ్రీన్ టెక్నాలజీ అంశాలను పంచుకుంటారు. చైర్మన్ పట్టాభిరామ్ ఈ ఎగ్జిబిషన్ లోని స్టాల్స్‌ని సందర్శించి, అత్యాధునిక యంత్ర పరికరాలను, వాటి ఉపయోగాలను పరిశీలించారు. వాటిలో మన రాష్ట్రానికి ఉపయోగపడే వాటి గురించి స్టాల్స్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

**ఎగ్జిబిషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ స్టాల్**

ఈ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ స్టాల్‌ని సందర్శించిన సందర్భంగా చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ తరపున ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (ఏఐఎల్ఎస్‌జీ) ఈ ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలైన స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు, వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్లు, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లు, సామర్థ్య నిర్మాణ తదితర కార్యక్రమాలతోపాటు ఇన్నవేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ (ఐఈసీ) కార్యక్రమాలను ఈ స్టాల్‌లో ప్రదర్శిస్తున్నట్లు వివరించారు.

## ఏపీపీఎస్సీని జగన్.. అవినీతి పర్సంటేజ్ కమిషన్‌గా మార్చాడు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**•ఏపీపీఎస్సీ అక్రమాలపై సిట్ నివేదికలు.. హైకోర్టు తీర్పులపై జగన్ మౌనం ఉద్దేశపూర్వకమా..లేక అర్థాంగీకారమా?**



చిలకలూరిపేట (చైతన్యరథం): "కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించిన మెగా డీఎస్సీపై అదేపనిగా బురదజల్లుతున్న జగన్.. తన హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ అక్రమాలపై ఎందుకు నోరెత్తడం లేదు? ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను జగన్.. అవినీతి పర్సంటేజ్ కమిషన్ సర్వీస్‌గా మార్చాడు. ఏపీపీఎస్సీ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన డిజిటల్ వాల్యూయేషన్‌పై జగన్ ఎందుకు స్పందించడం లేదు? ఎలాంటి అర్హతలు లేని రెండు ప్రైవేట్ ఏజెన్సీలకు వాల్యూయేషన్ బాధ్యతలు అప్పగించిన అధికారులపై నాడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? ప్రశ్నపత్రాల మూల్యాంకనానికి ఎంపిక చేసిన 450కి పైగా ప్రొఫెసర్లను కాదని, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, సెక్యూరిటీ గార్డులు, క్లర్కులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో గ్రూప్-1 పత్రాల మూల్యాంకనం చేయించడం ఎంత తప్పో జగన్‌కు తెలియదా? ఏపీపీఎస్సీ పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూముల నుంచి హాయ్ ల్యాండ్‌కు తరలించి ఏకంగా 82 రోజుల పాటు మూల్యాంకనం చేయడంలో తన ప్రమేయం లేదని జగన్ చెప్పగలడా? ఒకటే.. రెండూ కాదు.. 48వేల ఓఎమ్ఆర్ షీట్లు పునర్ ముద్రించడం అనేది తప్పుడు పని కాదా? ఏపీపీఎస్సీ అక్రమాలపై సిట్ నివేదికలు, హైకోర్టు తీర్పులపై జగన్ మౌనం.. ఉద్దేశపూర్వకమా లేక అర్థాంగీకారమా? వైసీపీ ప్రభుత్వంలో ఏపీపీఎస్సీ చైర్మన్ సహా, ఇతర సభ్యులందరూ ఆనాడు అడ్డగోలుగా అనైతిక చర్యలకు పాల్పడ్డారు. ఒక్కొక్కరు లక్షల జీతాలు తీసుకుంటూ కూడా, భత్యాల కోసం తప్పుడు బిల్లులు పెట్టి, ప్రభుత్వ సొమ్మును దిగమింగినా ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? తన కమీషన్లు తనకు ముట్టజెబుతున్నారనే జగన్.. వారిని చూసీచూడనట్టు వదిలేశాడు. ఏపీపీఎస్సీ అక్రమాలను కప్పిపుచ్చే క్రమంలో నాడు గౌతమ్ సవాంగ్ ఏకంగా అబద్ధాలతో న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించారు. ఈ అంశాలేవీ తమకు తెలియవన్నట్లు.. తమకేమీ సంబంధం లేదన్నట్టు జగన్, వైసీపీనేతలు సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వంపై నిందలేస్తున్నారు. అత్యంత నిబద్ధత, నిజాయితీలతో 16,400 ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌లపై బురదజల్లుతున్నారు. తన పాలనలో జరిగిన ఏపీపీఎస్సీ అక్రమాలపై స్పందించలేని అసమర్థుడు.. ఏ ముఖం పెట్టుకొని మెగా డీఎస్సీని తప్పుపడుతున్నాడు." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రకటనలో నిలదీశారు.

## జగ్గయ్యపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వత్సవాయి మండలంలోని భీమవరం మరియు పరిసర గ్రామాల నుంచి ప్రజలు కార్యక్రమానికి హాజరై తమ వ్యక్తిగత, కుటుంబ, గ్రామీణ మరియు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మొత్తం 34 అర్జీలు స్వీకరించగా, రెవెన్యూ– 3, హౌస్ సైట్స్ – 12, పెన్షన్స్ – 3, పంచాయతీరాజ్ – 5, ఆర్ డబ్ల్యూఎస్– 3, ఇతర శాఖలకు సంబంధించినవి – 8 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అర్జీలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, ప్రభుత్వం అందించే సేవలు మరియు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పీ-4 కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి కుటుంబం పేదరికం నుంచి బయటపడేలా సంక్షేమంతో పాటు ఉపాధి, ఆదాయ వృద్ధి మరియు జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్థాయిలో అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలని అధికారులను సూచించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను సాధించడంలో గ్రామాలు మరియు మండలాల సమగ్ర అభివృద్ధి కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారానికి తొలిప్రాధాన్యం

## "ప్రజాదర్బార్"లో ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ రావు



ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. నియోజకవర్గం లోని నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను శాసనసభ్యుడి దృష్టికి తీసుకురాగా, ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈరోజు ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూనే, రాష్ట్ర అభివృద్ధికి అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కారమయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేసి, ప్రతి సమస్యపై సానుకూల చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు స్పష్టం చేశారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు (చైతన్యరథం): ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపించడమే ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యత అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం వీపీఆర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలను కలిసి వారి సమస్యలను స్వయంగా విన్నారు. వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాలు, ప్రాంతాలకు సంబంధించిన పలు అంశాలను తన దృష్టికి తీసుకువచ్చాయన్నారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ఘనంగా కొత్త సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం): రాచర్ల మండలం రంగారెడ్డి పల్లె గ్రామంలో రూ.58 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని పురాతన శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు,ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో రహదారిని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రముఖులు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పెన్షన్ల నమోదు ప్రక్రియపై టీడీపీ శ్రేణులకు అవగాహన

యర్రగొండపాలెం (చైతన్యరథం): యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామాల వారీగా కొత్త పెన్షన్ల నమోదు ప్రక్రియ, అర్హుల గుర్తింపు, దరఖాస్తుల స్వీకరణ, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించడం తదితర అంశాలపై పార్టీ శ్రేణులకు సమగ్రంగా సూచనలు, అవగాహన కల్పించారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సహకరించాలని ఎరిక్షన్ బాబు సూచించారు.



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలి : ఎమ్మెల్సీ బీటీ నాయుడు పిలుపు

మార్కాపురం (చైతన్యరథం): మార్కాపురం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం స్థానిక సంస్థల ఎన్నికలకు మార్కాపురం జిల్లా పరిశీలకులుగా నియమించిన శాసనమండలి సభ్యులు బీటీ నాయుడు ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని నియోజకవర్గాల మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల పరిచయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సంసిద్ధం కావాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, సమన్వయంతో పనిచేస్తూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు దిశానిర్దేశం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.





మార్కాపురంలోని మార్కెట్ యార్డులో స్థానిక సంస్థల ఎన్నికల పై మార్కాపురం జిల్లా ఇంచార్జ్ బీటీ నాయుడు ఆధ్వర్యంలో జిల్లా శాసనసభ్యులతో కలసి ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, స్థానిక శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, స్థానిక నాయకులు

# 22న మంత్రి లోకేష్ పర్యటన విజయవంతం చేయాలి

## పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు



రాప్తాడు (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 16వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకుని అర్హులైన వారితో దరఖాస్తు చేయించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇదే అంశంపై ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. కొత్త పింఛన్ల అంశంపై వారికి ఎమ్మెల్యే సునీత పలు సూచనలు చేశారు. మనం ఎక్కడికి వెళ్లినా..ఏ సమావేశం జరిగినా.. ఎక్కువ మంది పింఛన్లు అడిగే వారని గత వైసీపీ ప్రభుత్వంలో కొందరి పెన్షన్లను అన్యాయంగా తొలగించారన్నారు. ఈవిషయాన్ని తాము సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో కూడా చాలా సార్లు ప్రస్తావించామన్నారు. ఇప్పుడు 3లక్షల పింఛన్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అయితే కొత్తగా వచ్చే పింఛన్లు అర్హులకు మాత్రమే అందేలా చూడాలన్నారు. ఇందులో పార్టీలు చూడకుండా అర్హులైన వారి చేత దరఖాస్తు చేయించాలన్నారు. సమయం తక్కువ ఉన్నందుకు పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణుల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని.. సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునేలా సహాయం చేయాలన్నారు. కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. అర్హతకు అవసరమైన పత్రాలు లేదా ఏమైనా సందేహాలుంటే సచివాలయం లేక ఎంపీడీఓను సంప్రదించి స్పష్టత పొందాలని సూచించారు. ఇప్పటికే ఎస్ఐఆర్ తో పాటు ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కర్నీ ఆమె అభినందించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనే ఏ సమస్య మీద అయినా తాము ఉన్నత స్థాయి వరకు తీసుకెళ్తున్నట్టు చెప్పారు. హౌస్ మ్యాపింగ్ అంశాన్ని కూడా అసెంబ్లీలో ప్రస్తావించామని.. త్వరలోనే అది కూడా వస్తే చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మరోవైపు ఈనెల 22వ తేదీన నారా లోకేష్ రాప్తాడు పర్యటన ఉంటుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా పాఠశాల అదనపు భవనాలను ప్రారంభిస్తారన్నారు. అలాగే రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలను ప్రారంభించి సభలో పాల్గొంటారన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.



మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పాణ్యం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల అధ్యక్షులు,అర్బన్ పరిధిలో ఉన్న 16 వార్డ్ ల ఇంచార్జిలతో, క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జులతో,గ్రామ నాయకులతో నూతన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి



# సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

## కార్యకర్తల సమావేశంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పాల్గొన్న పరిశీలకుడు దేవేంద్రప్ప



అనంతపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు తీసుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ టీడీపీ నాయకులకు సూచించారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అంశంపై పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ దేవేంద్రప్పతో పాటు క్లస్టర్, డివిజన్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఎలా వ్యవహరించాలన్న దానిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో పాటు అబ్జర్వర్ దేవేంద్రప్ప సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ రాష్ట్రం ఎంతో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా మరో మూడు లక్షల పింఛన్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. ఇందుకోసం ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు 16వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి నాయకుడు ప్రజలకు వివరించి.. అర్హులైన వారిని దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఇందులో ఎక్కడా పార్టీలు చూడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. గతంలో పార్టీలు చూసి పింఛన్లు ఇచ్చారని.. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. మన పార్టీ అయినా కాకపోయినా ఎవరైనా సరే అర్హత ఉంటే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. మనం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టినా ముందు వరుసలో ఉన్నామన్నారు. గతంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేశామన్నారు. అలాగే ఇంటింటికి కుటుంబ ప్రభుత్వం కార్యక్రమం లో ఇప్పటికే రాష్ట్రంలో ఐదవ స్థానంలో ఉన్నామని... అనంతపురం జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నట్లు చెప్పారు. దాదాపు 95% పూర్తి చేశామని.. మిగిలిన ఐదు శాతాన్ని కూడా త్వరలోనే పూర్తి చేయాలన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన ఇదే అనంతపురం వేదికగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో విజయవంతం చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు 120 మంది ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన అది విజయవంతంగా పూర్తి చేస్తున్నామంటే.. పూర్తిగా నాయకులు, కార్యకర్తల సహకారం వల్లేనన్నారు. అయితే ఇప్పుడు మనం పింఛన్లకు దరఖాస్తు చేయించుకునే కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ప్రతి నాయకుడు, కార్యకర్త మరో రెండు నెలలపాటు దీనిపైన సీరియస్‌గా పని చేయాలన్నారు. పూర్తి స్థాయిలో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లు 62 స్థానాలకు పెరిగే పెరుగుతాయని.. ఇక్కడ టికెట్లు ఆశిస్తున్న వారు అలాగే పార్టీలో కీలకంగా ఉన్న వారంతా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. పార్టీలో ఏదైనా సమస్య ఉంటే మీరు నాతో గొడవపడి సాధించుకోవచ్చన్నారు. కానీ పార్టీలో ఉంటూ కోవర్టులుగా వ్యవహరించి అవతల వారికి మేలు చేసే చీకటి రాజకీయాలు చేస్తే.. మాత్రం ఖచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ఇలాంటి విషయాల్లో మంత్రి నారా లోకేష్ చాలా సీరియస్‌గా ఉంటారని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్నా.. కోఆర్డినేటర్‌గా నియమితులైన బుగ్గయ్య చౌదరి వద్దకు వచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు. పార్టీలో కష్టపడ్డ వారికి కచ్చితంగా పదవులు ఉంటాయని... ఎవరైనా సరే పార్టీకి విధేయులుగా పని చేయాలన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన నన్ని ఎంపీటీసీగా చేసిన లేదా ఎమ్మెల్యేగా చేసిన అది పార్టీకి విధేయుడుగా ఉండటం వల్లనేనని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మరోవైపు అబ్జర్వర్ దేవేంద్రప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే కన్నతల్లి లాంటిదని.. తల్లిని నమ్ముకున్న వారు ఎవరు నష్టపోరని ఆయన స్పష్టం చేశారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి తాను వచ్చానని గతంలో ఎన్నో స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించానన్నారు. అందుకే తనను గుర్తింపునించి ఒక కార్పొరేషన్ కి చైర్మన్ గా చేశారని అన్నారు. పార్టీ ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందని.. ఇవన్నీ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు.







# అమెరికా 'జెల్'తో భారత్ 'యూపీఐ' అనుసంధానం

## క్రాస్-బోర్డర్ డిజిటల్ చెల్లింపుల్లో సంచలనాత్మక మార్పులు

**యూఎస్ఏ:** అంతర్జాతీయ డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థలో ఊహించని విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ రంగంలో భారత్ సాధిస్తున్న వేగవంతమైన పురోగతిని ప్రతిబింబిస్తూ... అమెరికాకు చెందిన ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థ 'జెల్' (Zelle)తో భారత్ క్రియాశీల 'యూపీఐ' (UPI) వ్యవస్థను అనుసంధానించేందుకు కసరత్తు వేగవంతమైంది. ఈ మేరకు 'బ్యాంక్ ఆఫ్ అమెరికా' (Bank of America) ప్రతినిధి డేనియల్ స్టాంటన్ 'బిజినెస్ స్టాండర్డ్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కీలక విషయాలను వెల్లడించారు. దీనికి సంబంధించిన వార్తా కథనాన్ని అమెరికాలోని భారత రాయబార కార్యాలయంతో పాటు సీషెల్స్, లైబీరియాలోని భారత ఎంబసీలు కూడా తమ సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకోవడం విశేషం.

### ఎన్ఆర్ఐలకు ఉపశమనం

విదేశాల నుంచి స్వదేశానికి నగదు బదిలీ (రెమిటెన్స్) ప్రక్రియను సులభతరం చేసే లక్ష్యంతో ఈ జెల్-యూపీఐ పైలట్ ప్రాజెక్టును చేపడుతున్నట్టు డేనియల్ తెలిపారు. నియంత్రణ వ్యవస్థలు, మార్కెట్ సంబంధిత సవాళ్లు ఉన్నప్పటికీ డిజిటల్ చెల్లింపుల అనుసంధానం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని, ఇందులో భారత్ అత్యంత ఆకర్షణీయమైన మార్కెట్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. 'బ్యాంక్ ఆఫ్ అమెరికా' ఇటీవల తన క్రాస్-బోర్డర్ రియల్ టైమ్ పేమెంట్స్ సొల్యూషన్‌ను ప్రపంచవ్యాప్తంగా 10 దేశాల్లో ప్రారంభించగా, అందులో భారత్ కూడా ఒకటని ఆయన వివరించారు. ఈ అనుసంధానం పూర్తయితే అమెరికాలోని భారతీయ నిపుణులు, ఎన్ఆర్ఐలు సులభంగా, సురక్షితంగా, వేగంగా భారత్‌కు డబ్బులు పంపేందుకు సరికొత్త మార్గం సుగమం అవుతుంది.



# అడిలైడ్‌లో ఎన్ఆర్ఐ టీడీపీ నిరసన

## చంద్రబాబుకు ప్రవాసాంధ్రుల సంఘీభావం

**అడిలైడ్ (ఆస్ట్రేలియా):** గత వైసీపీ హయాంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆస్ట్రేలియాలోని అడిలైడ్‌లో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు, ప్రజాస్వామ్యవాదులు మాట్లాడుతూ కేవలం రాజకీయ కుట్రలో భాగంగానే అప్పట్లో చంద్రబాబుపై అబద్ధపు కేసులు బనాయించి 53 రోజుల పాటు రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలులో నిర్బంధించారన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా అంతిమంగా 'నిజమే గెలిచిందని' ప్రవాసాంధ్ర నేతలు ఉద్ఘాటించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది తెలుగు ప్రజల ఆశీస్సులు, అండదండలతో చంద్రబాబు తప్పుడు కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని తెలిపారు.



# భారతీయ దంపతుల దాతృత్వం

**హ్యూస్టన్ యూనివర్సిటీకి రూ.38.25 కోట్ల విరాళం ఇచ్చిన ఇంజినీర్ మన్మోహన్‌సింగ్-మేరీ లూయిస్ దంపతులు**

**హ్యూస్టన్:** అమెరికాలోని 'యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్'కు భారతీయ అమెరికన్ దంపతులు రూ. 38.25 కోట్ల (40 లక్షల డాలర్లు) విరాళం అందజేశారు. భారతీయ అమెరికన్ ఇంజినీర్ మన్మోహన్‌సింగ్ కాల్సి, ఆయన భార్య మేరీ లూయిస్ షుబెర్ట్ కాల్సి ఈ భారీ మొత్తాన్ని పరిశోధన, విద్యారంగ అభివృద్ధి కోసం అందించారని విశ్వవిద్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విరాళం మొత్తంతో వర్సిటీలోని 'కుల్లెన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్'లో ఉన్న మెకానికల్ అండ్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో రెండు ఎండోవ్డ్ ప్రొఫెసర్‌షిప్‌లను ఏర్పాటు చేయనున్నారు. పరిశోధనలకు మద్దతుగా ఒక ఫ్యాకల్టీ రీసెర్చ్ ఫండ్, గ్రాడ్యుయేట్ ఫెలోషిప్‌లతో పాటు ఒక విశేష సెమినార్ సిరీస్‌ను ప్రారంభిస్తామని విశ్వవిద్యాలయం ప్రకటించింది.





కాగా మన్మోహన్ సింగ్ మనోహన్ కాల్సి హ్యూస్టన్ వర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీతో పాటు పీహెచ్‌డీ పూర్తి చేశారు. అనంతరం హైడ్రోడైనమిక్ రోటరీ సీలింగ్ టెక్నాలజీలో అగ్రగామిగా నిలిచి 1978లో 'కాల్సి ఇంజనీరింగ్' కంపెనీ నెలకొల్పారు. పారిశ్రామికవేత్తగా ఎదిగిన మన్మోహన్ తమ విద్యా సంస్థతో సుదీర్ఘకాలంగా అనుబంధం కొనసాగిస్తున్నారని డీన్ ప్రదీప్ శర్మ చెప్పారు.

# రండి... మట్టి వినాయక విగ్రహాలు తయారు చేద్దాం

**ఇండియా హబ్‌తో కలిసి చికాగోలో టీఏజీసీ ప్రత్యేక వర్క్‌షాప్**

**చికాగో (అమెరికా):** పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంలో భాగంగా 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ చికాగో' (TAGC), 'ఇండియా హబ్' సంయుక్త నిర్వహణలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాల తయారీ వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు షాంబర్గ్ పరిధిలోని 'నేషనల్ ఇండియా హబ్' (930 National Pkwy, Schaumburg, IL 60173)లో ఉచిత శిక్షణ ఇస్తారు. టీఏజీసీ సభ్యులకు విగ్రహాల తయారీకి అవసరమయ్యే సామాగ్రిని ఉచితంగా అందిస్తారు. సభ్యత్వం లేని వారు లేదా రిజిస్టర్ చేసుకోని వారు 5 పౌండ్ల మెక్సికన్ పాటరీ క్లే (Mexican pottery clay)ని తమ వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఆర్ట్ కళా డెకరేషన్స్ ప్రతినిధి రవి తోకల సమక్షంలో అనుభవజ్ఞులైన కళాకారుల మార్గదర్శకత్వంలో సహజసిద్ధమైన మట్టితో వినాయక విగ్రహాలను ఎలా తయారు చేయాలో నేర్పిస్తారు. వర్క్‌షాప్‌లో స్వయంగా రూపొందించుకున్న విగ్రహాన్ని భక్తులు తమ ఇళ్లకు పూజల కోసం తీసుకెళ్లవచ్చని టీఏజీసీ ప్రెసిడెంట్ అర్చన పొద్దుటూరి, కార్యదర్శి ప్రసన్న కందుకూరి చెప్పారు.




# చికాగోలో టీఏజీసీ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

## అక్టోబరు 3న పోటీలు.. నమోదుకు సెప్టెంబరు 30 చివరి తేదీ




**చికాగో (అమెరికా):** 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ చికాగో' (TAGC) 55 ఏళ్ల సుదీర్ఘ వేడుకల శ్రేణిలో భాగంగా క్రీడా విభాగాన్ని ప్రోత్సహించేందుకు అక్టోబరు 3న వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తోంది. ఇల్లినాయిస్‌లోని బొలింగ్‌బ్రూక్ వద్ద ఉన్న 'బొలింగ్‌బ్రూక్ రిక్రియేషన్ & ఆక్వాటిక్ కాంప్లెక్స్' (200 Lindsey Ln, Bolingbrook, IL 60440)లో ఆ రోజు ఉదయం పది గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి.

**వివరాలు, నిబంధనలు:**

జట్ల నమోదు: టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన క్రీడాకారులు, జట్ల వివరాలను అధికారిక వెబ్‌సైట్ www.tagc.org ద్వారా లేదా పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చు.

చివరి తేదీ: రిజిస్ట్రేషన్లు సమర్పించడానికి సెప్టెంబరు 30 ఆఖరి తేదీగా నిర్ణయించారు.

**నిర్వాహకులు:** టీఏజీసీ ప్రెసిడెంట్ అర్చన పొద్దుటూరి, స్పోర్ట్స్ చైర్ శ్రీనివాస్ నాగిరెడ్డి, స్పోర్ట్స్ కో-చైర్ చెన్న కృష్ణ నేతృత్వంలో టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**సంప్రదించాల్సిన మెయిల్:** వాలీబాల్ టోర్నమెంట్‌కు సంబంధించిన పూర్తి సమాచారం, నమోదు వివరాల కోసం sports@tagc.org కు ఈ-మెయిల్ చేయాలని నియోజకవర్గ క్రీడా ప్రతినిధులు తెలిపారు.



# పుతిన్‌కు మోదీ తిరుక్కురళ్ బహుమతి

## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రధాని నరేంద్ర మోదీతో మొదలయిన ద్వైపాక్షిక సమావేశం

బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాజాగా సమావేశమయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన రంగంలో సహకారం తదితర అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చించనున్నారు. గతేడాది డిసెంబర్‌లో భారత్, రష్యా శిఖరాగ్ర సమావేశం సందర్భంగా రష్యా అధ్యక్షుడు ప్రధాని మోదీతో సమావేశమైన విషయం తెలిసిందే. ఇక రష్యాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు తాజా సమావేశానికి హాజరయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ అంశాలపై అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోదీతో చర్చించనున్నారని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి అంతకుముందు మీడియా ప్రతినిధులతో చెప్పారు. ఉక్రెయిన్‌తో ఘర్షణల గురించి కూడా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోదీతో చర్చించనున్నారని తెలిపారు. ఈ చర్చల్లో రక్షణ రంగంలో సహకారం ప్రధానాంశం



కానుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఇరు దేశాలు సంయుక్తంగా చేపట్టిన డిఫెన్స్ ప్రాజెక్టులు చర్చకు రానున్నాయి. ఈ ఏడాదికి బ్రిక్స్ కూటమికి ఛైర్‌గా భారత్ వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బ్రిక్స్ సమావేశాలకు ఆతిథ్య దేశంగా వ్యవహరిస్తోంది. ఈ నెల 12-13 తేదీల్లో న్యూఢిల్లీ వేదికగా ఈ సమావేశాలు జరగనున్నాయి. కూటమి దేశాల మధ్య సహకారం మరింత పెంపొందించేందుకు బ్రిక్స్ దేశాల నేతలు ఈ సందర్భంగా చర్చించనున్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై ఉమ్మడి ప్రాధాన్యాలు ఎజెండాగా సమావేశాలు జరుగుతాయని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

### పుతిన్‌కు మోదీ ప్రత్యేక బహుమతి

సమ్మిట్ సందర్భంగా ఢిల్లీలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిగిన ద్వైపాక్షిక భేటీలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు పురాతన తమిళ సాహిత్య కావ్యమైన 'తిరుక్కురళ్' రష్యన్ అనువాద ప్రతిని బహుమతిగా అందించారు. భారత్, రష్యాల మధ్య శతాబ్దాలుగా ఉన్న సాహిత్య, తత్వశాస్త్ర అనుబంధానికి ఈ కానుక ఒక నిదర్శనం. పుతిన్‌కు అందించిన ప్రత్యేక ప్రతి, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళం 2026లో ప్రచురించిన ఈ ప్రత్యేక ప్రతిలో మూల తమిళ పద్యాలు, వాటి ఉచ్ఛారణతో పాటు నైరా మ్యర్ట్‌చ్యాన్ చేసిన రష్యన్ అనువాదం ఉంది.

# ఏడేళ్ల తరువాత భారత్‌కు రానున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రాబోతున్నారు. రేపు, ఎల్లుండి (ఆదివారం, సోమవారం) జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొనబోతున్నారు. 2019లో భారత్, చైనా సరిహద్దుల్లో చోటుచేసుకున్న గల్వాన్ ఘర్షణల అనంతరం చైనా అధినేత భారత్‌కు రావడమిదే తొలిసారి. బ్రిక్స్ సదస్సులో భాగంగా ఇరు దేశాలకు సంబంధించిన ప్రత్యేక చర్చలో ప్రధాని మోదీ, జిన్‌పింగ్ పాల్గొననున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య మైత్రి బలపడనుందని, వాణిజ్య సంబంధాలు మళ్లీ మెరుగవుతాయని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మోదీ, జిన్‌పింగ్ చర్చ పలు కీలక అంశాలపై జరగనుంది. ముఖ్యంగా భారత్, చైనా సరిహద్దు ప్రాంతాల్లో ఘర్షణలకు ముగింపు చెప్పాలని మోదీ సూచించే అవకాశాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. శాంతియుత వాతావరణం ఏర్పాటు దిశగా చర్చ సాగుతుందని విశ్లేషిస్తున్నారు. నిరుడు రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులోనే మోదీ, జిన్‌పింగ్‌ల మధ్య సరిహద్దు



వివాదం విషయంలో ఓ కీలక ఒప్పందం జరిగింది. అందులో భాగంగా అక్కడి సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో చర్చించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

### వాణిజ్యంపైనే ప్రత్యేక దృష్టి

కాగా.. భారత్ ద్వైపాక్షిక వాణిజ్యంపైనా ప్రత్యేక దృష్టి సారించింది. రెండు దేశాల మధ్య జరిగే వాణిజ్యంలో అసమానతలు ఉన్నాయని భారత్ భావిస్తోంది. చైనా నుంచి భారీగా దిగుమతులు చేసుకుంటున్న భారత్.. ఎగుమతుల విషయంలో మాత్రం వెనుకబడింది. దీంతో ఈ వాణిజ్య అసమానతలను మోదీ చర్చలో ప్రస్తావించే అవకాశాలున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చివర్లో ఇరు దేశాల మధ్య రికార్డు స్థాయిలో 151 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం జరిగింది. అదే సమయంలో భారత్‌లో వాణిజ్య లోటు(వాణిజ్యంలో ఎగుమతుల కన్నా దిగుమతుల సంఖ్య ఎక్కువగా ఉండడం) కూడా రికార్డు స్థాయిలోనే నమోదైంది. గణాంకాల ప్రకారం ఇది 112 బిలియన్ డాలర్ల వరకు ఉంది. అందుకే వాణిజ్య లోటుపై ప్రధాన చర్చ నడుస్తుందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

### మారుతున్న పరిస్థితులు

ఇటీవలి కాలంలో భారత్, చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయి. ఏడాది క్రితమే ఇరు దేశాలకు విమాన సర్వీసులు కూడా ప్రారంభమయ్యాయి. అలాగే చైనా వ్యాపారుల కోసం వీసా ప్రక్రియను భారత్ సులభతరం చేసింది. సుమారు ఆరేళ్ల తరువాత రెండు దేశాల మధ్య సరిహద్దు ట్రేడింగ్ కూడా ప్రారంభమైంది. ఇలా కొంత కాలంగా పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయి. దీనికి ఇరు దేశాలూ పరస్పరం సహకరించుకుంటున్నాయి.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న బ్రిక్స్ దేశాల ప్రాధాన్యత



బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం క్రమంగా పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం బ్రిక్స్ దేశాలు ప్రపంచ జనాభాలో 50 శాతానికి, ప్రపంచ జీడీపీలో 40 శాతానికి, ప్రపంచ వాణిజ్యంలో 25 శాతానికి పైగా వాటాను కలిగి ఉన్నాయన్నారు. గత కొన్నేళ్లలో ప్రపంచ జీడీపీ సుమారు రెండున్నర రెట్లు పెరిగిందని మోదీ పేర్కొన్నారు. అదే సమయంలో బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ దాదాపు నాలుగున్నర రెట్లు విస్తరించిందని చెప్పారు. అంటే ప్రపంచంలోని మిగిలిన దేశాలతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక బలం దాదాపు రెండింతల వేగంతో పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. బ్రిక్స్ దేశాలు ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు, పరిష్కారాలకు కీలక కేంద్రాలుగా ఎదుగుతున్నాయని ఈ సందర్భంగా మోదీ అన్నారు. అట్టడుగు స్థాయి ప్రజాప్రయోజన కార్యక్రమాల నుంచి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వరకు.. విస్తృత స్థాయిలో కొత్త ఆవిష్కరణలకు అవకాశాలు తమ దేశాల్లో రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు, కొత్త ఆలోచనలకు బ్రిక్స్ దేశాల్లో పెరుగుతున్న ప్రాధాన్యం.. వాటి భవిష్యత్తు సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని కొనియాడారు. బ్రిక్స్ దేశాల్లో పెరుగుతున్న స్థాయి, వేగం, ఆశావాదం స్పష్టంగా కనిపిస్తున్నాయని మోదీ చెప్పుకొచ్చారు. ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సభ్య దేశాల మధ్య సహకారం మరింత విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. భారత్ వేదికగా జరుగుతున్న ఈ సమావేశం ఇప్పటివరకు నిర్వహించిన వాటిలో అతిపెద్ద ఫోరమ్ అన్నారు. వివిధ దేశాల వ్యాపార, పారిశ్రామిక వర్గాలు ఒకే వేదికపైకి రావడం ద్వారా కొత్త అవకాశాలకు మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడులు, ఆవిష్కరణలు, సాంకేతిక సహకారం మరింత బలోపేతం కావడానికి ఈ వేదిక సహకరిస్తుందని ఆయన అన్నారు.




# బ్రిక్స్ సమ్మిట్‌పై కాంగ్రెస్‌లో భిన్న స్వరాలు

ఢిల్లీలో జరగనున్న ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ సమ్మిట్ 2026 ప్రారంభానికి ముందే కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వైరుధ్య పూరిత వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. గత కొన్ని సమ్మిట్ల వల్ల భారత్‌కు వచ్చిన ప్రత్యక్ష ప్రయోజనాలపై సీనియర్ నేత పి. చిదంబరం అనుమానాలు వ్యక్తం చేయగా, అదే పార్టీకి చెందిన ఎంపీ శశి థరూర్ మాత్రం బ్రిక్స్ వేదికకు ఉన్న దౌత్య ప్రాముఖ్యాన్ని, భారత్ పాత్రను ప్రశంసించారు. భారత్ ప్రస్తుతం బ్రిక్స్, ఎస్‌సీవో, క్వాడ్ వంటి పలు బహుళపక్ష కూటమిలలో భాగస్వామిగా ఉందన్న చిదంబరం, గత రెండు మూడు బ్రిక్స్ సమావేశాల ద్వారా భారత్‌కు లభించిన స్పష్టమైన, కనిపించే ప్రయోజనాలు ఏమిటో తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ఈ సమావేశాల వల్ల దేశానికి వచ్చిన ఫలితాలపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. చిదంబరం వ్యాఖ్యల అనంతరం మాట్లాడిన శశి థరూర్, ఈ సమ్మిట్‌ను భారత్ దౌత్య శక్తికి నిదర్శనంగా అభివర్ణించారు. ప్రపంచంలో 100కి పైగా ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలకు భారత్ ఒక ముఖ్యమైన వేదికను అందిస్తోందని, అందులో అత్యంత క్రియాశీలకమైన 11 దేశాల ప్రతినిధులకు భారత్ నాయకత్వం వహిస్తుండటం గర్వకారణమని థరూర్ పేర్కొన్నారు. 11 సభ్యదేశాలు కలిగిన బ్రిక్స్ కూటమి ప్రపంచ జనాభాలో సగానికి పైగా, అలాగే ప్రపంచ జీడీపీలో 41 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. 2026 బ్రిక్స్ సమ్మిట్‌కు ఆతిథ్యమివ్వడం భారత్‌కు ఎంతో ప్రతిష్టాత్మకమైన విషయమని, దీనికి ప్రపంచస్థాయిలో ఎంతో దౌత్య విలువ ఉందని అన్నారు.

### బీజేపీ ఘాటు స్పందన

చిదంబరం చేసిన విమర్శలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. భారత్ ఎదుగుదలను, అభివృద్ధిని జీర్ణించుకోలేని నాయకులుగా వారిని అభివర్ణిస్తూ, దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా మాట్లాడకూడదని హితవు పలికింది. 'స్థిరత్వం, ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే ఇతివృత్తంతో భారత్ నాలుగోసారి బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను నిర్వర్తిస్తోంది. ఈ సమ్మిట్‌కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో పాటు 11 సభ్య దేశాలు, 10 భాగస్వామ్య దేశాల అగ్రనేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఢిల్లీకి చేరుకుంటున్నారు.

# ఐసీసీపై అమెరికా 'ఆపరేషన్'..




అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) నుంచి వైదొలగాలని నాటో సభ్య దేశాలపై అమెరికా ఒత్తిడి పెంచుతోంది. ఐసీసీకి మద్దతు, ఆర్థిక సహకారం నిలిపివేయాలని.. దానివల్ల ఆయా దేశాలకు ఎదురయ్యే ముప్పును పరిశీలించాలని సూచించినట్టు తాజాగా వెల్లడైంది. 'ఇకనైనా ఐసీసీ నాటకాన్ని ముగిద్దాం' అన్న ధోరణితో వ్యవహరిస్తున్న అమెరికా.. కోర్టు సామర్థ్యాలను క్రమపద్ధతిలో నిర్వీర్యం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపింది. బ్రస్సెల్స్‌లో జులైలో జరిగిన నాటో రాయబారుల రహస్య సమావేశంలో అమెరికా ఈ అంశాన్ని ప్రస్తావించినట్టు సమాచారం. నాటోలోని 32 దేశాల్లో అమెరికా, తుర్కియే వినా మిగతా సభ్యదేశాలు ఐసీసీకి చెందిన రోమ్ ఒప్పందంలో భాగస్వాములు కావడం గమనార్హం. ఐసీసీ నుంచి వైదొలగాలని అమెరికా ప్రతినిధి మాథ్యూ విటేకర్ సభ్యదేశాలను కోరినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ విషయంలో తమతో ఎవరు కలిసి వస్తారనే అంశాన్ని వాషింగ్టన్ నిశితంగా గమనిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఫ్రాన్స్, నెదర్లాండ్స్ మాత్రం ఐసీసీకి మద్దతుగా నిలిచాయి. అమెరికా డిమాండ్‌కు తాము తలొగ్గబోమనే సంకేతాలు ఇచ్చాయి. మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో.. ఐసీసీ తమ సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకుంటోందని తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అమెరికా సంతకం చేయని అంతర్జాతీయ ఒప్పందాలను ఉపయోగించి తమ దేశ పౌరులు, సైనికులపై అధికార పరిధిని ప్రయోగించేందుకు ఐసీసీ ప్రయత్నిస్తోందని వాషింగ్టన్ వాదిస్తోంది.

### నాటో మిత్రులకు ఒత్తిడి!

ఇది కేవలం దౌత్యపరమైన ఒత్తిడితో ఆగేలా కనిపించడం లేదు. ఐసీసీని 'వ్యవస్థాత్మకంగా నిర్వీర్యం' చేసే సమగ్ర ప్రచారాన్ని చేపట్టినట్లు అమెరికా జులైలోనే ప్రకటించింది. ఇతర దేశాలు కోర్టు నుంచి వైదొలగేలా ఒత్తిడి చేయడంతో పాటు ఆర్థిక సహకారాన్ని నిలిపివేయడం, మరిన్ని ఆంక్షలు విధించడం వంటి చర్యలను పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆ తర్వాత ఆగస్టులో ఐసీసీ అధ్యక్షురాలు టొమోకో అకానే, సీనియర్ ట్రయల్ లాయర్ అబ్దులాయ్ సేయేపై అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో ఐసీసీ వ్యవహారం అమెరికా--యూరప్ మిత్రదేశాల మధ్య మరో దౌత్యపరమైన విభేదానికి దారితీస్తుందా అన్న చర్చ మొదలైంది. యుద్ధ నేరాలు, మారణహోమం, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగే తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు 2002లో ఐసీసీ ఏర్పాటైంది. అమెరికా, ఇజ్రాయెల్ వంటి దేశాలు రోమ్ ఒప్పందంలో సభ్యులు కావు. అయితే సభ్యదేశాల భూభాగంలో జరిగిన కొన్ని నేరాలపై కోర్టుకు అధికార పరిధి ఉంటుందని ఐసీసీ చెబుతోంది. దీంతో ఒకవైపు అంతర్జాతీయ న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాలని యూరోపియన్ దేశాలు చెబుతుండగా.. మరోవైపు అమెరికా జాతీయ సార్వభౌమాధికారాన్ని ముందుకు తెస్తోంది. ఈ విభేదం రానున్న రోజుల్లో నాటో కూటమిలో మరింత చర్చకు దారితీసే అవకాశముంది.

# ఏఐతో నిఘా.. పౌరులపై 'క్లాడ్' కన్ను!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత శక్తిమంతంగా మారుతోందో.. దాని దుర్వినియోగమూ అదేస్థాయిలో ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఆయుధాల తయారీ నుంచి సైబర్ దాడుల వరకు ఏఐను అడ్డదారుల్లో ఉపయోగిస్తున్న ఘటనలు ఇప్పటికే వెలుగులోకి రాగా.. తాజాగా పౌరులపై సామూహిక నిఘా వ్యవస్థను రూపొందించేందుకు 'క్లాడ్'ను వినియోగించిన వ్యవహారం బయటపడింది. ఏఐ సంస్థ ఆంత్రోపిక్ తాజాగా విడుదల చేసిన 'డిటెక్టింగ్ అండ్ కౌంటరింగ్ మిస్ యూజ్ ఆఫ్ ఏఐ' నివేదికలో ఈ విషయాలను వెల్లడించింది. మాలి జాతీయ భద్రతా సంస్థలతో అనుబంధమున్న ఓ కన్సల్టెంట్.. దేశంలోని మూడు మొబైల్ ఆపరేటర్లకు చెందిన దాదాపు 2.5 కోట్ల సిమ్ కార్డుల సమాచారాన్ని పర్యవేక్షించగల నిఘా వ్యవస్థను 'క్లాడ్' సాయంతో అభివృద్ధి చేసినట్టు ఆంత్రోపిక్ తెలిపింది. ఈ వ్యవస్థ ద్వారా కాల్ రికార్డులు, మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ వంటి సమాచారాన్ని సేకరించడంతోపాటు.. నిర్దిష్ట ఫోన్ నంబర్లపై నిఘా డోసియర్లు రూపొందించే సామర్థ్యాన్ని కల్పించినట్లు పేర్కొంది. ముఖ్యంగా క్లాడ్ స్వయంగా ఫోన్లను ట్యాప్ చేయలేదు. దానికి బదులుగా ఇలాంటి నిఘా వ్యవస్థను రూపొందించేందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను ఏఐతో అభివృద్ధి చేయించినట్టు వెల్లడించింది. అంటే ఒక ఇంజినీరింగ్ బృందం చేయాల్సిన పనిని ఏఐతో వేగంగా పూర్తి చేసినట్టన్నమాట.

ఇదే తరహాలో చైనా, ఇరాన్‌లోనూ క్లాడ్ దుర్వినియోగాన్ని గుర్తించినట్లు ఆంత్రోపిక్ తెలిపింది. చైనాలో రాజకీయంగా సున్నితమైన అంశాలు, విదేశాల్లోని అసమ్మతివాదులపై నిఘా కోసం ఏఐను ఉపయోగించిన ఘటనలు గుర్తించగా.. ఇరాన్‌లో సామాజిక మాధ్యమ వినియోగదారుల గుర్తింపు, ప్రొఫైలింగ్, నిఘా కోసం క్లాడ్‌ను ఉపయోగించినట్లు పేర్కొంది. వ్యక్తుల లొకేషన్, సామాజిక-జనాభా వివరాలు, రాజకీయ అభిప్రాయాలను ఆధారంగా చేసుకుని ప్రొఫైల్స్ రూపొందించే పనుల్లోనూ ఏఐను వినియోగించినట్లు తెలిపింది. ఈ చర్యలు తమ వినియోగ విధానాలకు విరుద్ధం కావడంతో సంబంధిత ఖాతాలను నిషేధించినట్లు ఆంత్రోపిక్ వెల్లడించింది.

క్లాడ్ దుర్వినియోగం నిఘాకే పరిమితం కాలేదు. క్షిపణులు, డ్రోన్లు, బాంబులు వంటి సంప్రదాయ ఆయుధాల అభివృద్ధికి సాఫ్ట్‌వేర్ రూపొందించడంలోనూ ఏఐను ఉపయోగించిన ఘటనలను ఆంత్రోపిక్ గుర్తించింది. అలాగే సైబర్ దాడులు, ప్రభావ కార్యకలాపాలు, మోసాలు, జీవ ఆయుధాలకు సంబంధించిన ప్రమాదకర పరిశోధనల్లోనూ ఏఐ వినియోగ ప్రయత్నాలు వెలుగుచూశాయి. ఈ పరిణామాలు ఏఐ ఇక కేవలం సమాచార సాధనం కాదని.. తప్పు చేతుల్లో పడితే నిఘా, యుద్ధం, సైబర్ దాడులను మరింత వేగంగా, తక్కువ ఖర్చుతో నిర్వహించే సాధనంగా మారే ప్రమాదం ఉందని స్పష్టం చేస్తున్నాయి.

# హౌతీలపై దాడి చేయండి..

### - ట్రంప్‌ను కోరిన ఎంబీఎస్!



హౌతీల దాడులతో సౌదీ అరేబియా అప్రమత్తమైంది. ఇరాన్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీలు ఎర్ర సముద్రంలో సౌదీ ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుంటుండటంతో.. వారిపై దాడులు చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) కోరినట్టు సమాచారం. ఈమేరకు ఆయన ట్రంప్‌నకు రెండుసార్లు ఫోన్ చేసినట్టు తెలుస్తోంది. అయితే, యెమెన్‌లో కొనసాగుతున్న అంతర్యుద్ధం నేపథ్యంలో హౌతీలపై నేరుగా దాడులు చేసే ప్రణాళిక తమకు లేదని అమెరికా స్పష్టం చేసినట్లు సమాచారం. ఇరాన్ మద్దతుతో హౌతీలు యెమెన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ప్రస్తుతం అమెరికా-ఇరాన్ ఘర్షణ తీవ్రం కావడంతో వారు ఇరాన్‌కు అండగా రంగంలోకి దిగారు. సౌదీపై దాడులతోపాటు ఎర్ర సముద్రంలోని కీలక నౌకాయాన మార్గాలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో సౌదీ భద్రతపై ఆందోళన పెరిగింది. అమెరికా సైనిక, వైమానిక స్థావరాలకు సౌదీ కీలక కేంద్రంగా ఉండటంతో.. రియాద్ విజ్ఞప్తిపై వాషింగ్టన్ ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో అమెరికా రక్షణ శాఖ ఉన్నతాధికారి బ్రాడ్ కూపర్ రియాద్‌లో సౌదీ అధికారులతో చర్చలు జరిపినట్టు సమాచారం.

# మమ్మల్ని ఇంటికి పంపండి

### - పాక్‌లో ఇద్దరు అక్కచెల్లెళ్ల వేదన

పాకిస్థాన్‌లో మరో అమానుష ఘటన వెలుగుచూసింది. 13, 14 ఏళ్ల వయసున్న హిందూ మైనర్ అక్కాచెల్లెళ్లను బలవంతంగా మతం మార్చుకునేలా చేసి ఇద్దరు యువకులు పెళ్లి చేసుకున్నట్లుగా వచ్చిన ఆరోపణలు కలకలం రేపాయి. తమను తల్లిదండ్రుల వద్దకు పంపించాలని ఆ బాలికలు కోరగా.. న్యాయస్థానం నిరాకరించింది. దాంతో వారు కోర్టులో రోదించారు. సింధ్ ప్రావిన్స్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. మైనార్టీ హక్కుల సంఘాల వివరాల ప్రకారం.. ఆ ఇద్దరు అక్కాచెల్లెళ్లు పాకిస్థాన్‌లో మైనార్టీ వర్గానికి చెందినవారు. వారిని అపహరించి, బలవంతంగా మతం మార్చి అహ్మద్ సోలంగి, మన్సూర్ సోలంగి అనే యువకులు వివాహం చేసుకున్నారు. 10 రోజుల వ్యవధిలో ఆరుగురు మైనర్ బాలికలను తండో అల్లహ్యార్ జిల్లానుంచి అపహరించారని పాక్ పాత్రికేయుడు సోషల్ మీడియాలో ఓ వీడియోను పోస్టు చేశారు. 'గతంలోనూ ఈ జిల్లాలో బలవంతపు మత మార్పిళ్లపై పలు కథనాలు వచ్చాయి. ఈ అక్కాచెల్లెళ్ల వ్యవహారం న్యాయస్థానానికి చేరడంతో విచారణ జరిగింది. తమను ఇంటికి పంపించేయాలని వారు జడ్జి ఎదుట ఏడుస్తూ అభ్యర్థించారు. కానీ, వారిని సంరక్షణ గృహానికి తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది' అని ఆ పాత్రికేయుడు పేర్కొన్నారు. పాక్‌లో వందల సంఖ్యలో హిందూ మహిళలు అపహరణకు గురవుతున్నారని, వారిని మతం మార్చి, వివాహాలు చేస్తున్నారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొంది. పాక్‌లో హిందువులపై వివక్ష కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేసింది.

# మోఖా చేజిక్కింది.. పెరిమ్‌పై హూతీల కన్ను!

### - బాబ్ ఎల్ మాండెబ్‌పై ఆధిపత్యంతో అంతర్జాతీయ నౌకాయానానికి కొత్త ముప్పు

### - ఎర్ర సముద్రం నుంచి అరేబియా సముద్రం దాకా వాణిజ్య మార్గాలపై ప్రభావం

హార్మూజ్ జలసంధి తర్వాత ఇప్పుడు ప్రపంచ ఇంధన రవాణాకు మరో కీలక మార్గం బాబ్ ఎల్ మాండెబ్ కూడా యుద్ధ మేఘాల్లో చిక్కుకుంటోంది. ఇరాన్‌కు మద్దతుగా నిలుస్తున్న యెమెన్ హూతీలు ఎర్రసముద్ర తీరంలోని వ్యూహాత్మక మోఖా పోర్టును స్వాధీనం చేసుకోవడంతో.. ఆ తర్వాతి లక్ష్యం బాబ్ ఎల్ మాండెబ్ జలసంధి అవుతుందనే ఆందోళన పెరుగుతోంది. అంతేకాదు.. ఈ జలసంధిలోని పెరిమ్ ద్వీపంవైపు కూడా హూతీలు కదులుతున్నట్టు తాజా సమాచారం. ఈ ద్వీపంపై పట్టు సాధిస్తే ఎర్రసముద్రంలోకి, అక్కడి నుంచి సూయజ్ కాలువ వైపు వెళ్లే నౌకలపై పర్యవేక్షణ, ఒత్తిడి పెంచే వ్యూహాత్మక ఆధిక్యం హూతీలకు లభిస్తుంది. ఆసియా, ఐరోపాలను అనుసంధానించే బాబ్ ఎల్ మాండెబ్ ప్రపంచ వాణిజ్యంలో అత్యంత కీలకమైన 'చోక్ పాయింట్'. చమురు, సరకు రవాణాలో గణనీయమైన భాగం ఈ మార్గం మీదుగానే సాగుతుంది. ఇప్పటికే హార్మూజ్‌లో అంతరాయాల కారణంగా ఇంధన సరఫరాపై ఒత్తిడి పెరిగిన సమయంలో.. బాబ్ ఎల్ మాండెబ్ కూడా ప్రమాదంలో పడితే పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారనుంది. జులైలోనే హూతీల బెదిరింపుల కారణంగా బాబ్ ఎల్ మాండెబ్ మీదుగా సౌదీ చమురు రవాణా గణనీయంగా తగ్గింది. ఇప్పుడు మోఖా స్వాధీనంతో ఆ భయాలు మరింత బలపడ్డాయి.

ఈ నేపథ్యంలో పెరిమ్ ద్వీపం ప్రాధాన్యత ఒక్కసారిగా పెరిగింది. యెమెన్ తీరానికి సమీపంలో, బాబ్ ఎల్ మాండెబ్ జలసంధిని రెండు మార్గాలుగా విభజించేలా ఉన్న ఈ చిన్న ద్వీపం నౌకల రాకపోకలను గమనించేందుకు అత్యంత అనుకూలమైన ప్రాంతం. దానిపై పట్టు సాధించిన శక్తికి ఎర్రసముద్ర ప్రవేశ మార్గంపై వ్యూహాత్మక ఆధిక్యం లభిస్తుంది. అందుకే హూతీల తదుపరి కదలికలపై అమెరికా, సౌదీ అరేబియాతో పాటు అంతర్జాతీయ సమాజం దృష్టి సారించింది. మరోవైపు హూతీల తాజా దూకుడుతో చమురు మార్కెట్లు కూడా అప్రమత్తమయ్యాయి. బాబ్ ఎల్ మాండెబ్‌లో నౌకాయానానికి అంతరాయం ఏర్పడితే ఆసియా మార్కెట్లకు చేరే చమురు సరఫరాపై ప్రభావం పడటమే కాకుండా.. నౌకలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సి వస్తుంది. దాంతో ప్రయాణ సమయం, బీమా, రవాణా ఖర్చులు పెరిగి ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలపై అదనపు భారం పడే అవకాశముంది. ఇప్పటికే హూతీల మోఖా స్వాధీనంతో చమురు ధరలు గణనీయంగా పెరిగాయి.

యెమెన్‌లో హూతీలు, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వ బలగాల మధ్య పోరాటం దశాబ్ద కాలంగా కొనసాగుతోంది. 2014లో రాజధాని సనాను స్వాధీనం చేసుకున్న హూతీలు దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో బలమైన పట్టు సాధించారు. మరోవైపు ప్రభుత్వ బలగాలకు సౌదీ అరేబియా మద్దతు ఇస్తోంది. ఇప్పుడు మోఖా, బాబ్ ఎల్ మాండెబ్, పెరిమ్ చుట్టూ పోరాటం తీవ్రతరం కావడంతో యెమెన్ అంతర్యుద్ధం ప్రాంతీయ ఘర్షణను దాటి ప్రపంచ ఇంధన భద్రతకు సవాలుగా మారే పరిస్థితి కనిపిస్తోంది.

## దూకుడే కాదు..
# దిమ్మతిరిగే టైమింగ్!

- చిచ్చరపిడుగులో కొత్త కోణం.. వైభవ్‌లో నవ్వించే సమయస్ఫూర్తి
- తిలక్‌ను ఆటపట్టించి.. ఇషాన్‌కు డీఆర్ఎస్ సలహా
- 15 ఏళ్లకే నాయకత్వ లక్షణాలతో ఆకట్టుకుంటున్న వైభవ్



క్రికెట్ మైదానంలో వయసుకు మించిన దూకుడు.. మాటల్లో చురుకుదనం.. పరిస్థితిని బట్టి క్షణాల్లో తనను తాను మార్చుకునే సమయస్ఫూర్తి! ఈ మూడు కలిస్తే కనిపించే పేరు వైభవ్ సూర్యవంశీ. 15 ఏళ్లకే పెద్దల క్రికెట్‌లో అడుగుపెట్టి సంచలనం సృష్టించిన ఈ బిహార్ కుర్రాడు.. తాజాగా దులీప్ ట్రోఫీ ఫైనల్లో తనలోని మరో కోణాన్నీ చూపించాడు. తిలక్ వర్మతో సరదా స్లెడ్జింగ్‌కు నవ్వించే సమాధానం ఇవ్వడం ఒకటైతే.. కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు డీఆర్ఎస్ విషయంలో సలహా ఇచ్చి తన క్రికెట్ మెదడును చాటుకోవడం మరోటి.

**'సారూ.. నన్నూ ఏడిపించాడండీ!'**

దులీప్ ట్రోఫీ ఫైనల్లో తిలక్ వర్మ-వైభవ్ మధ్య జరిగిన సరదా సంభాషణ స్టంప్ మైక్‌లో రికార్డై సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తొలి ఇన్నింగ్స్‌లో వైభవ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు తిలక్ అతడిని ఆటపట్టించాడు. రెండో ఇన్నింగ్స్‌లో తిలక్ బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు వైభవ్ కూడా అదే తరహాలో బదులిచ్చాడు. తిలక్ అంపైర్‌కు ఫిర్యాదు చేయడంతో.. వైభవ్ వెంటనే 'సార్.. తొలి ఇన్నింగ్స్‌లో నన్నూ ఇలాగే ఏడిపించాడు' అంటూ నవ్వులు పూయించాడు. ఇద్దరి మధ్య జరిగిన ఈ సరదా పోటీ.. మ్యాచ్‌కు ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**డీఆర్ఎస్‌తో అసలు ట్విస్ట్..**

వైభవ్‌లోని మరో కోణాన్ని బయటపెట్టింది ఇషాన్ కిషన్‌తో జరిగిన సంభాషణ. ఈస్ట్‌జోన్ వైస్‌కెప్టెన్‌గా ఉన్న వైభవ్.. సౌత్‌జోన్‌తో మ్యాచ్‌లో ఒక కీలక సందర్భంలో డీఆర్ఎస్ తీసుకోవాలని కెప్టెన్ ఇషాన్‌కు సూచించాడు. ఇషాన్ అతడి మాట విని రివ్యూ తీసుకోగా వికెట్ లభించింది. మ్యాచ్ అనంతరం ఇషాన్ సరదాగా మాట్లాడుతూ.. విజయవంతమైన ప్రతి డీఆర్ఎస్ క్రెడిట్‌ను వైభవ్ తన ఖాతాలో వేసుకుంటున్నాడని అన్నాడు. దానికి వైభవ్ కూడా తగ్గకుండా.. 'మీరు మైదానం వీడిన తర్వాత ఎవరు రివ్యూలు తీసుకున్నారో కూడా చెప్పండి' అంటూ చురక వేశాడు. వెంటనే ఇషాన్ 'అవును బాబూ.. నువ్వే. భవిష్యత్తు సారథివి' అంటూ నవ్వేయడంతో ఇద్దరి సంభాషణ ఆసక్తికరంగా మారింది.

ఇదే ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ గురించి కొత్త చర్చకు కారణమవుతోంది. ఇంత చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి అనుభవం సంపాదించిన ఈ కుర్రాడిలో కేవలం దూకుడు మాత్రమే కాదని.. ఆటను చదివే తెలివి, సహచరులతో కలిసిపోయే గుణం, సందర్భానుసారం మాట్లాడే సమయస్ఫూర్తి కూడా ఉన్నాయని దులీప్ ట్రోఫీ చూపించింది. మరీ ముఖ్యంగా 15 ఏళ్లకే ఈస్ట్‌జోన్ ఉప కెప్టెన్ బాధ్యతలు చేపట్టడం.. అతడిలోని నాయకత్వ లక్షణాలకు మరో సంకేతంగా నిలిచింది.

# హర్మన్ ప్రీత్ వైరల్ క్యాచ్? అసలు కథేంటి?



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చాక క్రియేటివిటీ మరీ ఎక్కువైపోయింది. ఏది నిజమో.. ఏది మాయాజాలమో తెలియడం లేదు. ఇలాంటిదే నిన్నటి నుంచి ఓ వీడియో తెగ వైరల్‌గా మారిపోయింది. కానీ, అది మాత్రం పక్కా ఏఐ వీడియో అని తెలిసినా.. చాలా మంది ఫన్నీగా ఉందని షేర్ చేసేశారు. ఇంతకీ అదేంటో చూద్దాం. న్యూజిలాండ్ మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్ ప్రీత్ అద్భుతమైన క్యాచ్ పట్టిందని.. ఇలా ఎవరూ అందుకోలేరంటూ ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారిపోయింది. సాధారణంగా డైవ్ చేసి లేదా పక్కకు దూకి బంతిని అందుకోవడం చూస్తుంటాం. కానీ, హర్మన్ మాత్రం పైకి ఎగిరి.. జిమ్నాస్టిక్స్ చేసినట్టు రింగ్ తిరిగి క్యాచ్ తీసుకుంది. ఇలా ఎప్పుడైనా జరిగిందా? అంటూ ఓ యూజర్ చేసిన పోస్టు వైరల్‌గా మారింది. అయితే, ఇది కేవలం ఏఐతోనే సాధ్యమని అభిమానులూ సరదాగా కామెంట్లు చేసేశారు. అసలు ఆమె హర్మన్‌లానే లేదని మరికొందరు పేర్కొన్నారు. ప్రస్తుతం భారత మహిళా జట్టు ఆసియా కప్‌లో తలపడుతోంది. ఇప్పటికే ఫైనల్‌కు చేరుకుంది. ఇక్కడ న్యూజిలాండ్ ఎదురయ్యే పరిస్థితి లేదు. కాబట్టి.. పాత మ్యాచ్‌ను తీసుకొని క్రియేట్ చేశారని వీడియో చూస్తే ఇట్టే తెలిసిపోతుంది.

# వాటా వార్తలతో వేడెక్కిన ధోనీ-సీఎస్కే బంధం!

**మహీ షేర్లు కొన్నాడా? - సీఎస్కే ఖండన.. అయినా చర్చకు తెరపడని వైనం**



చెన్నై సూపర్ కింగ్స్‌తో ఎంఎస్ ధోనీ అనుబంధం కేవలం ఆటగాడిస్థాయిని ఎప్పుడో దాటిపోయింది. ఐదు ఐపీఎల్ టైటిళ్లను అందించిన కెప్టెన్‌గా, జట్టు సంస్కృతికి ప్రతీకగా మారిన మహీ.. ఇప్పుడు సీఎస్కేలో తన తదుపరి పాత్ర ఏమిటన్నదే అసలు ప్రశ్నగా మారింది. ఐపీఎల్-2026లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడం, 2027లో కొనసాగుతాడా లేదా అన్నదానిపై ఇంకా స్పష్టత లేకపోవడం, మరోవైపు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వైదొలగడంతో ఈ చర్చ మరింత వేడెక్కింది.

ఇలాంటి సమయంలో ధోనీ సీఎస్కేలో వాటా కొనుగోలు చేసేందుకు ప్రయత్నించాడంటూ వచ్చిన వార్తలు క్రికెట్ వర్గాల్లో సంచలనం సృష్టించాయి. కొన్ని నివేదికల ప్రకారం ధోనీ తొలుత ఫ్రాంచైజీలో 25 శాతం వాటా కోరినట్లు, ఆ తర్వాత ఆ ప్రతిపాదనను తగ్గించుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ వ్యవహారంపై సీఎస్కే యాజమాన్యం మాత్రం పూర్తిగా భిన్నమైన వివరణ ఇచ్చింది. సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్.. ధోనీ ఫ్రాంచైజీలో వాటా అడిగాడన్న వార్తలను "పూర్తిగా నిరాధారం"గా అభివర్ణించారు. ధోనీ తన ఐపీఎల్ భవిష్యత్తుపై కూడా ఇంకా తుది నిర్ణయం చెప్పలేదని స్పష్టం చేశారు. అయితే ఇదే వ్యవహారంపై కొన్ని ఇతర కథనాలు ధోనీకి సీఎస్కేలో వాటా కొనుగోలు చేయాలన్న ఆసక్తి ఉందని పేర్కొన్నాయి. ఒక నివేదికలో ధోనీ, సీఎస్కే ప్రమోటర్ల మధ్య వాటా విషయంలో చర్చలు జరిగాయని, ప్రతిపాదిత శాతం విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని పేర్కొంది. కానీ ఈ వాదనలకు స్వతంత్రంగా ధ్రువీకరణ లేదు. అందుకే ప్రస్తుతం "ధోనీ వాటా కొన్నాడు" అని ఖచ్చితంగా చెప్పడం కంటే.. అది ధృవీకరించని నివేదికలుగా చూడటం సురక్షితం.

ఇక ధోనీ భవిష్యత్తుపై మరో ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. ఫ్లెమింగ్ సీఎస్కే ప్రధాన కోచ్ పదవి నుంచి తప్పుకున్న తర్వాత.. కొత్త కోచ్ ఎంపిక బాధ్యతను ధోనీకి అప్పగించినట్లు సమాచారం. భారత కోచ్‌ను తీసుకురావాలన్న విషయంలో ధోనీ ఆసక్తి చూపుతున్నాడని, మాజీ భారత ఆటగాడు హేమంగ్ బదానీ పేరు ప్రధానంగా వినిపిస్తోందని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తాజాగా పేర్కొంది. అయితే సీఎస్కే యాజమాన్యం విదేశీ కోచ్‌లను కూడా పరిశీలిస్తుండటంతో తుది నిర్ణయం ఇంకా వెలువడలేదు. అంటే.. ఆటగాడిగా ధోనీ భవిష్యత్తు ఇంకా సస్పెన్స్‌లో ఉన్నా, సీఎస్కే భవిష్యత్తు నిర్మాణంలో మాత్రం అతడి ప్రభావం కొనసాగుతున్నట్లే కనిపిస్తోంది. ఆటగాడిగా మరోసారి మైదానంలోకి వస్తాడా? కోచ్‌గా మారతాడా? మెంటార్‌గా కొనసాగుతాడా? లేక జట్టు నిర్ణయాల్లో కీలక వ్యక్తిగా మారతాడా? ఈ ప్రశ్నలకు సమాధానం కోసం సీఎస్కే అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సచిన్ శిఖరంపై రూట్ కన్ను

- 'ఆ' రికార్డును బద్దలు కొడతాడా?
- 1,705 పరుగుల దూరంలో ఇంగ్లాండ్ కెప్టెన్..
- 'మాస్టర్ బ్లాస్టర్' రికార్డుపై పెరుగుతున్న ఉత్కంఠ



టెస్టు క్రికెట్ చరిత్రలో సచిన్ తెందుల్కర్ నెలకొల్పిన ఎన్నో రికార్డులు కాలగర్భంలో కలిసిపోయినా.. కొన్ని మాత్రం ఇప్పటికీ అందని ద్రాక్షగానే ఉన్నాయి. అందులో అత్యధిక టెస్టు పరుగుల రికార్డు ప్రధానమైనది. 200 టెస్టుల్లో 15,921 పరుగులు చేసిన సచిన్ శిఖరాన్ని ఇన్నేళ్లుగా ఎవరూ అందుకోలేకపోయారు. కానీ ఇప్పుడు ఆ రికార్డు తలుపు తట్టే స్థాయికి ఇంగ్లాండ్ కెప్టెన్ జో రూట్ వచ్చేశాడు. 169 టెస్టుల్లో 14,216 పరుగులు చేసిన రూట్.. సచిన్‌కంటే కేవలం 1,705 పరుగులు వెనుకబడి ఉన్నాడు. అంతేకాదు.. ఇప్పటికే టెస్టు క్రికెట్‌లో 14 వేల పరుగులు దాటిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు.

రూట్ ప్రస్తుత వయసు 35 సంవత్సరాలు. అతడి ఫామ్‌లో కొంత ఒడిదుడుకులు కనిపిస్తున్నప్పటికీ.. సుదీర్ఘ టెస్టు కెరీర్, నిలకడ, ఫిట్‌నెస్ అతడికి పెద్ద బలాలు. ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్‌గా మరోసారి బాధ్యతలు చేపట్టిన రూట్.. ఇటీవలే రికీ పాంటింగ్, స్టీవ్ వా వంటి దిగ్గజాలను అధిగమించి అత్యధిక టెస్టులు ఆడిన ఆటగాళ్ల జాబితాలో మూడో స్థానానికి చేరాడు. సచిన్ 200 టెస్టులతో అగ్రస్థానంలో ఉండగా.. జేమ్స్ అండర్సన్ 188 టెస్టులతో రెండోస్థానంలో ఉన్నాడు. అంటే.. పరుగుల రికార్డుతోపాటు సచిన్ మరో అరుదైన ఘనత కూడా రూట్ ముందున్న సవాల్‌గా మారింది.

రూట్ సచిన్ రికార్డును అధిగమించగలడన్న చర్చకు వెస్టిండీస్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ వ్యాఖ్యలు మరింత ఆసక్తి తీసుకొచ్చాయి. రూట్ ప్రస్తుతం కెప్టెన్‌గా ఉన్నందున తుది జట్టులో స్థానం దాదాపు ఖాయమని, తనంత కాలం ఆడితే సచిన్ రికార్డును అందుకునే అవకాశం ఉందని రిచర్డ్స్ అభిప్రాయపడ్డాడు. అంతేకాదు.. రూట్ సచిన్ రికార్డును బద్దలు కొడితే, యార్క్‌షైర్ నుంచి వచ్చిన అత్యుత్తమ బ్యాటర్ ఎవరనే విషయంలో తనదైన ముద్ర వేస్తాడంటూ సరదాగా జెఫ్రీ బాయ్‌కాట్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. బాయ్‌కాట్, రూట్ ఇద్దరూ యార్క్‌షైర్‌కు చెందిన దిగ్గజ బ్యాటర్లే కావడంతో రిచర్డ్స్ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో నవ్వులు పూయించాయి.

అయితే సచిన్ రికార్డును అందుకోవడం అంత సులభం కాదు. రూట్‌కు ఇంకా 1,705 పరుగులు అవసరం. ఇటీవల అతడి ఫామ్‌పై కొంత ఆందోళన వ్యక్తమైనా.. 15 ఏళ్లకు పైగా అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతున్న అనుభవం, టెస్టు ఫార్మాట్‌పై ఉన్న పట్టు అతడికి కలిసొచ్చే అంశాలు. 2021లో ఒక్క క్యాలెండర్ ఏడాదిలోనే రూట్ 1,708 టెస్టు పరుగులు చేశాడు. అదే అతడి సామర్థ్యానికి నిదర్శనం. వరుసగా ఒకటి రెండు సీజన్లలో భారీ స్కోర్లు సాధిస్తే సచిన్ రికార్డు చేరువలోకి రావడం అసాధ్యమేమీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇక రూట్ తండ్రి మ్యాట్ రూట్ కూడా తన కుమారుడిపై నమ్మకం వ్యక్తం చేశాడు. గతంలో కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తూనే రూట్ ఒక క్యాలెండర్ ఏడాదిలో 1,700కుపైగా టెస్టు పరుగులు సాధించాడని, నాయకత్వ భారం అతడి బ్యాటింగ్‌ను ఆపలేదని గుర్తుచేశాడు. ఫిట్‌గా ఉండి, టెస్టు క్రికెట్ ఆడాలన్న తపన కొనసాగితే సచిన్ రికార్డును అందుకోవడం సాధ్యమేనని పేర్కొన్నాడు. అయితే ఇక్కడే అసలు ఉత్కంఠ మొదలవుతోంది. సచిన్ రికార్డును రూట్ అధిగమిస్తే అది కేవలం మరో గణాంకం కాదు.. టెస్టు క్రికెట్‌లో 13 ఏళ్లుగా చెక్కుచెదరని ఒక మహా శిఖరానికి కొత్త వారసుడిని నిర్ణయించిన క్షణం అవుతుంది. రూట్ ఆ శిఖరాన్ని చేరుతాడా? లేక సచిన్ 15,921 పరుగుల కోట మరోతరం వరకు అలాగే నిలిచిపోతుందా? క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది!

చైతన్య రథం సినిమా
శనివారం 12 సెప్టెంబరు 2026 X

## "శ్రీలత.. ఈ శ్రీనివాసుడే నీ జత"



ప్రియదర్శి, నాగదుర్గ కీలక పాత్రల్లో రూపొందుతున్న చిత్రం 'ఇదుపు కాయితం'. వంశీరెడ్డి దొండపాటి దర్శకుడు. సుకుమార్ రైటింగ్స్ కలిసి బన్నీ వాస్ వర్క్స్ పతాకంపై బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. టైటిల్‌తోనే ట్రెండ్ అయిన ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'శ్రీలత విడుదలైంది. సురేశ్ బొబ్బిలి స్వరాలు సమకూర్చిన పాటకు అలరాజు సాహిత్యం అందించారు. శంకర్ బాబు కందుకూరి, మోహన్ భోగరాజు ఆలపించారు. విడాకుల పత్రం అని అర్థం వచ్చే పేరుతో రూపొందుతున్న ఈ సినిమా తెలంగాణ కుటుంబ నేపథ్యంలో సాగనుంది.

## నో ట్రైలర్.. డైరెక్ట్ రిలీజ్.. ప్యారడైజ్!?



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' సినిమాపై ప్రస్తుతం సోషల్ మీడియాలో క్రేజీ వార్త చక్కర్లు కొడుతుంది. 'దసరా'వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత క్రేజీ కాంబోలో వస్తున్న చిత్రంపై ప్రేక్షకుల్లో విపరీతమైన అంచనాలున్నాయి. అయితే, సినిమాలోని సస్పెన్స్‌ను మెయింటైన్ చేయడానికి, ఆడియన్స్‌లో క్యూరియాసిటీ పెంచడానికి మేకర్స్ ట్రైలర్ లేకుండానే సినిమాను నేరుగా థియేటర్లలోకి తీసుకురావాలని ఆలోచిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ ప్రచారంపై చిత్ర యూనిట్, మేకర్స్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సినిమాకి సంబంధించిన ప్రమోషన్స్, ఇతర అప్‌డేట్స్ విషయంలో ఎలాంటి ప్రయోగాలు చేస్తున్నారనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు, సినిమా తాజాగా షూటింగ్ పూర్తి చేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్స్ వేగంగా జరుపుకుంటోంది. ఇప్పటికే విడుదలైన 'ది ప్యారడైజ్' టీజర్ మరియు 'ఆయా షేర్', 'ఎషనాగుల'లాంటి సాంగ్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## తెలుగులోకి 'హనుమాన్ అంశ్'



ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితాధారంగా తెరకెక్కిన సంచలన హిందీ భక్తిరస చిత్రం 'హనుమాన్ అంశ్'.. ఇప్పుడు అధికారికంగా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎలాంటి భారీ అంచనాలు లేకుండా కేవలం రూ.2 కోట్ల చిన్న బడ్జెట్‌తో విడుదలై, బాక్సాఫీస్ వద్ద వంద కోట్లకు పైగా వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ చిత్రాన్ని తెలుగులో సమర్పిస్తుండగా, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ తెలుగు థియేట్రికల్ విడుదలను చేపట్టింది. విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించిన చిత్రంలో శోభినావ్ సత్య, విహాన్ శెడ్డే ప్రధాన పాత్రల్లో నటించారు. నీమ్ కరోలి బాబా భక్తుల భావోద్వేగాలను, ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులనూ ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 18న అత్యంత భారీస్థాయిలో తెలుగు తెరపైకి రానుంది.

## ఆదర్శ కుటుంబం.. టీజర్ రెడీ




హీరో వెంకటేష్, డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబోలో రానున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్: 47). ఈ ప్రాజెక్టుపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ సోషల్ మీడియాలో కీలక అప్‌డేట్ ఇచ్చారు. అఫీషియల్ టీజర్‌ను శనివారం మధ్యాహ్నం విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా నటిస్తుంటే.. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్,వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం సమకూర్చిన సినిమాను అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. "నువ్వు నాకు నచ్చావ్", "మల్లీశ్వరి"వంటి క్లాసిక్ ఫ్యామిలీ హిట్స్ అందించిన త్రివిక్రమ్ మాటలు, వెంకటేష్ కామెడీ టైమింగ్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో –సినిమాపై సినీ వర్గాల్లోనూ, అభిమానుల్లోనూ విపరీతమైన క్రేజ్ ఉంది.

## 'స్వయంభు'నుంచి సంయుక్త లుక్



నిఖిల్ హీరోగా భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం 'స్వయంభు'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సంయుక్త, నభా నటేశ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. దాదాపు రెండేళ్లపాటు షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. సంయుక్త మీనన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన 40 సెకన్ల టీజర్‌లో ఆమె వీరనారి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. కత్తి యుద్ధాలు చేస్తూ కనిపించిన సంయుక్త.. ఇప్పటివరకు పోషించిన పాత్రలకు పూర్తి భిన్నమైన అవతారంలో దర్శనమివ్వడం విశేషం. చారిత్రక నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాలో రాజ్యాలు, అంతర్యుద్ధాలు, ప్రజల కోసం జరిగే పోరాటాలు, వీరత్వంతో కూడిన సన్నివేశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు టీజర్ చూస్తే తెలుస్తోంది. చేతిలో కత్తి పట్టుకుని యుద్ధరంగంలో పోరాడుతున్న సంయుక్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరో హీరోయిన్ నభా నటేశ్ యువరాణి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ఆమె లుక్ కూడా రాజసం ఉట్టిపడేలా ఉంది. భారీ సెట్స్, వస్త్రధారణ, పాత్రల లుక్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నిఖిల్ తన కెరీర్‌లో ఇంతకు ముందు చేయని తరహా పాత్రలో కనిపించనున్నట్టు టీజర్ స్పష్టం చేస్తోంది. భారీ యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యమున్నట్టు తెలుస్తోంది. కమెడియన్ సునీల్ సైతం భిన్నమైన పాత్రలో కనిపించనుండటంతో ఆయన క్యారెక్టర్‌పై ఆసక్తి నెలకొంది. చారిత్రక నేపథ్యానికి యాక్షన్, విజువల్స్, డ్రామాను జోడించి 'స్వయంభు'ను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు టీజర్‌తో స్పష్టమవుతోంది.



## 'ఫౌజీ'పైనే ఇతర సినిమాల కన్ను!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'ఫౌజీ'పై భారీ అంచనాలున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న సినిమాను డిసెంబర్ 3న విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. అయితే షూటింగ్ ఇంకా పూర్తికాకపోవడంతో అనుకున్న తేదీకి సినిమా వస్తుందా? అనే సందేహాలు మొదలయ్యాయి.

ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా సాగుతోందని.. ప్రభాస్ కూడా భారీగా కాల్షీట్లు కేటాయించినట్టు సమాచారం. ఒకేసారి రెండు, మూడు బృందాలతో షూటింగ్ జరుపుతూ పనులను వేగంగా పూర్తి చేస్తున్నారట. డిసెంబర్ 3 విడుదలపై చిత్రబృందం నమ్మకంగానే ఉన్నప్పటికీ.. నిర్మాణ, పోస్ట్ ప్రొడక్షన్ పనుల నేపథ్యంలో పరిశ్రమలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ 'ఫౌజీ' డిసెంబర్ మొదటి వారంలో విడుదల కాకపోతే.. ఆ ఖాళీని భర్తీ చేసేందుకు పలు సినిమాలు సిద్ధంగా ఉన్నాయి. విశ్వక్‌సేన్ నటిస్తున్న 'లెగసీ' డిసెంబర్ 4న విడుదల కానుంది. అలాగే దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే జంటగా నటిస్తున్న 'శ్రీ శ్రీ' కూడా అదేవారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశముంది. నాగచైతన్య హీరోగా కార్తీక్ వర్మ దండు తెరకెక్కిస్తున్న 'వృషకర్మ'ను సైతం డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.

ప్రభాస్ సినిమా పోటీ నుంచి తప్పుకుంటే.. ఈ చిత్రాలకు డిసెంబర్ మొదటి వారంలో మంచి అవకాశం లభించినట్టే. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ సినిమా అదే సమయంలో విడుదలకు సిద్ధంగా ఉంటే.. ఈ సినిమాల నిర్మాతలు డిసెంబర్ మొదటి వారాన్ని ఎంచుకునే విషయంలో మరింత ఆలోచించేవారు. 'ఫౌజీ' వాయిదా పడుతుందనే ప్రచారంతో ఇప్పుడు వీరు రేసులోకి వచ్చినట్టు తెలుస్తోంది. ఒకవేళ డిసెంబర్ నుంచి 'ఫౌజీ' తప్పుకుంటే.. వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేస్తారా? అనే చర్చ కూడా ఇండస్ట్రీలో మొదలైంది.